


## ఎన్నికల నేపథ్యంలో ఎంట్రెన్స్ పరీక్షల్లో మార్పులు

మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు

మే 9,10,11వ తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం..

జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష

02



## నా నిర్ణయం మిమ్మల్ని బాధపెట్టి ఉండొచ్చు

అయినా మీ ప్రతినిధిగా పార్లమెంటులో ఉంటా

### నన్ను నమ్మండి ప్లీజ్.. అభిమానులతో ఆర్ఎస్పీ

**హైదరాబాద్:** తన రాజకీయ ప్రస్థానంలో ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు మిమ్మల్ని బాధపెట్టి ఉండవచ్చని శ్రేయోభిలాషులను ఉద్దేశించి నాగర్‌కర్నూలు పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఒక ఉన్నతమైన లక్ష్య సాధన కోసం కొన్ని త్యాగాలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోకుండా.. తన మీద సోషల్‌మీడియా వేదికగా కొన్ని శక్తులు తీవ్రమైన దాడి చేశాయని.. ఇంకా చేస్తూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్లు

### ఆరుగురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా ఆరుగురు ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఎన్నికల అఫిడవిట్లు తప్పుగా సమర్పించారని ప్రత్యర్థులు పిటిషన్లు వేశారు. జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. తరువాయి 2లో..


WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, మార్చి 23, 2024 | సంపుటి - 20 | సంచిక 192 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


# ఢిల్లీ లిక్కర్ స్కాంలో కింగ్‌పిన్ కేజ్రీవాల్



## ప్రధాన సూత్రధారి కేజ్రీవాల్ మాత్రమే

- ఇది ఓ వందకోట్ల వ్యవహారం మాత్రమే కాదు
- ఇందులో రూ.600కోట్ల వరకు చేతులు మారాయి
- కవితతో నేరుగా మాట్లాడినట్టు ఇడి అధికారుల వెల్లడి
- కేజ్రీవాల్‌ను కోర్టులో ప్రవేశపెట్టిన ఇడి

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కింగ్‌పిన్ కేజ్రీవాల్ అని ఇడి అధికారులు తెలిపారు. ఇది కేవలం వందకోట్ల వ్యవహారం కాదని, లంచాల్లో భాగస్వామ్యం కూడా తోడు కావడంతో ఈ మొత్తం కనీసం 600కోట్లు ఉంటుందని ఇడి కోర్టుకు తెలియచేసింది. గురువారం రాత్రి అరెస్టయిన సీఎం అరవింద్ కేజ్రీవాల్ ను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు ప్రవేశపెట్టారు. ఈ కేసులో ప్రశ్నించేందుకు కేజ్రీవాల్ ను 10 రోజులపాటు కస్టడీకి అప్పగించాలని జడ్జిని ఈడీ కోరింది.

**న్యూఢిల్లీ,మార్చి22(నినాదం న్యూస్):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి 9:05 గంటలకు అరెస్టు చేశామని, 24 గంటల్లోపు అతడిని జడ్జి ముందు హాజరుపరిచినట్టు ఈడీ పేర్కొంది. రిమాండ్ కోరుతూ దరఖాస్తు ఇచ్చామని, అన్ని నిబంధనలను పాటించి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశామని ఈడీ అధికారులు కోర్టుకు వెల్లడిరచారు. కేజ్రీవాల్ అరెస్టుపై బంధువులకు కూడా సమాచారం అందించామని, అరెస్టుకు సంబంధించిన




ఆధారాలను 28 పేజీల్లో రాతపూర్వకంగా అందజేశామని వివరించారు. అరెస్టు పంచనామా కూడా తమ వద్ద ఉందని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడిరచారు. ఢల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలకమైన వ్యక్తి అని, కొందరు వ్యక్తులకు మేలు చేసేందుకు డబ్బులు అడిగారని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ వెల్లడిరచింది. అక్రమ మార్గంలో వచ్చిన ఈ డబ్బుని గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఉపయోగించిందని పేర్కొంది. మద్యం విధానం రూపకల్పనలో కేజ్రీవాల్‌కు ప్రత్యక్ష పాత్ర ఉందని, స్కామ్‌లో ప్రధాన వ్యక్తి ఆయనేనని తెలిపింది. ఇక ఈ కేసులోనే అరెస్టయిన ఢల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ లభించలేదని న్యాయస్థానం దృష్టికి ఈడీ పేర్కొంది. ఈ కేసులో సహ నిందితురా తరువాయి 2లో..

## అవినీతి మరక అంటితే సిఎం అయినా లెక్కలేదు

- గతంలో తమిళనాడు సిఎంగా జయలలితపై అవినీతి కేసు
- జార్ఖండ సిఎం హేమంత్ సోరేన్‌కు అదేగతి





**న్యూఢిల్లీ,మార్చి22(నినాదం న్యూస్):** లిక్కర్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేయడంతో ఇప్పుడు అనేక ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. సిఎంగా అధికారంలో ఉండగా ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని దర్యాప్తు సంస్థలు అరెస్టు చేయవచ్చా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. దీనికి చట్టం ఏం చెబుతోంది..? అందుకు సంబంధించిన విధివిధానలు ఏమిటి అనే విషయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారయి. అయితే తమిళనాడు సిఎంగ ఆఉన్న సమయంలో జయలలితపై అవినీతి కేసులు నమోదయ్యాయి. ఆమెను అరెస్ట్ చేసే సమయం రావడంతో రాజీనామా చేసి, తన స్థానంలో పన్నీరు సెల్వంను సిఎంగా చేసి సందర్భం ఉంది. తరువాయి 2లో..



## డబ్బులు తీసుకొని రెవెన్యూ అధికారుల వేధింపులు

### రైతుల బలవన్మరణం.. శవంతో కుటుంబికుల ఆందోళన

**జనగామ:** జనగామ జిల్లాలో రెవెన్యూ అధికారుల వేధింపులకు ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బచ్చన్నపేట మండలం పడమటి కేశవాపురం గ్రామంలో చోటు చేసుకుంది. పడమటి కేశావపురం గ్రామానికి చెందిన రైతు రఘుపతి తన ఎకరం భూమి రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. రిజిస్ట్రేషన్ కోసం సీనియర్ అసిస్టెంట్ సుమన్, సర్వేయర్ రవీందర్ కలిసి తరువాయి 2లో..

## మరో ఇద్దరు బిఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు

మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి - నాగర్ కర్నూల్ నుంచి ప్రవీణ్ కుమార్





**హైదరాబాద్, (నినాదం న్యూస్):** ఇప్పటికే పలువురు ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్.. తాజాగా మరో రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. నాగర్ కర్నల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మెదక్ నుంచి మాజీ ఐఏఎస్ అధికారి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డికి టిక్కెట్లు ఖరారు చేశారు. ఈ ఇద్దరిలో ఒకరు ఐపీఎస్‌గా.. మరొకరు ఐఏఎస్‌గా పనిచేసిన వారు. ఇద్దరూ వారి వారి వృత్తుల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నవారే. ప్రవీణ్ కుమార్ వీఆర్ఎస్ తీసుకుని రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. బీఎస్పీలో చేరిన ఆయన్ను తెలంగాణ అధ్యక్ష పదవి కూడా వరించింది. అయితే.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో తరువాయి 2లో..

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ జెండా పాతాల్సిందేనని భావిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యూహ రచన చేస్తున్నారు. ఓ వైపు సిట్టింగ్ ఎంపీలు.. మరోవైపు ఎమ్మెల్యేలు, కీలక నేతలు కారు దిగి హస్తం, కాషాయ గూటికి వెళ్లిపోతున్న పరిస్థితిలో ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. మరోవైపు అభ్యర్థుల దొరక్క బీఆర్ఎస్ నానా తిప్పలు పడాల్సి వచ్చింది. దీంతో ఎమ్మెల్యేలుగా ఓడిన, మాజీ మంత్రులను.. ఇతర పార్టీల నుంచి వచ్చిన.. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు ఆశించి భంగపడిన నేతలకు టికెట్లు ఇచ్చే పనిలో బీఆర్ఎస్ నిమగ్నమైంది.

## భూటాన్ చేరుకున్న ప్రధాని మోడీ

### రెండ్రోజుల పర్యటనలో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ

రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం భూటాన్ వెళ్లారు. గురువారమే పీఎం మోదీ భూటాన్ వెళ్లాల్సి ఉండగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పర్యటన వాయిదా పడిరది. పారో విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీకి భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే స్వాగతం పలికారు.

**న్యూఢిల్లీ,మార్చి22(నినాదం న్యూస్):** భారత్`భూటాన్ భాగస్వామ్యాన్ని మరింత పటిష్ఠం చేసే లక్ష్యంతో తాను ఈ పర్యటనకు వెళ్తున్నట్లు మోదీ ఎక్స్ లో ట్వీట్ చేశారు. భూటాన్ రాజు మెజెస్టి, ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్గేతో చర్చల కోసం ఎదురుచూస్తున్నట్లు ట్వీట్‌లో పేర్కొన్నారు. భారత్‌లో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఎలక్షన్లకు ముందు పర్యటనను ప్రధాని మోదీ తన చివరి విదేశీ పర్యటనగా భావిస్తున్నారు. ద్వైపాక్షిక అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



## డ్రగ్స్ సరఫరా గోడౌన్‌పై దాడులు

02

### 9కోట్ల విలువైన నిషేధిత మెపిడ్రిన్ డ్రగ్స్ స్వాధీనం

సిగరెట్లలో పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తింపు

## ఖమ్మంపై తేల్చుకోలేకపోతున్న పార్టీలు

### కాంగ్రెస్, బిజెపిల్లో ఎటూ తేలని అభ్యర్థుల వ్యవహారం

### నామా బిజెపిలోకి జంప్ అవుతారని ప్రచారం

**ఖమ్మం:** ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్, బిజెపిలు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికే బిఆర్ఎస్ ఆ పార్టీ నేత నామా నాగేశ్వర రావును మరోమారు తమ అభ్యర్థిగా ప్రకటించింది. అయితే అభ్యర్థుల ఎంపికలో బిజెపి, కాంగ్రెస్ ఆచితూచి వ్యవహరిస్తున్నాయి.

## సుప్రీంలో కవితకు ఎదురుదెబ్బ

### బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని సూచన



**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ తగిలింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. 02

## అమేథీ,రాయబరేలీలను వదులుకున్నట్లేనా ?

02



### ఆసక్తి చూపని రాహుల్, ప్రియాంక

### కాంగ్రెస్ జాబితాలో కానరాని వీరి పేర్లు

**న్యూఢిల్లీ, నినాదం న్యూస్:** కాంగ్రెస్ జాబితాలు విడుదలవుతున్నా ప్రధాన స్థానాల్లో మాత్రం అభ్యర్థులు ఎవరన్నది కొలిక్కి రావడం లేదు. ఇందులో యూపిలోని రాయబరేలి, అమేథీ స్థానాలు ఉన్నాయి. తాజా జాబితాలో కూడా ఈ స్థానాలపై స్పష్టత రాలేదు. రాహుల్ కూడా మళ్లీ వయనాడ్‌నే ఎంచుకున్నారు.



## ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్లు

**మొదటిపేజీ తరువాయి**

దానం నాగేందర్ ఎన్నికను రద్దు చేయాలంటూ ఆయన ప్రత్యర్థి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి నేతృత్వం లోని ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ ఓటర్లను ప్రలోభపెట్టారని పిటిషనర్ తరపున సుంకర నరేశ్ కోర్టుకు తెలిపారు. ఓటర్లకు డబ్బులు పంచడంతో పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. ఆయన సతీమణి పేరు మీద ఉన్న ఆస్తుల వివరాలను నామినేషన్ పత్రాల్లో పేర్కొనలేదన్నారు. వాదనలు విన్న హైకోర్టు.. వివరణ ఇవ్వాలంటూ దానం నాగేందర్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 18కి వాయిదా వేసింది. దానంతోపాటు పలువురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కోవా లక్ష్మి, మాగంటి గోపీనాథ్, కూనంనేని సాంబశివరావు, మధుసూదన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డికి నోటీసులు పంపింది. వీరంతా ఎన్నికల్లో తప్పుడు అఫడవిట్లు సమర్పించారని హైకోర్టులో వేర్వేరు పిటిషనలు దాఖలయ్యాయి.

## ఎంట్రెన్స్ పరీక్షల్లో మార్పులు

హైదరాబాద్:
లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో జరగాల్సిన పలు ఎంట్రన్స్ టెస్టుల తేదీల్లో మార్పులు జరిగాయి. తెలంగాణ ఎంసెట్ పరీక్షను షెడ్యూల్ కంటే ముందుగానే నిర్వహించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. అలాగే ఐసెట్ పరీక్షను ఒక్క రోజు పోస్ట్‌పోన్ చేసింది. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఎప్‌సెట్ పరీక్షలు మే 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగాల్సి ఉంది. కానీ తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు మే 13వ తేదీన జరగనున్నాయి. పరీక్షలకు, ఎన్నికల తేదీకి ఒక్క రోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని భావించిన తెలంగాణ ఉన్నత విద్యామండలి ఎప్ సెట్ తేదీల్లో మార్పులు చేసింది. మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. మే 9,10,11వ తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు నిర్వహించనున్నారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 4, 5వ తేదీల్లో ఐసెట్ పరీక్షలు జరగాల్సి ఉంది. కానీ జూన్ 4వ తేదీన పార్లమెంటు ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో ఒక రోజు ఆలస్యంగా ఐసెట్ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీని ప్రకారం.. జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష జరగనుంది.

## నా నిర్ణయం మిమ్మలను బాధ పెట్టి ఉండొచ్చు

**మొదటిపేజీ తరువాయి**

ఇలాంటి అనాగరికమైన దాడులు తనకు కొత్త కాదని తెలిపారు. పేద ప్రజల జీవితాలను సమూలంగా మార్చాలన్న లక్ష్యం నుంచి తనను ఈ చిల్లర రాజకీయాలు దూరం చేయలేవని స్పష్టం చేశారు. తన మీద నమ్మకంతో నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించినందుకు కేసీఆర్‌కు హృదయ పూర్వక ధన్య వాదాలు తెలిపారు. ఇన్నాళ్లూ పీడిత ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేశానని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. చట్టసభల్లో కూడా మీ గొంతుకగా ఉండాలనే లక్ష్యంతో.. ఎంతో విలువైన ఉద్యోగాన్ని సైతం వదిలి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. అసెంబ్లీలో బహుజనుల గొంతుకగా ఉండాలని రాత్రింబవళ్లు శ్రమించినా మొదటి ప్రయత్నంలో విఫలమయ్యానని అన్నారు. తెలంగాణ వాదం` బహుజనవాదం రెండూ ఒక్కటేనని నమ్మి ఎంతో శ్రమించి కేసీఆర్, మాయావతిని ఒప్పించి తెలంగాణలో చారిత్రాత్మక పొత్తు ఏర్పాటయ్యేలా చూశానని చెప్పారు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల అది చివరి నిమిషంలో రద్దయ్యిందని అన్నారు. ఇచ్చిన మాట మేరకు విశాల తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, దేశంలో కోట్లాది బహుజనుల బంగారు భవిష్యత్తు కోసం, భారత రాజ్యాంగ విలువల రక్షణ కోసం, కేసీఆర్‌తోనే కలసి ప్రయాణించాలనుకున్నా అని తెలిపారు. బీజేపీ కుట్రల నుంచే దేశాన్ని రక్షించే దమ్ము`ధైర్యం కాంగ్రెస్‌కు ముమ్మాటికీ లేదని..అందుకే ఇటీవల బీఆర్ఎస్‌లో చేరానని స్పష్టం చేశారు. యుద్ధంలో కేసీఆర్ మార్గదర్శనంలో సర్వశక్తులొడ్డి విజయం కోసం పోరాడతానని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. దయచేసి తనతో కలిసి రావాలని.. చేతనైతే సాయం చేయాలని పిలుపునిచ్చారు. ' మీ విలువైన సమయం ఇచ్చి.. నాగర్‌కర్నూలు నియోజకవర్గానికి వచ్చి కారు గుర్తుకు ఓటేయ్యాలని ఇంటింటికీ ప్రచారం చేయండి.. లేదా మీకు తెలిసిన వారందరికీ కనీసం ఫోన్ చేసి అయినా చెప్పండి' అని కోరారు. తాను చట్టసభల్లో కూర్చుంటే మీరందరూ అక్కడ కూర్చున్నట్టే.. నేను నేను కాదు.. నేను మీరే అని తెలిపారు.

## డబ్బులు తీసుకుని రెవెన్యూ అధికారుల వేధింపులు

**మొదటిపేజీ తరువాయి**



రూ. 4 లక్షలు వసూళ్లు చేశారు. రైతు రఘుపతి నుంచి రూ. 4 లక్షలు తీసుకొని రెండేండ్లు గడుస్తున్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయలేదు. అప్పుగా డబ్బులు తెచ్చానని, తిరిగి ఇవ్వాలని బాధిత రైతు అధికారులను పలుమార్లు వేడుకున్నాడు. ఇద్దరు అధికారులు డబ్బులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రైతు రఘుపతి తన వ్యవసాయ పొలం వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు కుటుంబ సభ్యులు డెడ్‌బాడీతో బచ్చన్నపేట ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిరది. పోలీసులు వచ్చి వారిని సముదాయించారు. అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో కింగ్‌పిన్ కేజ్రీవాల్



**మొదటిపేజీ తరువాయి**

లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వాంగ్మూలాన్ని కూడా తీసుకున్నామని ప్రస్తావించింది. ఆప్ మాజీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వద్ద పనిచేస్తున్నారని, కేజ్రీవాల్‌తో చాలా సన్నిహితంగా ఉండే విజయ్ నాయర్ మధ్యవర్తిగా వ్యవహరించాడని ఈడీ పేర్కొంది. సౌత్ గ్రూప్ నుంచి కేజ్రీవాల్ డబ్బు డిమాండ్ చేశారని, ఈ విషయాన్ని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. రెండు పర్యాయాలు నగదు బదిలీ జరిగిందని వివరించారు. సౌత్ గ్రూప్‌కు లిక్కర్ పాలసీలో లబ్ది చేకూర్చేందుకు ముడుపులు తీసుకున్నారని వివరించారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో భాగంగా ఎమ్మెల్సీ కవితను కేజ్రీవాల్ కలిశారని, కలిసి పని చేద్దామంటూ కవితతో సీఎం కేజ్రీవాల్ చెప్పారని ఈడీ పేర్కొంది. విజయ్ నాయర్ అరవింద్ కేజ్రీవాల్ కోసం పనిచేశారని, గోవా ఎన్నికల సమయంలో రూ.45 కోట్లు చేతులు మారాయని కోర్టుకు ఈడీ వెల్లడిరచింది. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలలో ఫోన్ రికార్డ్స్ కూడా ఉన్నాయని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ తెలిపింది. విజయ్ నాయర్‌కు సంబంధించిన కంపెనీ నుంచి ఆధారాలు సేకరించామని, రూ.45 కోట్లు హవాలా మార్గంలో తరలించినట్టు తేలిందని, పెద్ద మొత్తంలో నిధులు వివిధ వ్యక్తుల ద్వారా చేతులు మారాయని వివరించింది. మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కీలక సూత్రధారి అని ఈడీ ఆరోపించింది. 'సౌత్ గ్రూప్' సంస్థకు, నిందితులకు మధ్య ఆయన మధ్యవర్తిగా వ్యవహరించారని పేర్కొంది. మద్యం కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్ కింగ్‌పిన్. దిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలుకు 'సౌత్ గ్రూప్' సంస్థ నుంచి రూ.కోట్ల ముడుపులు అందుకున్నారు. పంజాబ్ ఎన్నికల కోసం ఆ సంస్థకు చెందిన కొందరు నిందితుల నుంచి రూ.100 కోట్లు డిమాండ్ చేశారు. రూ.45 కోట్ల ముడుపులను గోవా ఎన్నికల్లో ఉపయోగించారు. అవి నాలుగు హవాలా మార్గాల నుంచి వచ్చాయని ఈడీ తరపు న్యాయవాదులు వాదించారు. అయితే ఇడి వాదనలను కేజ్రీవాల్ అడ్వకేట్ మను సింఘ్వి తీవ్రంగా ఖండిరచారు. ఆధారాలు లేని కేసులో అరెస్ట్ చేశారని అన్నారు. ఆధారాలు ఉంటే కస్టడీ ఎందుకని ప్రశ్నించారు.

## అవినీతి మరక అంటితే సిఎం అయినా లెక్కలేదు

ఇకపోతే చట్టం దృష్టిలో ప్రతి భారతీయుడు సాధారణ వ్యక్తే.అన్నది రాజ్యాంగం చెబుతోంది. ఇందుకు ఎటువంటి నిబంధనలు లేనందువల్ల వారిపై క్రిమినల్ నేరం నమోదైతే దేశ ప్రధానమంత్రినైనా అరెస్ట్ చేయవచ్చని నిపుణులు అంటున్నారు. పాలకుల నుంచి సాధారణ వ్యక్తుల వరకు ఈ నియమం అందరికీ వర్తిస్తుందని చెబుతున్నారు. అయితే రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతిని మాత్రమే పదవిలో ఉన్నప్పుడు అరెస్టు చేయడానికి వీలులేదు. ఆర్టికల్ 361 ప్రకారం భారత రాష్ట్రపతి, రాష్ట్రాల గవర్నర్లు.. వారి అధికార విధులకు సంబంధించి కోర్టులకు జవాబుదారీగా ఉండరు. ఈ నిబంధన కింద రాష్ట్రపతి, గవర్నర్ తన పదవికి సంబంధించిన అధికారాలు, విధులను అమలు చేయడం, వారు చేసిన, చేయాలనుకుంటున్న ఏదైనా చర్యకు ఏ న్యాయస్థానానికి జవాబుదారీగా ఉండనవ సరం లేదు. ఈ ప్రత్యేక మినహాయింపు ఒక్క రాష్ట్రపతి, గవర్నర్‌లకు మాత్రమే ఉంటుంది. అందువల్ల వారు పదవిలో ఉన్నప్పుడు క్రిమినల్ నేరాలలో కూడా అరెస్ట్ చేసే అధికారం ఎవరికీ లేదు. పదవీ విరమణ అనంతరం మాత్రమే వారిపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. వీరి పదవీకాలం ముగిసే వరకు సివిల్, క్రిమినల్ ప్రొసీడిరగ్‌ల నుంచి నిరోధించవచ్చు. కానీ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు ఈ రక్షణ ఉండదు. చట్టం ముందు అందరూ సమానమనేది ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రికి కూడా వర్తిస్తుంది. అందుకే వివిధ సందర్భాల్లో కొందరు రాజీనామా చేసిన సందర్భాలు ఉన్నాయి. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 నిబంధనల ప్రకారం.. కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేస్తే ఏ వ్యక్తినైనా అరెస్టు చేయవచ్చు. నిందితుడు పరార్ అయ్యే అవకాశం ఉందని, సాక్ష్యాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తాడని, చట్టపరమైన పక్రియ నుంచి తప్పించుకునే విధంగా ప్రవర్తిస్తాడనడానికి తగిన కారణం ఉంటే మాత్రమే వారిని అరెస్టు చేయాలి. ఈ లెక్కన ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసే అధికారం రాజ్యాంగం ప్రకారం ఉంటుంది. అయితే సివిల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 135 ప్రకారం.. పార్లమెంటు సభ్యులు 40 రోజుల ముందు, 40 రోజుల తర్వాత, పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో అరెస్టు చేయడానికి వీలులేదు. మూడు పార్లమెంటు సమావేశాలు ఒక్కొక్కటి 70 రోజులు ఉండటంతో, దాదాపు 300 రోజుల వరకు వీరిని అరెస్ట్ చేసే అధికారం ఉండదు. ఈ రక్షణ కేవలం సివిల్ కేసులకు మాత్రమే వర్తిస్తుంది. ఇతర నేరాల విషయంలో రాజ్యసభ, లోక్‌సభ సభ్యులెవరికీ రక్షణ ఉండదు.

దేశ చరిత్రలో అత్యంత వివాదాస్పద రాజకీయనాయకుల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత ఒకరు. విలక్షణమైన వ్యక్తిత్వంతో తమిళనాడు రాష్ట్రానికిపలుమార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి దేశంలో మొట్టమొదటి సారి అరెస్ట్ అయిన సిట్టింగ్ ముఖ్యమంత్రిగా పేరుగాంచారు. గ్రామాలకు కలర్ టీవీ సెట్ల కొనుగోలులో అవినీతికి పాల్పడినందుకు ఆమెను డిసెంబర్ 7, 1996న అరెస్టు చేయగా.. నెలపాటు జైలులో ఉన్నారు. ఇలా జార్ఖండా సిఎం, ఇప్పుడు కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యారు.




## డ్రగ్స్ సరఫరా గోడౌన్‌పై దాడులు

హైదరాబాద్:

ఇటీవల కాలంలో నిషేధిత డ్రగ్స్ సరఫరాపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేసిన అధికారులు నకిలీ మందులు తయారు చేస్తూ విక్రయిస్తున్న గోడౌన్‌లపై దాడులు నిర్వహించి మందులను సీజ్ చేస్తున్నారు. తాజాగా నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్న కంపెనీపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్ శివారులో ఈ ఘటన చోటు చేసుకుంది. దాదాపు 9 కోట్ల రూపాయల విలువు చేసే డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం పరుచుకున్నారు. బొల్లారంలోని ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా ఇంటర్ పోల్ సమాచారం అందింది. వెంటనే ఇంటర్ పోల్ సహాయంతో పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో కంపెనీలో నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. దాదాపు 90 కిలోల మెపిడ్రిన్ డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత పది సంవత్సరాల నుంచి డ్రగ్స్ తయారు చేసి విదేశాలకి తరలిస్తున్న కస్తూరి రెడ్డి నల్లపొడిని అరెస్ట్ చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. కొంత వరకు హైదరాబాదులో కూడా డ్రగ్స్ సప్లై చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డ్రగ్స్ పట్టుబడటంపై డ్రగ్ కంట్రోల్ అధికారి కమలహాసన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్ పోల్ సహాయంతో డ్రగ్స్ రాకెట్టు గుట్టురట్టు చేశామని తెలిపారు. పీఎస్ఎన్ కంపెనీ పలు దేశాలకు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లుగా సమాచారం ఉందని కమలహాసన్ రెడ్డి వెల్లడిరచారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి పదేళ్ల నుండి విదేశాలకు, బయటకు సప్లయి చేస్తున్నట్లు గుర్తించారు. నిందితుడిని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. హైదరాబాద్ నగర శివారు ఐడిఎ బల్లారంలో డ్రగ్స్ తయారుచేస్తున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం ఉదయం పిఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడ నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి 90 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పదేళ్ల నుంచి డ్రగ్స్‌ను తయారుచేసి విదేశాలకు తరలిస్తున్న కస్తూరిరెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని అధికారులు తెలిపారు.

## అమేథీ,రాయబరేలీలను వదులుకున్నట్లేనా ?

**మొదటిపేజీ తరువాయి**

ప్రియాంక రాయబరేలి నుంచి పోటీకి దిగుతారని ప్రచారం సాగింది. అయినా స్పష్టత రావడం లేదు. అమేథీ, రాయ్‌బరేలీ.. ఈ పేర్లు వినగానే గాంధీల కుటుంబమే గుర్తుకువస్తుంది. ఉత్తరప్రదేశ్‌లోని అత్యంత కీలకమైన ఈ రెండు నియోజకవర్గాలు తొలి నుంచీ గాంధీల కుటుంబానికి కంచుకోటలుగా నిలుస్తూ వచ్చాయి. అయితే ఇప్పుడు వీటికి బీటలు వారాయి. నియోజకవర్గాలపై గాంధీల పట్టు చేజారుతున్నది. ఈ రెండు స్థానాలలో ఈసారి రాయబరేలీ నుంచి ప్రియాంక గాంధీ, అమేథీ నుంచి రాహుల్‌గాంధీ బరిలోకి దిగుతారని అందరూ భావిస్తుండగా.. వారు మాత్రం నిరాసక్తత చూపుతున్నట్టు పార్టీ వర్గాలు పేర్కొంటు న్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో అమేథీలో బీజేపీ నాయకురాలు స్మృతీ ఇరానీ చేతిలో రాహుల్‌గాంధీ ఘోర పరాజయం పాలయ్యారు. ఈ క్రమంలో ఈసారి మళ్లీ అక్కడ పోటీచేసేందుకు ఆయన వెనుకడుగు వేస్తున్నారు. ఇక రాయబరేలి నుంచి వరుసగా ఐదుసార్లు లోక్‌సభ ఎన్నికైన సోనియా గాంధీ.. ఈ సారి లోక్‌సభ బరి నుంచి తప్పుకున్నారు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో రాజస్థాన్ నుంచి గెలుపొందారు. దీంతో రాయబరేలీ స్థానం నుంచి ఈసారి ఆమె కుమార్తె ప్రియాంక వాద్రాను బరిలోకి దించాలని కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్ కమిటీ తీర్మానం చేసింది. అయితే ప్రియాంక మాత్రం అందుకు ఆసక్తి చూపడం లేదని సమాచారం. అమేథీ నియోజకవర్గం 1967 నుంచి గాంధీలకు పెట్టనికోటగా ఉన్నది. ఇందిరాగాంధీ చిన్న కుమారుడు సంజయ్ గాంధీ 1980లో అమేథీ నుంచి గెలుపొందారు. ఆయన మరణించిన తరువాత రాజీవ్‌గాంధీ 1981లో జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించారు. ఆయన 1991లో హత్యకు గురయ్యేవరకు ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహించారు. అనంతరం సోనియాగాంధీ 1999లో గెలుపొందగా, 2004లో రాహుల్‌గాంధీ ఈ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2019 వరకు రాహుల్ ఈ సీటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మొదటిసారిగా బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో 55వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయితే ఈ పరిస్థితిని గమనించే ఆయన గత ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నుంచి కూడా పోటీ చేసి అక్కడ గెలుపొందారు. ఇప్పుడు కూడా అక్కడి నుంచే బరిలోకి దిగుతున్నారు. అమేథీ, రాయబరేలీలో బిజెపిదే విజయమని నేతలు ప్రకటిస్తున్నారు. దీంతో వారు గెలుస్తారా లేదా అన్న అనుమానాలు బలపడ్డాయి. దీంతో వారు పోటీకి దిగుతారా లేదా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఇక్కడి నుంచి ఎవరిని దింపుతుందన్న చర్చ సాగుతోంది.




## సుప్రీంకోర్టులో కవితకు ఎదురుదెబ్బ

**మొదటిపేజీ తరువాయి**

తన అరెస్ట్ చట్టవిరుద్ధమంటూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ నిర్వహించింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించి కవిత లేవనెత్తిన అంశాలను గతంలో విజయ్ మదన్ లాల్ కేసుకు సుప్రీం ధర్మాసనం జత చేసింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను మాత్రమే విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 6 వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని పిటిషనర్‌కు సూచించింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కవిత కేసు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. కవిత తరపున కపిల్ సిబల్ (ఐజూతి , ాతిశిజీ) వాదనలు వినిపించారు. కాగా.. ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ కవిత పిటిషన్ దాఖలు చేశారు. క్రిమినల్ ప్రొసీడిరగ్స్ క్వాష్ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. ఇప్పటికే ఢల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్టను సవాల్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిగింది. ఇదే కేసులో ఢల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను సైతం ఈడీ అరెస్టు చేసింది. కేజ్రీవాల్ అరెస్ట్ పై అత్యవసర విచారణకి సుప్రీంకోర్టు అంగీకరించింది.

## పోలీస్ అధికారిపై ఫోక్సో కేసు

### రమస్యంగా విచారిస్తున్న పోలీసులు

వరంగల్ :
కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఎస్‌ఐగా పని చేసి ప్రస్తుతం సీఐగా పొరుగు జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ అధికారిపై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదైనట్లు సమాచారం. 2022లో కేయూలో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆ అధికారి స్టేషన్ పరిధిలో ఒక మహిళతో సన్నిహిత సంబంధాలు నెరిపినట్లు తెలిసింది. ఈ విషయంలో సదరు మహిళ భర్త పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా ఏఆర్‌కు అటాచ్ చేశారు. అనంతరం సీఐగా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు, అటునుంచి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లిన అధికారి ఇంకా మహిళతోనే సన్నిహిత సంబంధం కొనసాగిస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో సదరు మహిళ కూతురిపై కన్నేసిన పోలీస్ అధికారి లైంగిక దాడికి యత్నించినట్లు ఇటీవల కేయూ పీఎస్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గురువారం సదరు అధికారిపై లైంగికదాడికి యత్నం, ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై కేయూ సీఐని వివరణ కోరగా నిజమే అని చెప్పారు. కేయూ పీఎస్‌లో కేసు నమోదు అయిందని, కస్టడీలో ఉన్నాడని చెప్పారు. రహస్యంగా విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

## మరో ఇద్దరు బిఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు

**మొదటిపేజీ తరువాయి**

పొత్తు విషయంలో నెలకొన్న విబేధాలతో బీఎస్పీకి రాజీనామా చేసి.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మొదట్నుంచీ నాగర్‌కర్నూలు నుంచి పోటీచేయాలని భావించారు.. అనుకున్నట్లుగానే ఆయనకే టికెట్ దక్కింది. మెదక్ సీటు విషయానికొస్తే.. మొదట ఒంటేరు ప్రతాప్ రెడ్డిని ఫైనల్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇక మిగిలింది అధికారిక ప్రకటనే అని కూడా టాక్ నడిచింది. ఒంటేరు స్థానంలో వెంకట్రామిరెడ్డిని ప్రకటించేసింది. ఉమ్మడి మెదక్ జిల్లాతో ఈయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్‌కు కలెక్టర్‌గా, ఇంచార్జ్ కలెక్టర్‌గా కూడా పనిచేసిన అనుభవం ఉంది. దీంతోపాటు కేసీఆర్‌కు అత్యంత ఆప్తుడిగా కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. మరోవైపు.. వెంకట్రామిరెడ్డికి టికెట్ దక్కడంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కీలక పాత్ర పోషించినట్లుగా తెలుస్తోంది. ఇదే స్థానం నుంచి బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్ నుంచి ఎవరనే విషయం ఇంకా తేలలేదు. ఇప్పటి వరకూ అభ్యర్థుల జాబితా ఇలావుంది. చేవెళ్ల : కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాబాద్, వరంగల్ : డాక్టర్ కడియం కావ్య, మల్కాజ్‌గిరి : రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ : ఆత్రం సక్కు, జహీరాబాద్ : గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ : బాజిరెడ్డి గోవర్ధన్, కరీంనగర్ : బోయినిపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి : కొప్పుల ఈశ్వర్, మహబూబ్ నగర్ : మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం : నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ : మాలోత్ కవిత, మెదక్ : వెంకట్రామిరెడ్డి నాగర్ కర్నూలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు పోటీ చేస్తున్నారు. నల్లగొండ,భువనగిరి,సికింద్రాబాద్, హైదరాబాద్ అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.




# రైస్ మిల్లుల వద్ద బ్రోకర్లదే హవా..

- వారు నిర్ణయిస్తే.. ధాన్యానికి తుది రేటు
- తాలు, తేమ పేరుతో, ధాన్యం ధరలో కోత
- సిసి కటింగ్ చెల్లిస్తే ఒక రోజులోనే డబ్బు అందజేత
- ఎకరా దిగుబడి 40-50 బస్తాల నుండి 25-30 బస్తాలకే పరిమితం





**మిర్యాలగూడ, మార్చి 22,(నినాదం న్యూస్)** రేయనక పగలనక...రెక్కలు ముక్కలు చేసుకుని ఆరుగాలం శ్రమించి... దేశానికి అన్నం పెట్టె అన్నదాతకు అగచాట్లు తప్పడం లేదు.. విత్తనాల కొనుగోలు నుండి.. పండిన పంట అమ్ముకునేంతవరకు అడుగడుగునా దగాకు గురి అవుతున్నాడు...ఈ సీజన్లో దుక్కి దున్నిన నాటి నుండి ఆయకట్టులో నీటి లభ్యతపై మొదటినుండి భయంతోనే విత్తనాలు జల్లి ఎవుసం మొదలు పెట్టిన రైతుకాలువలో నీరు విడుదల కాక బోర్లపై ఆధారపడ్డ రైతు లు కూడా భూగర్భ జలాలు కూడా అందక పోవడంతో పంట దిగుబడి ఎకరాకు సగటు న 40-50 బస్తాల నుండి 25-30 బస్తాలకే పరిమితం కావడంతో రైతులు పెట్టుబడి అయినా దక్కుతుందా అనే ఆందోళనలో ఉం డగా మరో వైపు నకిలీ విత్తనాలు, పురుగుల మందుతో ఒకడు.... పండిన పంట సకాలం లో అమ్మి స్తామంటూ దళారులు... తాలు, తేమశాతం, తరుగు అంటూ గిట్టుబాటు ధరకు సున్నం పెట్టేవాడు మరొకరు... అన్నిటికీ తలవొగ్గి అమ్ముకున్న పంటకు సకా లంలో డబ్బులు చేతి లోకి రావాలంటే సీసీ కటింగ్ అంటూ మిల్లర్లు... ఇలా అడుగడు గునా రైతన్నలు దగా పడుతున్నారు.... ప్రభు త్వాలు మారినా.... ప్రగ ల్భాలు పలికినా రైతు లకు మాత్రం ఒరిగిందేమీ లేదు కన్నీరు తప్ప అన్నట్లుగా ఉంది పరిస్థితి. మిర్యాలగూడ ఆసియాఖండం లోనే అత్యధిక రైస్ మిల్లులు ఉన్న ప్రాంతంగా పేరుగాంచింది. నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు విపరీతంగా వరి ధాన్యం సాగు చేస్తూదేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా విరాజిల్లుతుంది. కానీ రైతులు మాత్రం అడుగడుగునా దగాకు గురి అవుతూ కన్నీటి సాగు చేస్తున్న పరిస్థితి నెలకొంది.

**బ్రోకర్లు నిర్మించిన ధర ఫైనల్**

పండించిన పంట అమ్ముకునేందుకు వచ్చిన రైతులు మిల్లుల వద్ద కాచుకు కూర్చున్న దళారుల వలలో చిక్కుకోవాల్సిన పరిస్థితి ఉంది. రైతులు ట్రాక్టర్లలో ధాన్యం తీసుకు వచ్చిన వెంటనే దళారులు శీకులతో ధాన్యాన్ని పరిశీలిస్తారు. ధాన్యంలో తేమశాతం, తాలు ఎక్కువ ఉందని ఈ ధాన్యానికి ఇంత రేటు పడుతుందని దళారే డిక్లేర్ చేస్తున్నారు. అదే రేటుకు రైతు అమ్ముకునేలా మాయమాటలతో మభ్యపెడుతున్నారని, చెప్పిన రేటుపైన ఓ వందో, యాబయ్యో ఎక్కువ ఇప్పిస్తానని తాను చెప్పిన ఫలానా మిల్లుకు వెళ్లాలంటూ, అక్కడికక్కడే మిల్లు యజమానితో మాట్లాడి ఫలానా నెంబర్ ట్రాక్టర్ వస్తుంది, రేటు ఇంత అంటూ ధాన్యం దించుకోవాలంటూ ఓకే చేసే స్తున్నారు. ఇందుకుగాను ప్రతి ట్రాక్టర్‌కి 500 చొప్పున రైతుల నుండి వసూలు చేస్తు న్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు ప్రతి ట్రాక్టర్ లోడ్ దిగుమతికి వంద రూపాయలు హమాలీ ఖర్చంటూ ముక్కు పిండి వసూలు చేస్తున్నారని రైతులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యానికి తుది రేటు నిర్ణయించిన తర్వాత బిల్లు చెల్లించే సమయంలో ట్రాక్టర్ లోడుకు 30 కేజీల చొప్పున తరు గు అంటూ కటింగ్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.

**మిల్లుల వద్ద జోరుగా సిసి కటింగ్..**

అన్ని అష్ట కష్టాలు పడి అమ్మిన దాన్యానికి మిల్లర్లు డబ్బులు వెంటనే ఇచ్చే పరిస్థితి లేద ని, నెల రోజులు వాయిదా పెడుతున్నారని రైతులు తెలిపారు. ఒకవేళ అత్యవసరంగా డబ్బులు కావాలనుకుంటే ప్రతి వంద రూపా యలకు రెండు రూపాయల చొప్పున సీసీ కటింగ్ చేసి మరుసటి రోజు డబ్బులు అంద జేస్తున్నారని రైతులు ఆరోపణవ్యక్తం చేస్తు న్నారు. అవసరాలు,30 రోజులపాటు మిల్లు చుట్టూ తిరిగేందుకు సమయం, బండిలో పెట్రోల్ వృధాఅవుతుందంటూ సీసీ కటింగ్ కు ఒప్పుకొని డబ్బులు తీసుకోవాల్సిన దుస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మంత్రి, ఎమ్మెల్యే, అధికారుల ఆదేశాలు బేఖాతరు...**

రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దంటూ ఇప్పటికే అనేక పర్యాయాలు మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, అడి షనల్ కలెక్టర్, సివిల్ సప్లై అధికారులు రైతులను ఇబ్బంది పెట్టొద్దు అంటూ, గిట్టు బాటు ధర కల్పించాలంటూ మిల్లర్స్‌ను ఆదే శించినప్పటికీ ఆ ఆదేశాలు పూర్తిస్థాయిలో అమలు కాక కొందరు మిల్లర్లు ఆదేశాలను బేఖాతరు చేస్తూ యధావిధిగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తూనే ఉన్నారు. మిల్లు యాజమాన్యం పై చర్యలు తీసుకుంటామంటున్న అధికారులు అందుబాటులో లేరంటూ రైతులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పినట్లు కొన్ని మిల్లులు సీజ్ చేస్తేనైనా పరిస్థితి చక్కబడుతుంది అని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## దీర్ఘకాలిక రోగాల నివారణకు ఆయుర్వేద వైద్యం ఎంతో మేలు



**చింతపల్లి, మార్చి 22 (నినాదం న్యూస్)** దీర్ఘకాలిక రోగాల నివారణ కోసం ఆయుర్వేద వైద్యం ఎంతగానో మేలు చేస్తుందని ఆయుర్వేద ప్రభుత్వ వైద్యురాలు ఇందిర తెలిపారు.మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఆమె రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతినెల ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత శిబిరాన్ని ప్రజలు ఎంతగానో వినియోగించుకుంటున్నారని తెలిపారు. దీర్ఘకాలిక రోగాల నివారణకు ఆయుర్వేద వైద్యం తిరుగులేనిదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నామిని శ్రీనివాస్, ఆలయ గాయకుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక వ్యాపారులపై క్రిమినల్ కేసు నమోదు

### రెండు ఇసుక డంపులు సీజ్ చేసిన అధికారులు

**కోదాడ,మార్చి 22(నినాదం న్యూస్):** ఇసుక వ్యాపారం చేస్తూ రెండు వర్గాలుగా ఏర్పడి ఒకరితో ఒకరు ఘర్షణ పడుతున్న ఏడుగురు ఇసుక వ్యాపారులపై క్రిమినల్ కేసు నమోదు చేసి, తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు కోదాడ పట్టణ సి ఐ టి .రాము శుక్రవారం తెలిపారు. గడిచిన ఫిబ్రవరి నెలలో మూడు ఇసుక అక్రమ రవాణా కేసులు నమోదు చేసి మూడు టిప్పర్లను ఒక ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లుగా తెలిపారు. ఇదే క్రమంలో శుక్రవారం సైతం రెండు ఇసుక డంపులను రెవెన్యూ వారితో కలిసి దాడి చేసి సీజ్ చేసినట్టుగా తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జరిపితే సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా సిఐ తెలిపారు.

## రూ.1,24 లక్షల నగదు పట్టివేత



**తుంగతుర్తి,మార్చి22(నినాదంన్యూస్):** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసులు సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న డబ్బును స్వాధీనం చేసుకుంటున్నారు.శుక్రవారం రోజున వాహనాల తనిఖీలో భాగంగా జిల్లా సరిహద్దు ప్రాంతమైన వెలిశాల చెక్ పోస్ట్ వద్ద 2 వాహనాలలో మొత్తం 1,24,920 రూపాయల నగదు తరలింపుకు ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో అట్టి నగదును సీజ్ చేశామని తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

## అత్యధిక యంత్రాలతో ఉత్పత్తి లక్ష్యాలను సాధించవచ్చు: సింగరేణి డైరెక్టర్





**మణుగూరు మార్చి 22 (నినాదం న్యూస్):** అత్యాధునిక యాంత్రిక శక్తితో అనుకున్న లక్ష్యాలను బొగ్గు ఉత్పత్తి సాధించే అవకాశం ఉందని సింగరేణి సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం మణుగూరు సింగరేణి ఓసి టు గనిలో నాలుగు కోట్ల 48 లక్షల 90 వేలు విలువ చేసే 6.4 క్యూబిక్ మీటర్లు సామర్థ్యం కలిగిన వీల్ లోడర్ డైరెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు సింగరేణి ఏరియా నుండి అధిక ఉత్పత్తి కి అవసరమైన వనరులను యంత్రాలను సింగరేణి యాజమాన్యం వెనువెంటనే సమకూర్చుతుందని ఆయన అన్నారు. తద్వారా ఆధునిక యంత్రాల ద్వారా వార్షిక లక్ష్యాలను సాధించేందుకు వీలు కుదురుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ యంత్రా లను ఉపయోగించుకొని ఓసిటు గనిలో కార్మికులు అధికారులు సమ న్వయంతో పనిచేస్తూ వార్షిక లక్ష్యా లను సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ఓసి ఫోర్ గనిలో పర్యటించి పరిశీలించారు ఓ సి ఫోర్ గనిలో కంటిన్యూగా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలను ఆయన పరిశీలించడం జరిగింది. దానికి అనుగుణంగా ఓబి లక్ష్యాలను పెంచి బొగ్గు ఉత్పత్తి చేయాలని అలాగే వాయు కాలుష్యం నివారణకు దుమ్మి ధూళి నియంత్రణకు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని. నిత్యం బొగ్గు ఉత్పత్తి జరిగే దగ్గర చుట్టుప క్కల ప్రాంతాలలో డస్ట్ కంట్రోలర్ చర్యలు చేపట్టాలని అలాగే కార్మికుల భద్రతపై కూడా అధికారు లు జాగ్ర త్తలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్ర మంలో అధికారి నర్సిరెడ్డి ప్రాజెక్టు అధికారి లక్ష్మీపతి యూనియన్ నాయ కులు రామ్ గోపాల్ ఐఎన్టీయూసీ నాయకులు కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ డాక్టర్‌కు కన్నీటి వీడ్కోలు






- ఎర్రజెండాలతో అంజలి ఘటించిన ఉభయ కమ్యూనిస్టులు
- బందు పాటించిన హాస్పిటల్స్

**మణుగూరు మార్చి 22 ( నినాదం న్యూస్) :** మూడు దశాబ్దాలు పాటు వైద్య వృత్తిలో విశేష సేవలు అందించిన ప్రముఖ డాక్టర్ పల్నాటి తిరుపతిరావు మణుగూరు ప్రాంతంలో ప్రజల ఆప్యాయతను చూరగొన్న ప్రముఖ వైద్యుడు తిరుపతిరావు మృతి ఈ ప్రాంతానికి తీరని లోటుగా భావించి అన్ని రాజకీయ పార్టీలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశాయి. అనంతరం ఉభయ కమ్యూనిస్టు పార్టీల నేతలు వైద్యుడు మృతదేహానికి కన్నీటి వీడ్కోలు పలుకుతూ ఎర్రజెండాలతో లాల్ సలాం చేస్తూ అంజలి ఘటించారు. అలాగే అధికార కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ నేతలు కూడా వైద్యుడికి పూలమాలలతో సత్కరించి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ ప్రాంతంలో విశేష సేవలు అందించిన తిరుపతి రావు మృతి ప్రతిఒక్క హృదయాన్ని కదిలించి వేసింది. ఆయన మంచికి మారుపేరుగా ఆప్యాయతకు ఆదర్శంగా బీద సాధన పట్ల కరుణ చూపే వ్యక్తిగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న తిరుపతిరావు సేవలు ఈ ప్రాంతా నికి చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పలువురు అభివ ర్ణించారు. మూడు దశాబ్దాల కాలంగా ఈ ప్రాంతంలో డెంటిస్ట్ గా పేరు తెచ్చుకున్న ప్రథమ వ్యక్తి తిరుపతి రావు ఆయనకు ఆయనే సాటి సాటిని కడసారి వీడ్కోలు సభలో సంతాపం వ్యక్తం చేశారు.

తిరుపతిరావు మృతికి సంతా పంగా మణుగూరులో శుక్రవారం అన్ని హాస్పిటల్ బంద్ పాటించారు. అలాగే ఆయన కుమారుడు కూడా గత పది సంవత్సరాల నుంచి డెంటల్ స్పెషలిస్ట్‌గా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు. అనంతరం విశేష జనాభిన వందనాలతో అంతిమయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నుంచి రాష్ట్ర కమిటీ సభ్యుడు బుల్లోడు అయోధ్య చార సిపిఎం పార్టీ నుంచి జిల్లా అధ్యక్షుడు అన్నవరపు కనకయ్య సిపిఐ ఎంఎల్ పార్టీ నుంచి మధుసూదన రెడ్డి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీ నుంచి నాయకులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు చూపెట్టి ఎంపి అరవింద్ ఓట్లు అడగాలి

- ఎంపీ అరవింద్‌కు కాలం చెల్లింది... ఓటమీ ఖాయమైంది
- బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 22 (నినాదం న్యూస్) :** గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో ఐదు రోజుల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని , పసుపు బోర్డు పేరుతో ఎంపీ అరవింద్ రైతులను మోసం చేశారని పసుపు బోర్డు చూపెట్టి ఎంపి అరవింద్ ఓట్లు అడగాలని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నిజా మాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాజిరెడ్డి మాట్లా డుతూ నిజామాబాద్ పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుక అవసరం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బిఆర్ఎస్ మధ్యే ప్రధాన పోటీ అని తెలిపారు.. ప్రధాని మోడీ చేత ప్రకటన చేయించిన ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు ఎక్కడ పెట్టారో చూపెట్టి ఓట్లు అడిగాలి అవి డిమాండ్ చేశారు. ఓట్ల కోసమే నిజాం షుగర్ ఫ్యాక్టరీ బాండ్ పేపర్ డ్రామా ఆడుతు న్నారన్నారు. ఎంపీగా గెలవకముందు షుగర్ ఫ్యాక్టరీ తెరిపి స్తానని పాదయాత్ర చేశారని, గెలిచిన తర్వాత ఫ్యాక్టరీని ప్రైవేట్ భాగస్వామ్యంలో తెరిపిస్తానని ఆనాడే హామీ ఇచ్చి చెరుకు రైతులను మోసం చేసిన చరిత్ర ధర్మపురి అరవింద్ ది అని అన్నారు. ఎంపీ అరవింద్ కాలం చెల్లింది, అయన ఓటమి ఖాయం అయ్యిందన్నారు. హామీలు ఇచ్చి మోసం చేయడం లో సిఎం రేవంత్ ఎంపీ అరవింద్ ఒక్కటే అనీ గుర్తు చేశారు. మార్కెట్లో పసుపు రేటు పెరుగుదలలో బిజెపి ప్రమేయం ఏమీ లేదన్నారు. ఆరవింద్ ఎంపీ కాక ముందే పసుపు రైతు 17 వేలు ధర లభించిందని గుర్తు చేశారు. తాను నిజామాబాద్ జిల్లాలో సుపరిచితుడు నేనని తనకు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో సత్సంబంధాలు ఉన్నాయని, జగిత్యాల జిల్లాలో కోరుట్ల కు తనకు అవినావా భావ సంబంధం ఉందన్నారు. ప్రజలు, కార్యకర్తల మద్దతుతో ఎంపీగా గెలుస్తానని బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.

Bank of Maharashtra

**బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర**

హెడ్ ఆఫీస్: లోకమంగల్, 1501, శివాజీ నగర్, పూణె-5

జోనల్ ఆఫీస్: ఇంటి నెం. 4-3-448 నుండి 460 & 465 నుండి 468, 1వ అంతస్తు, వినూత్న పిల్లస్, మెజెస్టీ, గోపాల్ బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోటి, హైదరాబాద్

**తనఖా ఒప్పందం ద్వారా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన వాహనములను వేలం వేయుట ద్వారా అమ్మకమునకు బహిరంగ ప్రకటన**

చట్టం క్రింద బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మరియు వినియోగించుకున్న క్రెడిట్ సదుపాయం/(లు)పై బకాయిలను తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైన దృష్ట్యా తనఖా డీడ్‌లోని నియమ నిబంధనల ప్రకారం సెక్యూర్డ్/తాకట్టు పెట్టిన ఆస్తులు (వాహనములు)ను స్వాధీనం చేసుకొని బ్యాంక్ బకాయిలను విడిపించుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన & జప్తు చేసుకున్న వాహనముల యొక్క ఇ-వేలం **"ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే", "అక్కడ ఏమున్నదో అది మొత్తం" మరియు "తదుపరి ఎటువంటి ఆశ్రయం లేకుండా"** ప్రాతిపదికన మరియు దిగువ ఇవ్వబడిన నియమ నిబంధనల ప్రకారం **07.02.2024**న మ. **1.00** గం॥లకు నిర్వహించేందుకు షెడ్యూల్ చేయబడినదని సంబంధిత రుణగ్రహీతలు/తనఖాదారులు/తనఖా పెట్టినవారు, వారి చట్టబద్ధవారసులు/ప్రతినిధులతో కలుపుకొని సంబంధికులందరికీ మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. వాహనముల యొక్క వివరములు క్రింది విధముగా ఉన్నవి.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు మరియు సంబంధిత బ్రాంచ్‌లో నమోదుచేయబడిన రుణగ్రహీతలు & హామీదారుల పేర్లు | బకాయిలు మొత్తం | తనఖా పెట్టిన ఆస్తి వివరణ | రిజర్వు ధర బయానా బిడ్డు పెంపుదల మొత్తం (రూ.) |
|---|---|---|---|---|
| 1 | కొత్తపేట్ బ్రాంచ్ ఫోన్: 8698534896<br>రుణగ్రహీత: శ్రీ ఎర్ర ప్రవీణ ఖాతా నం. 60361772355 | 20.02.2023 నాటికి బకాయి మొత్తం రూ. 9,08,366/- + వర్తించు రేటు ప్రకారం తదుపరి వడ్డీ + ఇతర వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులు | Model: KIA-SELTOS D1.5 CRDI VGT<br>Year of Making: 2020<br>Chassis No. MZBEN813LLN134963H<br>Engine No. D4FALM037605<br>Type of Body: Sedan<br>Regd. No. TS07HJ3696<br>Fuel Used: Petrol<br>Vehicle Color: Polar White | రూ. 9,13,600/-<br>రూ. 91,360/-<br>రూ. 10,000/- |
| | కరెన్సీ చెస్ట్ వెహికల్ | బ్యాంకు యొక్క వాహనం | Model: MAHINDRA MAXX 2WD CASH VAN<br>Year of Making: 2009<br>Chassis No. MAIVP2GBK83H62447<br>Engine No.GB84H47328<br>Type of Body: Sedan<br>Regd. No. AP10AQ6381<br>Fuel Used: DIESEL<br>Vehicle Color: ENGSILVER | రూ. 81,000/-<br>రూ. 8,100/-<br>రూ. 10,000/- |

తనిఖీ తేది మరియు సమయం: 27.03.2024న ఉ. 11.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల మధ్య (ముందస్తు అనుమతితో మాత్రమే)
వేలం తేది మరియు సమయం: 30.03.2024న మ. 01.00 గం॥ల నుండి
బయానా మొత్తం డిపాజిట్‌కు ఆఖరు తేది: 27.03.2024.
గమనిక: పైన తెలియజేయబడిన వాహనములు బ్యాంక్ యొక్క భౌతిక స్వాధీనత క్రింద ఉన్నవి.

**అమ్మకము యొక్క నియమనిబంధనలు**


1. వాహనముల యొక్క నాణ్యత, కండీషన్ మరియు స్పెసిఫికేషన్ కొరకు బ్యాంకు వారు బాధ్యత వహించరు. వాహనములు రుణగ్రహీత మరియు కొనుగోలుదారు యొక్క బాధ్యత మరియు నష్టపూర్తిపై "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏమున్నదో అదే", "అక్కడ ఏమున్నదో అది మొత్తం" & "తదుపరి ఎటువంటి ఆశ్రయం లేకుండా" ప్రాతిపదికన వేలం వేయబడును. బిడ్డర్లు వేలములో అమ్మకానికి ఉంచిన వాహనముల యొక్క నాణ్యత, కండీషన్ మరియు స్పెసిఫికేషన్‌లకు సంబంధించి తమంతటతామే సంతృప్తి చెందవలెను.
2. బయానాను ఖాతా పేరు: అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఖాతా నెం. 60237061503, బ్రాంచ్ పేరు: సుల్తాన్ బజార్ బ్రాంచ్, IFSC కోడ్: MAHB0000019లో RTGS/ NEFT ద్వారా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారి అధీకృత అధికారి యొక్క ఖాతాలో RTGS/ NEFT ద్వారా 27.03.2024లోగా డిపాజిట్ చేయవలెను. సదరు మొత్తముపై ఎటువంటి వడ్డీ రాదు. CD/PO యొక్క ఫోటోలు అనుమతించబడవు.
3. గెలుపొందిన బిడ్డరు వేలము తేది తరువాత మరుసటి పనిరోజు ముగింపులోగా పూర్తి మిగిలిన మొత్తం (బయానాను తగ్గించుకొను బిడ్డు మొత్తం)ను చెల్లించి మరియు అతని/ఆమె సంపూర్ణ నష్టపూర్తి మరియు బాధ్యత మేరకు 2 రోజులలోగా వాహనమును స్వాధీనము చేసుకొని మరియు డెలివరీ తీసుకొనవలెను మరియు సదరు బిడ్డరు ఏదేని కారణము కొరకు మా బ్యాంకు నుండి ఎటువంటి ఆశ్రయం ఉండదు. విఫలమైనచో ఇంతకుముందు డిపాజిట్ చేసిన 10% మొత్తాన్ని జప్తు చేయబడును మరియు వాహనము తిరిగి విక్రయించబడును లేదా తరువాతి అత్యధిక బిడ్డు ఆఫరు చేసిన వ్యక్తికి ఆఫరు చేయబడును.
4. కొనుగోలుదారు అతని/ఆమె పేరున వాహనమును బదిలీ చేసుకొనేందుకు రిజిస్ట్రేషన్ చార్జీలు, పర్మిట్ ట్రాన్స్‌ఫర్ ఖర్చులు, అన్ని పన్నులు సెస్, జిఎస్‌టి, ఇన్సూరెన్స్ ప్రీమియం ఖర్చులు వగైరా వంటివి భరించవలెను.
5. వేలం తేదీలోగా పూర్తి బకాయి మొత్తములను చెల్లించుటలో విఫలమైతే పైన తెలిపిన తేదీన వేలము అమ్మకము నిర్వహించుట గురించి రుణగ్రహీతలు/హామీదారులు, వారి చట్టబద్ధవారసులు, ప్రతినిధులకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
6. అధీకృత అధికారి/బ్యాంకు వారు అత్యధిక బిడ్డు అంగీకరించుటకు కట్టుబడి ఉండరు మరియు అధీకృత అధికారి/బ్యాంకు వారు ఎటువంటి కారణము తెలుపకుండా లేదా ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా అమ్మకము యొక్క ఏదేని నియమనిబంధనలను మార్చుటకు మరియు అమ్మకమును వాయిదా వేయుటకు/నిలిపివేయుటకు/రద్దు చేయుటకు లేదా ఏదేని బిడ్డును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి విచక్షణాధికారం కలిగియున్నారు. అధీకృత అధికారి/బ్యాంకు వారు ఎటువంటి కారణము తెలుపకనే ఏదేని బిడ్డును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి విచక్షణాధికారం కలిగియున్నారు.
7. బయానా మొత్తం డిపాజిట్ చేసిన తరువాత ఎవరైన బిడ్డరు షెడ్యూల్ చేసిన తేదీన వేలమునకు హాజరగుటలో విఫలమైనట్లయితే డిపాజిట్ చేసిన 10% బయానా మొత్తం బ్యాంకు వారిచే తీసుకొనబడును.
8. అధీకృత అధికారి/బ్యాంకు వారు ఎటువంటి కారణము తెలుపకుండా మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఏదేని సమయాన వేలమును నిలిపివేయుటకు లేదా అవసరమని భావిస్తే ఖాతాలో తనఖా పెట్టిన వాహనాలలో ఏదేని లేదా అన్నిందిని వేలము నుండి ఉపసంహరించుకొనుటకు లేదా వేలము వేయుటకు హక్కు కలిగి ఉన్నారు మరియు పూర్తి విచక్షణాధికారం కలిగియున్నారు.
9. ఆసక్తి గల పార్టీ తదుపరి వివరాల కొరకు అధీకృత అధికారి (శ్రీ సునీల్ బానిక్ సిఎం ఎఆర్‌సి, హైదరాబాద్ జోన్, సంప్రదించు నెం. 9644974398) వారిని లేదా పై పత్రికలో తెలిపిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర యొక్క సంబంధిత బ్రాంచ్‌లను సంప్రదించవచ్చును.
10. గెలుపొందిన బిడ్డరు పైన తెలిపిన విధంగా మరియు/లేదా ఏవిధంగానైన పూర్తి బిడ్డు మొత్తాన్ని డిపాజిట్ చేయడములో విఫలమైతే వేలం లేదా తాజా వేలము అమ్మకమును నిలిపివేయుటకు/వాయిదా వేయుటకు రద్దు చేయుటకు అవశ్యకత ఏర్పడుతుంది. వేలము పూర్తి చేయుటకు సంబంధించి అతను/ఆమె చేసే చర్యలు/సంయమనం/నిర్లక్ష్యం లేదా పొరపాట్లు చేసినట్లయితే ఆమేరకు బ్యాంకుకు ఎదురయ్యే నష్టాన్ని తీర్చడానికి నష్టపరిహారాన్ని చెల్లించుటకు బాధ్యులు అవుతారు.
11. ఒక్కొక్క వాహనానికి విడివిడిగా వేలము అమ్మకం నిర్వహించబడుతుంది మరియు అత్యధిక బిడ్డుకు వాహనము విక్రయించబడుతుంది.
12. బయానా డిపాజిట్ చేయు సమయాన లేదా అంతకంటే ముందుగా వేలములో పాల్గొనుట కొరకు పాల్గొనే బిడ్డర్లు స్వయం ధృవీకృత ఐడీ ప్రూఫ్ దాఖలు చేయవలెను.
13. వేలము వేయబడు వాహనానికి సంబంధించి అన్ని హక్కులు బ్యాంకు కలిగి ఉంటుంది. అధీకృత అధికారి/బ్యాంకు యొక్క నిర్ణయం తుదిగా ఉంటుంది మరియు సంబంధితులందరూ దానికి కట్టుబడి ఉండవలెను.

తేది: 22.03.2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, హైదరాబాద్ జోన్

## ధాన్యం కొనకుంటే మిల్లర్లపై కఠిన చర్యలు


### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హెచ్చరిక





**మిర్యాలగూడ, మార్చి 22(నినాదం న్యూస్):** రైస్ మిలర్లు మొండి వైఖరి విడనాడి రైతుల ధాన్యాన్ని అన్ని మిల్లుల యాజమాన్యాలు కొనుగోలు చేయాలని, కఠిన చర్యలు ఉంటాయని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ హెచ్చరించారు. శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో రైతులు ఫిర్యాదు చేసిన పలు రైస్ మిల్లులను సందర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోబోమన్నారు. ధాన్యం ధర విషయంలో కూడా రైతులకు అన్యాయం చేయకూడదని రైస్ మిల్స్ యాజమాన్యాలను హెచ్చరించారు. అలాగే ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు చేసినా కూడా కొన్ని చోట్ల రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. రోజుల తరబడి రైతుల సహనాన్ని అమాయకత్వంగా భావించవద్దని ఆయన అన్నారు. ఇలాగే మొండివైఖరి అవలంబిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు



**చింతపల్లి, మార్చి 22 ( నినాదం న్యూస్)** బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని నరేందర్ రావు మొదటి నుంచి కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వెంట సిపిఐ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ విధి విధానాలు నచ్చక తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అంచలంచెలుగా కేవలం రెండు నెలల వ్యవధిలోనే అమలు చేయడం తనకెంతో స్ఫూర్తినిచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా పయనించడాన్నియ ఆకర్షితుడై ఆ పార్టీ ద్వారా కార్యకర్తలకు సేవ చేయడానికి తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు తనతో పాటు సుమారు వందమంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ల సమక్షంలో తాను కాంగ్రెస్ పార్టీలో చేరడం తనఅదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట గుణమోని శ్రీశైలం, ఆదిరాళ్ల కృష్ణయ్య, కంబాలపల్లి సైదులు, కంబాలపల్లి జంగయ్య, తూల్ల రమేష్, ఎస్కె రహీం, వుజ్జిని సంతోష్ రావు, కంబాలపల్లి ప్రభాకర్, ఆదిరాల గిరి, కంబాలపల్లి మహేందర్, గండికోట కృష్ణయ్య, గండికోట యాదయ్య ,ఎస్.కె.ముబిన్, జక్కుల శేఖర్, గుణమోని అంజయ్య ,గుణమోని అర్జునయ్య, తదితరులతోపాటు సుమారు వందమంది కార్యకర్తలు తనతో పాటు కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు ఆయన తెలిపారు.

# సంపాదకీయం

## అవినీతి వ్యతిరేకతతో అందలం ఎక్కిన కేజ్రీ !

జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌కు జరిగిన అవమానమే ఇప్పుడు ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు జరిగింది. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఓ కేసులో ఇడి అరెస్ట్ చేయడంతో సిఎం పదవి కోల్పోయారు. ఆయన ముందే మేల్కొని..ఎన్‌డిఎలో చేరివుంటే ముప్పు తప్పేది. అసోం సిఎం హిమంత బిశ్వ శర్మను అడిగివుంటే సలహా ఇచ్చివుండేవారేమో... అలా కాకుండా ఎవరికి వారు మోడీని ఢీకొంటామంటే..ఏదో ఒక అవినీతి కేసులో అరెస్ట్ కాక తప్పదని హేమంత్ సోరెన్, కేజ్రీవాల్‌ల విషయంలో స్పష్టమయ్యింది. కేజ్రీవాల్‌కు కూడా లిక్కర్ కసు మెడకు చుట్టుకుంది. అన్నా హజారే స్ఫూర్తితో అవినీతి రహిత పాలన అంటూ ఓ అలలా దూసుకు వచ్చిన కేజ్రీవాల్ అవినీతి చట్రలో ఇరుక్కుపోవడం దారుణం కాక మరోటి కాదు. అవినీతికి వ్యతిరేకంగా.. సుపరిపాలన అందిచడమే లక్ష్యంగా.. అన్నాహజారే ఉద్యమంలోంచి పుట్టిన పార్టీగా దేశ ప్రజల దృష్టిలో ఆకట్టుకుంది. చీపురు గుర్తు ఊడ్చేస్తుందని భావించారు. సామాన్యుడి పార్టీగా అవతరించి దేశ రాజకీయాల్లో సంచలనాలు సృష్టించింది ఆమ్ ఆద్మీ పార్టీ. ఢల్లీలో మూడుసార్లు అధికారంలోకి వచ్చి పట్టు సాధించిన తర్వాత పంజాబ్‌లో అనూహ్య విజయం సాధించి అధికారాన్ని దక్కించుకుంది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో 12.92 శాతం ఓట్లు, ఐదు ఎమ్మెల్యేలను గెలిచి బీజేపీకి సవాల్ విసిరే స్థాయికి చేరింది. గోవాలో గణనీయ ఫలితాలను అందుకున్నది. జాతీయ పార్టీగా గుర్తింపు సాధించి బీజేపీ, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ రాజకీయశక్తిగా ఎదిగే ప్రయత్నాల్లో ఉంది. ముఖ్యంగా దేశ రాజధాని ఢల్లీలో బీజేపీకి ఆమ్ ఆద్మీ పార్టీ కొరకరాని కొయ్యగా మారిపోయింది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఢల్లీలో చిత్తుగా ఓడించింది. ఈ నేపథ్యంలో ఆమ్‌ఆద్మీ పార్టీని బీజేపీ పెద్దలు లక్ష్యంగా చేసుకున్నారనే వాదన బలంగా వినిపిస్తున్నది. ఆప్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగానే కేంద్రంలోని పెద్దలు పావులు కదుపుతున్నారని, ఈ దిశగానే దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారనే ఆరోపణ ఉంది. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే ఆప్ ఏర్పడ్డ తరవాత ఢల్లీలో,పంజాబ్‌లో చరిత్ర సృష్టించారు. అతి తక్కువ సమయంలో దేశ రాజధాని ఢల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. దేశం మొత్తం పార్టీని విస్తరించేందుకు ఆప్ అధినేత కేజ్రీవాల్ అడుగులు వేస్తూ వచ్చారు. ప్రాంతీయ పార్టీగా ప్రారంభమై.. తక్కువ కాలంలో జాతీయపార్టీగా ఎదిగింది. పంజాబ్‌లోనూ అధికారం చేపట్టింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో ఎంత వేగంగా ప్రజలను ఆకట్టుకుందో.. అంతే వేగంగా అవినీతి ఆరోపణల్లో ఆ పార్టీ కూరుకుపోయింది. అథఃపాతాళానికి పోయిందనే చెప్పాలి. నిక్కచ్చిగా ఉండివుంటే కేజ్రీవాల్ ప్రత్యామ్నాయ నేతగా ఎదిగి ఉండేవారు. ఎన్‌డిఎలో చేరినా మంచి అవకాశాలు ఉండేవి. కానీ మొండితనం, ఎవరు చెప్పినా వినని తత్వం, కాంగ్రెస్ పంచన చేరడం వంటివి కూడా ఆయనకు ఓ రకంగా మైనస్‌గా మారాయనే చెప్పాలి. ఇకపోతే లిక్కర్ కేసుతో పాటు, పటు కేసుల్లో ప్రస్తుతం ఆప్ సీనియర్ నేతలంతా జైల్లో ఉన్నారు. పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పరిస్థితి కూడా అక్కడికే దారతీసింది. లిక్కర్ కేసులో ఇప్పటి వరకు ఇడి సమన్లను ఖాతరు చేయకుండా వచ్చారు. అనూహ్యంగా హైకోర్టు అరెస్టును అడ్డుకోలేమంటూ ఉత్తర్వులు ఇవ్వడంతో గురువారం రాత్రి కేజ్రీవాల్‌ను ఢల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్ చేసింది. న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టిన తరవాత రిమాండ్ విధిస్తే జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి తప్పకపోచ్చు. ఈడీ అరెస్ట్ నుంచి ఉపశమనం పొందేందుకు కేజ్రీవాల్ చివరి వరకు ప్రయత్నించారు. 9 సార్లు దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసినా విచారణకు హాజరుకాలేదు. రాజకీయ కుట్రలో ఈడీ పావుగా మారిందని ఆప్ ఆరోపిస్తూ వస్తోంది. చివరికి అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేమని ఢల్లీ హైకోర్టు తీర్పునిచ్చిన గంటల వ్యవధిలో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు. పలు కేసుల్లో ఆప్ కీలక నేతలు ఇప్పటికే అరెస్ట్ అయి ఏళ్ల తరబడి జైల్లోనే ఉన్నారు. ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీలో అతిషి, రాఘవ్ చద్దా, గోపాల్ రాయ్, సౌరభ్ భరద్వాజ్‌తో సహా మరికొందరు నేతలు మాత్రమే గుర్తింపు గల ముఖాలుగా కనిపిస్తున్నాయి. అయితే ఢల్లీలో మినహా దేశ వ్యాప్తంగా ప్రభావం చూపే నాయకులు అయితే పెద్దగా లేరనే చెప్పుకోవాలి. ఆప్ ఏర్పాటుకు అన్నా హజారే ఉద్యమంలోనే పునాది పడిరది. అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, కుమార్ విశ్వాస్ వంటివాళ్లు పార్టీ ఏర్పాటులో కీలక భూమిక పోషించారు. మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్, సంజయ్ సింగ్, సోమనాథ్ భారతి, అతిషి, రాఘవ్ చద్దా, సౌరభ్ భరద్వాజ్ వంటి నేతలు అరవింద్ కేజ్రీవాల్‌కు అండగా నిలిచారు. కుమార్ విశ్వాస్ లాంటి వారు వెనక్కి వెళ్లారు. దేశ ప్రజలు వీరిపై విశ్వాసం ఉంచారు. దీంతో ఆ పార్టీకి దేశ, విదేశాల నుంచి భారీగా నిధులు వచ్చాయి. ఫలితంగా ఢల్లీలో అరవింద్ కేజ్రీవాల్ వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. అయితే పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వ్యవహార శైలి, ఆయన విధానాలపట్ల అసంతృప్తితో కొందరు నేతలు పార్టీని వీడారు. ప్రశాంత్ భూషణ్, కుమార్ విశ్వాస్, జర్నలిస్ట్ అశుతోష్ వంటివారు పార్టీని వీడారు. ఆ తర్వాత ఆప్ అన్ని రాజకీయ పార్టీల వంటిదేననే అభిప్రాయం ప్రజల్లో బలంగా నాటుకుంది. అవినీతికి వ్యతిరేకంగా అడుగుల వేసినా చివరకు అన్నా హజారే కూడా ఆ పార్టీని ఈసడిరచుకున్నారు. ఢల్లీ లిక్కర్ స్కామ్ వెలుగులోకి రావడంతో ఆ పార్టీకి అది మాయని మచ్చగా మారింది. ఇప్పుడు అన్నా హజారే అండ కూడా ఆపార్టీకి కానీ, కేజ్రీవాల్‌కు కాని లేదు. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో బలంగా ఎదిగిన ఆప్.. అవే అవినీతి ఆరోపణల్లో కూరుకుపోవడం దారుణం కాక మరోటి కాదు. అవినీతి ఆరోపణలతో మొదట సోమనాథ్ భారతిని, ఆ తర్వాత సత్యేందర్ జైన్ జైలుకు వెళ్లారు. ఆ తర్వాత ఢల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్ కుడిభుజంగా ఉన్న మనీష్ సిసోడియా తీహార్ జైలులో ఉన్నారు. ప్రస్తుతం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ఈ క్రమంలో ఓ రకంగా చెప్పాలంటే బిజెపి వ్యూహం ప్రకారం పావులు కదిపిందనే చెప్పాలి.

# ఖమ్మంపై ఎటూ తేల్చుకోలేకపోతున్న పార్టీలు

ఖమ్మం: ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్, బిజెపిలు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికే బిఆర్‌ఎస్ ఆ పార్టీ నేత నామా నాగేశ్వర రావును మరోమారు తమ అభ్యర్థిగా ప్రకటించింది. అయితే అభ్యర్థుల ఎంపికలో బిజెపి, కాంగ్రెస్ ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఇక్కడి నుంచి పోటీపడిన ప్రధాన పోటీదారు రేణుకాచౌదరి రాజ్యసభకు ఎంపిక కావడంతో సమస్య కొంత తీరింది. అయినా అక్కడ కాంగ్రెస్‌కు గట్టి అభ్యర్థులు కానరావడం లేదు. బిజెపి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఎవరు వస్తారా అని బిజెపి ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో బీజేపీలో ఖమ్మం ఎంపీ టికెట్ హీట్ పెంచుతోంది. టికెట్ హామీతోనే బీఆర్‌ఎస్‌కు గుడ్‌బై చెప్పిన జలగం వెంకట్రావు కాషాయ కండువా కప్పుకున్నారు. దీంతో ఖమ్మం నుంచి జలగం వెంకట్రావు అభ్యర్థిత్వం దాదాపు ఖరారైంది. కానీ చివరి నిమిషంలో ఖమ్మం టికెట్‌ను బీజేపీ పెండిరగ్‌లో పెట్టింది. అయితే ఖమ్మం బీజేపీ టికెట్ తనదేనని జలగం వెంకట్రావు చెబుతున్నారు. ఖమ్మం టికెట్‌పై పార్టీ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఖమ్మం, వరంగల్ బీజేపీ అభ్యర్థులపై బిజెపి స్పష్ట ఇవ్వాల్సి ఉంది. వరంగల్, ఖమ్మం స్థానాలను బీజేపీ పెండిరగ్‌లో పెట్టింది. వరంగల్ బీజేపీ టికెట్ ఆరూరి రమేష్‌కు దాదాపు ఖరారైనట్టు సమాచారం. ఖమ్మం స్థానంపై తర్జన భర్జనలో కమలం పార్టీ ఉంది. మరోవైపు ఖమ్మం సిట్టింగ్ ఎంపీ, బీఆర్‌ఎస్ నేత నామా నాగేశ్వరరావు బీజేపీలో చేరతారని తాజాగా ప్రచారం జరుగుతోంది. ఇంకోవైపు ఖమ్మం టిక్కెట్ ఆశించి.. బీఆర్‌ఎస్ నేత జలగం వెంకట్రావు బీజేపీలో చేరారు. ఖమ్మం టికెట్ తనకే దక్కుతుందన్న విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఎంపీ సీటు కోసం పలువురు బీజేపీ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆ పార్టీ జాతీయ నేతలను కలిసి పోటీచేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఖమ్మం పార్లమెంట్ టికెట్ రేసులో పలువురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఖమ్మం లోక్‌సభ సీటు ఆశిస్తున్నవారిలో ఈవీ రమేష్, వాసుదేవరావు, రంగాకిరణ్, గల్లా సత్యనారాయణ ఉన్నారు. మరోవైపు దక్షిణ తెలంగాణపై కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. నల్లగొండ, ఖమ్మం పార్లమెంట్ స్థానాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాలని బీజేపీ నిర్ణయించింది. మరోవైపు నామా బీజేపీలో చేరితే.. బీఆర్‌ఎస్ తరుపున పువ్వాడ అజయ్‌ను ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపే అవకాశం ఉంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న మూడు కుటుంబాలు కూడా ఖమ్మం జిల్లాలో బలమైన రాజకీయ నేపథ్యాన్ని కలిగి ఉన్నాయి. మొత్తానికి ఖమ్మం జిల్లాలో ఈసారి లోక్‌సభ ఎన్నిక మాత్రం రాష్ట్రంలోనే హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో కాంగ్రెస్, బిజెపిల అభ్యర్థులు ఎవరన్నది ఇప్పుడు చర్చగా మారింది.

# జలమే మానవాళికి జీవనాధారం

### ప్రపంచ జల దినోత్సవం వేళ నీటి సమస్యలు

### కర్నాటక ఉదంతం మేలుకొలుపు కావాలి

బెంగళూరు : బెంగళూరులో నీటి సమస్య తీవ్రం కావడంతో మనమెంతగా దూరదృష్టి లేకుండా మనుగడ సాగిస్తున్నామో అర్థం చేసుకోవచ్చు. నీటి వనరులను ధ్వసం చేయడం, చెరువుల, కాలువను ధ్వసం చేయడం వల్ల తీరని నీటి సమస్యను ఎదుర్కొంటున్నాం. తాగడానికి నానా తంటాలు పడుతున్నాం. కర్నాటక పరిస్థితులు మనకు ఓ హెచ్చరిక కావాలి. నీరు లేనిదే సమస్త జీవ కోటికి మనుగడ లేదు. అసలు జీవ పరిణామం ప్రారంభమైందే సముద్ర గర్భంలో అనే విషయం తెలిసిందే. ఒకప్పుడు పుష్కలంగా లభించే మంచి నీటిని అభివృద్ధి పేరిట కలుషితం చేస్తున్నాం. అవసరానికి మించి వాడుతూ వాటిని వృథా చేస్తున్నాం. దీంతో సమీప భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు జరిగే రోజులు కూడా రానున్నాయనడంలో ఆశ్చర్యమేమీ లేదంటే అతిశయోక్తి కాదేమో. ఈ పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతోనే ఐక్యారాజ్య సమితి 'ప్రపంచ జల దినోత్సవం' అంటే వరల్డ్ వాటర్ డే ను నిర్వహిస్తున్నది. ప్రతియేటా మార్చి 22న దీనిని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. వరల్డ్ వాటర్ డే.. పది ఆసక్తికర విషయాలు గగమనించాలి. ప్రపంచంలో నేడు ప్రతి ముగ్గురిలో ఒకరికి శుద్ధమైన తాగునీరు దొరకడం లేదు. 2050 నాటికి భూమి మీద నివసిస్తున్న వారిలో సుమారు 5.7 బిలియన్ల అంటే 500 కోట్ల మంది సంవత్సరానికి ఒక నెల పాటు నీటి కొరత ఎదుర్కొన నున్నారని అంచనా. మంచి నీటి సరఫరా, పారిశుధ్యం సక్రమంగా ఉంటే ప్రతి యేటా 3,60,000 వేల మంది శిశువుల ప్రాణాలను కాపాడుకోవచ్చు. గ్లోబల్ వార్మింగ్‌ను పూర్వస్థాయి కంటే 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేస్తే వాతావరణ ప్రేరిత నీటి ఒత్తిడిని 50 శాతం వరకు తగ్గించవచ్చు. గత దశాబ్దంలో 90 శాతానికి పైగా విపత్తులు తీవ్ర వాతావరణ పరిస్థితుల కారణంగానే తలెత్తాయి. 2040 నాటికి ప్రపంచ వ్యాప్తంగా ఇంధన డిమాండ్ 25 శాతానికి, నీటి డిమాండ్ 50 శాతానికి పైగా పెరగనుందని అంచనా. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా అందరికీ నీరు, పారిశుధ్యం కల్పించాలని ఐరాస లక్ష్యంగా పెట్టుకుంది. 2018`2028 దశాబ్దాన్ని 'వాటర్ ఫర్ సస్టైనెబుల్ డెవలప్‌మెంట్'గా ఐరాస జనరల్ అసెంబ్లీ ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పాఠశాలలో సగానికంటే ఎక్కువ స్కూళ్లలో విద్యార్థులకు హ్యాండ్ వాషింగ్ సౌకర్యాలు లేవు. కనీసం చేతులు కడుక్కోవడానికి నీరు, సబ్బు కూడా అందుబాటులో లేని స్కూళ్లు కూడా చాలా ఉన్నాయి. అపరిశుభ్రమైన నీరు తాగి ప్రతి ఏడాది ప్రపంచ వ్యాప్తంగా 2,97,000 మంది అంటే సుమారు రోజుకు 800 మంది పిల్లలు అతిసారం బారిన పడి చనిపోతున్నారు. ఈ కారణాల చేత ప్రతి ఒక్కరూ నీటి ఆవశ్యకతను గుర్తించి వాననీటిని ఒడిసి పట్టడమే కాకుండా,నీటినిజాగ్రత్తగా వాడుకునే విధంగా వ్యవహరించాలి.

# పెరుగుతున్న విద్యుత్ వాడకం

### వేసవి డిమాండ్‌తో అధికారుల అప్రమత్తం

హైదరాబాద్ : వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. ముమ్ముందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు సృష్టించాలని చూసినా..వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. గత ఏడాది మార్చి చివర్లో 13 వేల 688 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ను అధిగమించింది. అయితే గతేడాది అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అంతకుమించి విద్యుత్ డిమాండ్ పెరిగింది. అప్పటితో పోలిస్తే కరెంటు కనెక్షన్లు కూడా పెరిగాయి. దీంతో ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ పెరుగుతోందని అధికారులు అంటున్నారు. ఇటు ఉక్కపోత కూడా ప్రారంభం కానుండడంతో కొన్ని రోజుల్లోనే కరెంటు వినియోగం 14 వేల మెగావాట్లు దాటే అవకాశం ఉందని లెక్క కడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు విద్యుత్ శాఖ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. అలాగే విద్యుత్ నష్టాలను తగ్గించడం కోసం నాణ్యత కలిగిన మీటర్ల ఏర్పాటు, అధిక సామర్థ్యం ఉన్న కండక్టర్లు మార్చడం వంటివి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఏడాదికి వెయ్యి యూనిట్లకు పైగా తలసరి విద్యుత్ వినియోగం జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధికంగా 10 శాతం వృద్ధిరేటు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

# తమిళనాట అకాల వర్షం

చెన్నై : తమిళనాడు రాష్ట్రాన్ని మరోసారి భారీ వర్షం ముంచెత్తింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో శుక్రవారం ఉదయం భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రధాన రహదారులు సైతం పూర్తిగా నీట మునగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిరది. గురువారం కూడా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. అయితే, నేడు కురిసిన భారీ వర్షానికి తూత్తుకుడి జిల్లా సహా పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి.ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడిరది. మరోవైపు తమిళనాడు, పుదుచ్చేరి, కేరళలోని కొన్ని ప్రాంతాల్లో నేడు ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరిలోని ఉత్తర ప్రాంతాల్లో మాత్రం రాబోయే రెండ్రోజుల పాటు వర్షాలు పడతాయని అంచనా వేసింది. అంతేకాకుండా, రాబోయే ఐదు రోజుల పాటు రాయలసీమ, కేరళలో వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడిరచింది

# కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఆప్‌ను నడిపేదెవరు?

### పార్టీలో ప్రధాన చర్చగా ఢిల్లీ పీఠం

న్యూఢిల్లీ: ఆప్‌ను నడిపించేదెవరు అన్న ప్రశ్న ఇప్పుడు ఉదయిస్తోంది. కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఆ పార్టీని ముందుకు తీసుకుని వెళ్లేదెవరని చర్చ సాగుతోంది. అలాగే ఢల్లీ సిఎంగా ఎవరుంటారన్నది కూడా ఆ పార్టీలో ప్రధాన సమస్యగా మారనుంది. మనీష్ సిసోడియా జైలుకు వెళ్లిన తర్వాత ఢల్లీ ప్రభుత్వంలో అతిషి కీలక నేతగా మారారు. ఓ విధంగా చెప్పాలంటే పార్టీలో ఆమె నెంబర్ టూ అయ్యారు. రాఘవ్ చద్దా గోపాల్ రాయ్, సౌరభ్ భరద్వాజ్ వంటి నేతలు ప్రస్తుతం ఆప్‌లో ముఖ్య నేతలుగా ఉన్నారు. గోపాల్ రాయ్ కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకస్తునిగా ఉన్నారు. కేజ్రీవాల్ ఢల్లీ లిక్కర్ స్కామ్ కేసులో జైలుకు వెళితే ఆప్ పరిస్థితి ఎలా ఉండబోతుందనే చర్చ ప్రస్తుతం జరుగుతోంది. కేజ్రీవాల్ అరెస్ట్‌పై న్యాయ పోరాటానికి ఆ పార్టీ సిద్ధమైంది. కోర్టు ఈ కేసులో ఎలాంటి తీర్పునిస్తుందనే తెలియాల్సి ఉంది. ముందుగా సత్యేందర్ జైన్‌ను, ఆ తర్వాత మనీష్ సిసోడియాను, ఇప్పుడు కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. సరిగ్గా లోక్‌సభ ఎన్నికల వేళ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం ద్వారా ఆ పార్టీ శ్రేణులు డీలా పడేలా చేయాలనే బీజేపీ వ్యూహం ఉందనే అనే అనుమానాలు ఉన్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి ఎన్నికల్లో ఇండియా కూటమిలో ప్రధాన భాగస్వామిగా ఉంది. ఢల్లీ, పంజాబ్, గుజరాత్, గోవా, హర్యానా, అస్సాంలోనూ పోటీ చేయాలని ఆప్ నిర్ణయించింది. కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తారనే ప్రచారం దాదాపుగా ఏడాదిగా ఉండగా.. సరిగ్గా లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న వేళ అరెస్టు చేయడం వెనుక బీజేపీ రాజకీయ కుట్ర ఉన్నదని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు. పార్టీని నడిపించేది ఎవరు అమ్ ఆద్మీ పార్టీకి కేజ్రీవాలే కన్వీనర్. ఆయనే స్టార్ క్యాంపెయినర్. ఆయన అరెస్టు పార్టీకి పెద్ద దెబ్బ. కేజ్రీవాల్ అరెస్టుతో ఆయన స్థానంలో ఆయన భార్య సునీత పార్టీ పగ్గాలు అందుకుంటారనే ప్రచారం ఉంది. పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఢల్లీ మంత్రి ఆతిశీ పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

# దేశసేవకే నా జీవితం అంకితం

### కోర్టుకు వెళుతూ కేజ్రీవాల్ వ్యాఖ్య

న్యూఢిల్లీ: ఈ దేశానికి సేవ చేసేందుకు నా జీవితం అంకితం చేశానని తన అరెస్టుపై కేజ్రీవాల్ తొలిసారిగా స్పందించారు. జైల్లో ఉన్నా బయట ఉన్నా అది కొనసాగిస్తానని కోర్టు హాలుకు వెళ్తూ ఆయన మీడియాతో అన్నారు. తనపై మోపిన నిందను తొలగిస్తానని అన్నారు. సీఎం అరెస్టుతో దిల్లీ రాజకీయం వేడెక్కింది. ఈ కేసులో ఆయనకు రిమాండ్ విధించినా జైలు నుంచే పాలన కొనసాగిస్తారని ఇప్పటికే ఆప్ నేతలు వెల్లడిరచారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేజ్రీవాల్‌పై దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

## కవికి కులముండదు...

కవి కి కులముండదు
మతముండదు
ఎందుకంటే
తనది కవికులం తప్ప
ఏ కులమెరుగడుగనుక.

కవికి ఏ ప్రాంతముండదు
తారతమ్యం ఉండవు
దోపిడీకి గురవనంతవరకు.
కానీ
కవికి గొప్ప మనస్తత్వం ఉంటుంది.
కల్మషం లేని నిష్కలమైన
పసిపాప నవ్వు మాదిరిగా
విరబూస్తూ వికసిస్తూ ఉంటుంది.


పావురం నింగిలో
స్వేచ్ఛగా విహరించినట్టుగా
మదిలో ఆలోచనల
అక్షర ప్రతిభింబమై స్వేచ్ఛ తో
చైతన్యం కు ఊపిరి పోస్తాయి.

దేవేందర్,
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
లింగంపల్లి, వేములవాడ రూరల్,
రాజన్న సిరిసిల్ల జిల్లా

(ఆధ్యాత్మిక చింతన )

# సత్యం, ధర్మం నిత్యం మనకు అండ

సత్యం,ధర్మాలను మనం ఆచరిస్తే అవి మనలను కాపాడుతాయి. అందుకే ఈ రెంటినీ విడవకుండా జీవనం సాగించాలి. మహాభారతంలోని ఉద్యోగ పర్వంలో సత్యం, ధర్మం తెలిసి కూడా ఆచరణలో పెట్టలేని కౌరవులకు మళ్లి ఒకసారి గుర్తు చేయడానికే కూర్చబడినట్టు పండితులు చెబుతారు. కృష్ణపరమాత్మ కౌరవ పాండవుల మధ్య సంధి చేయ కౌరవ సభకు వచ్చి యుద్ధం నివారింపబడాలని చెబుతూ పాండవులు అయిదుగురికి ఐదు ఊర్లు ఇచ్చినా సంతృప్తిపడ తారని కౌరవులకు నచ్చజెప్ప ప్రయత్నించాడు. అయినా కౌరవులు పరమాత్మని వచనాలు పెడచెవిన బెట్టడమేగాక కృష్ణ భగవాణున్ని సామాన్యునిగా భావించి బంధించ ప్రయత్నించారు. అసత్యపరులు అహంకారులు తనను తెలుసుకోలేని అజ్ఞానులని భావించిన భగవానుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శించి తనెవరో తెలియజేసాడు. ప్రస్తుత కాలంలో విజ్ఞానపరంగా మనం ఎంతో అభివృద్ధిని సాధించాం. సాధిస్తున్నాం కూడా! కానీ సత్యం, న్యాయం, ధర్మం వంటి వాటిపై శ్రద్ధ చూపడం లేదనేది ముమ్మాటికి నిజం. సత్య ధర్మాలపై అశ్రద్ధ కారణంగానే మనం ప్రకృతి వైపరీత్యా లకు గురవుతున్నాం. ప్రాణాలను పణంగా పెట్టుకుంటున్నాం. ఇకనైనా మనం మేలుకొని సత్యంతో కూడిన ఆలోచనలు, ఆచర ణలు ఆచరించ ప్రయత్నిద్దాం. సత్యంలోనే భగవంతుడున్నాడని నమ్మడంతో పాటు ఆచరణలోకి తేవాలి.



# నీటిని పొదుపుగా వాడాలి

## • బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్




**అల్వాల్, మార్చి 22 (నినాదం న్యూస్):** నీటి యొక్క ప్రాముఖ్యత నీరు వృధా కాకుండా చూడడం నీటి సంరక్షణ అందరి బాధ్యత అని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా గోకో సైకిల్ క్లబ్, సామాజిక సేవకులు, యోగా శిక్షకులు భోగ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో అల్వాల్ పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జల సంరక్షణ పై చేపట్టిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి యొక్క ప్రాముఖ్యత నీరు వృధా కాకుండా చూడడం నీటి సంరక్షణ బాధ్యత ప్రజలపై ఉందని ఆయన తెలిపారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీరును వృధా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని పై ఉన్నదని పేర్కొన్నారు. నీటిని వృధా కాకుండా చూసుకోవాలని నీటి సరఫరా వ్యవస్థలో లీకేజీలు లేకుండా చూసుకోవడం, నీటిని కాలుష్యం బారిన పడకుండా కాపాడుకొనడం, విరివిగా చెట్లను నాటడం భూగర్భ జలాలను పెరుగుదలకు ఉపయోగపడతాయని ఆయన వివరించారు. అనంతరం గోకో సైకిల్ క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. సైకిల్ ప్రయాణం వలన కాలుష్యం నుండి మనకు మనము ఆరోగ్యం సంరక్షించుకుందామని, పెట్రోల్ ఆదా అవుతుందని, సాధ్యమైనంత వరకు సైకిల్ ని వాడుదామని గోకో సైకిల్ క్లబ్ నిర్వాహకులు భోగ విష్ణు మూర్తి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చింతల మాణిక్య రెడ్డి, మల్లికార్జున గౌడ్, దండుగుల వెంకటేష్, అజయ్ రెడ్డి, గోపి, మల్లికార్జున యాదవ్, మల్లికార్జున్ వర్మ, అజిత్ సాయి, మోయి సుజాత, పద్మిని, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలి



**అల్వాల్, మార్చి 22 (నినాదం న్యూస్):** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశానికి కార్యకర్తలు అందరూ హాజరే విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి చెప్పారు. శుక్రవారం అల్వాల్ లోని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాత నివాసంలో ఆయన అధ్యక్షతన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మల్కాజిగిరిలోని లక్ష్మీ సాయి గార్డెన్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం జరుగుతుందని, అల్వాల్ సర్కిల్ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరు కావాలని తెలిపారు. బూతు లెవెల్‌గా పార్టీని పటిష్టం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిఎల్ యాదగిరి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, రాజా సింహారెడ్డి, చిట్టిబాబు, లక్ష్మి కాంత్ రెడ్డి, కృష్ణ గౌడ్, భాస్కర్, శ్రీనివాస్ గౌడ్, నాగేశ్వరరావు, సూర్య కిరణ్, బలవంత రెడ్డి, శివ కుమార్, కృష్ణారెడ్డి, అశోక్ కుమార్, ఉదయ్, దేవేందర్, శేఖర్, మధు, వెంకటేష్, దేవేందర్, శశాంక్ రెడ్డి, సంతోష్ సాగర్, శకుంతల నాయుడు, బబి త, గాయత్రి లక్ష్మి, కామేశ్వరి, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ నీలా గోపాల్ రెడ్డిని కలిసిన రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి





**కుత్బుల్లాపూర్, మార్చి 22 (నినాదం న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని మల్కాజిగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని కుటుంబ సభ్యులతో కలిసి మేయర్ నివాసంలో మర్యాద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాగిడి రజిని మేయర్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేయర్ కులను నీలా గోపాల్ రెడ్డి రజిని శాలువాతో సత్కరించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె, సోదరి దంపతులు, మహిళా అధ్యక్షురాలు సబిత జలంధర్ రెడ్డి,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

# నీటిని ఆదా చేసి భూగర్భ జలాలు పెంచాలి

## • ప్రధానోపాధ్యాయుడు సోమిరెడ్డి




**భీమదేవరపల్లి మార్చి 22 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారంలో మార్చి 22 ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నీటి సంరక్షణ ర్యాలీని పాఠశాల విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస సంస్థ ప్రతినిధి వై బాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నీటి సమస్య పరిష్కారానికి సంఘీభావంగా ర్యాలీ నిర్వహించి నీటి సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకుని భావితరాలకు నీటిని ఆదా చేయడమే వారికి మన ఇచ్చే కానుకని గుర్తు చేశారు. ప్రతి ఇంటిలో విధిగా ఇంకుడు గుంత ను నిర్మించుకొని వర్షపు నీటిని వాటిలో ఇంకెలా చేసి భూగర్భ జలాలను పెంచి జల సంరక్షణ గావించాలని విద్యార్థులకు తెలిపారు.


# స్వయం ఉపాధితో యువత రాణించాలి



**మహేశ్వరం, మార్చి 22 ( నినాదం న్యూస్):** ఉద్యోగుల కోసం నిరీక్షించకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ మహేష్ అన్నారు, హైదరాబాద్ జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం సైదాబాద్ చంపాపేట్ డివిజన్ పరిధిలోని ప్రెస్ కాలనీ సామా నర్సింహారెడ్డి గార్డెన్ ఎదురుగా ప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు స్పిన్ యూని సెక్స్ సలోన్ ను మేనేజింగ్ డైరెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు, అనంతరం నిర్వాహకులు నవీన్ కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి డైరెక్టర్ కు శాలువాతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ...నాణ్యమైన అన్ని రకాల ఫాస్టెస్ట్ గ్రోయింగ్ సలోన్ చైన్ ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక ప్రజలకు అందించాలన్నారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటించాలన్నారు. అభివృద్ధి చేందలంటే మారుతున్న కాలానుగుణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదారులకు మంచి సేవలు అందించినప్పుడే వినియగదారుల ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, నవీన్, పవన్, విష్ణు, పింటూ, మిథున్ నాగరాజు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ బి పాస్ విధానం ద్వారా నిర్మాణ పనులకు అనుమతులు మంజూరు

## • అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్



**ఖమ్మం, మార్చి 22, ( నినాదం న్యూస్):** టిఎస్ బిపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్ణీత సమయంలోగా ఆమోదించడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం (13) దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ లు మయాంక్ సింగ్, యువరాజ్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జెడ్పి సిఇఓ వినోద్, డిటిసిపిఓ ప్రసాద్, టిపిఓ వికాస్, రెవిన్యూ, ఇర్రిగేషన్, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల వస్త్రాలంకరణ వేడుకకు.. హాజరుకావాలని మేయర్‌కు ఆహ్వానం

**కుత్బుల్లాపూర్ మార్చి 22 (నినాదం న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగరాజ్ యాదవ్ తో మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తలారి సాయి ముదిరాజ్. ఈ సందర్భంగా వారి కుమార్తె,కుమారుడి నూతన వస్త్రాలంకరణ మహెూత్సవం వేడుకకు మేయర్ దంపతులు ముఖ్య అతిధులుగా హాజరు కావాలనీ ఆహ్వానించారు.



## పలు శుభకార్యాలలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్, మార్చి 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పలు ప్రాంతాలలో జరిగిన వివాహ ఇతర శుభకార్యాలలో పాల్గొని శుభాశీస్సులు శుభాకాంక్షలు అందజేశారు. అందులో భాగంగా శ్రీరామ్ నగర్ వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు గుంటి సుజాత కుమార్తె సింధుజ మహేష్ ల వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబు, సింగారం మల్లేష్, నాగేష్ తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**గాజులరామారం డివిజన్**

శ్రీరామ్ నగర్ వాస్తవ్యులు మహేష్ జన్మదిన వేడుకల సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబ్, సింగారం మల్లేష్, నాగేష్, పార్వతి, వెంకటేష్, లక్ష్మణ్ గౌడ్, రమణ తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**మల్కాజ్గిరి పరిధిలో**

భవాని నగర్ సాయిబాబా మందిరంలో పలనికి వెళ్తున్న స్వామీలను కలిసిన గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## హల్ది ఫంక్షన్‌కు హాజరై నూతన వధువును ఆశీర్వదించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి దంపతులు



**కుత్బుల్లాపూర్, మార్చి 22 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ శ్రీరామ్ నగర్ బి లో రాజు ,సుజాత కూతురు వధువు సింధుజ హల్దీ ఫంక్షన్ కు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి దంపతులు హాజరై నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## వైరా ఎమ్మెల్యేను కలిసిన ఎస్సీ సెల్ అధ్యక్షులు టోనీ



**కారేపల్లి, మార్చి 22 (నినాదం న్యూస్):** వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ను శుక్రవారం కారేపల్లి మండల ఎస్సీసెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) కలిశారు. హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్‌లో గృహప్రవేశం చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యేకు వివరించారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవు

### • 13 ద్విచక్ర వాహనాలపై కేసులు నమోదు చేసిన ట్రాఫిక్ ఏసీపీ



**ఖమ్మం, మార్చి22, ( నినాదం న్యూస్):** నంబర్ ప్లేట్ లేకుండా ఉన్న లెటర్స్ ను తొలగించి నగరంలో చక్కర్లు కొడుతున్న 13 ద్విచక్ర వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలో నిబంధనలు అతిక్రమించి రోడ్లపై నడుపుతున్న వాహనాలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. తనిఖీలో భాగంగా ఈరోజు పలు కూడళ్ళలో నెంబరు లేకుండా తిరుగుతున్న ద్విచక్ర వాహనాలను గుర్తించి, కేసులు నమోదు చేసేందుకు ఖమ్మం వన్ టౌన్ , టూ టౌన్ ,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న వారు చలనాల నుండి తప్పించుకోవడంతో పాటు ట్రాఫిక్ పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు రిజిస్ట్రేషన్ నంబర్ లోని టీఎస్, ఏపీ అక్షరాలతో పాటు చివరి రెండు నంబర్లు కనిపించకుండా స్టిక్కర్స్, ప్లాస్టర్స్,మాస్క్ లు వేస్తున్నారని తెలిపారు. కొన్ని వాహనాలకు ముందు నంబర్ ప్లేట్ కరెక్ట్ గా ఉన్నప్పటికీ వెనుక నంబర్ ప్లేట్ మాత్రం బెండ్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి రాంగ్ నెంబర్ ప్లేట్లతో రోడ్లపై ఇష్టమొచ్చినటుగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని పెర్కొన్నారు. నంబర్ లేని బైక్స్ పై చైన్ స్నాచర్లు నేరాలు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. నంబర్ ప్లేట్ లేని వికృతమైన నంబర్ ప్లేట్‌లను కలిగిన వాహనాలపై 420/511 మరియు ఎంవీ చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ తెలిపారు.

# మోడీ ప్రభుత్వాన్ని తక్షణమే గద్దె దింపాలి



**ఇల్లందు,మార్చి22(నినాదం న్యూస్):** మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న నియంత పాలనను తక్షణమే గద్దె దింపాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఈసం నరసింహరావు శుక్రవారం ప్రకటనలో ఆరోపించారు. బిజేపి అధికారం అడ్డుపెట్టుకొని ఈడి,సిబిఐ సంస్థలను అధికారానికి వాడుకుంటున్నారని ఆరోపించారు.నీతిగా ప్రభుత్వాలను కొనసాగిస్తున్న రాష్ట్రాల ముఖ్య మంత్రులపై దాడులు కొనసాగిస్తున్నారని తక్షణమే దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ప్రజల మద్దతు పొందలేక కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ ముఖ్యమంత్రులను ఆర్థిక లావాదేవీల కేసుల్లో ఇరికించి వారిని ప్రజల దృష్టిలో అవినీతిపరులని ముద్ర వేసే కుట్రలు చేస్తుందన్నారు.అందులో భాగంగానే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ క్రేజీవాల్ ను అరెస్టు చేయడం జరిగిందని ఇది పూర్తిగా అప్రజాస్వామికం అన్నారు.గతంలో సైతం జార?ండ్ ముఖ్యమంత్రి శిబు సొరేన్ ను కూడా అరెస్టు చేసి బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు.అవినీతిపరులపై దాడులు చేస్తున్న ఈడి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా చేసినటువంటి ఆర్థిక,ప్రభుత్వ భూముల దోపిడీ,ప్రాజెక్ట్ ,దుర్మార్గాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీసిన విఆర్ఎస్ పై ఈడి ఎందుకు ప్రయోగించలేదన్నారు.ప్రాంతీయ పార్టీలపై దాడులను ప్రజలు గమనిస్తున్నారని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.

# పాలన మరిచి.. రాచరికం

- అధికార బలంతో యథేచ్ఛగా ఇసుక మాఫియా..
- అధికారులు పట్టించుకోవడం లేదంటూ మండిపాటు..
- బిజెపి జిల్లా మహిళ మోర్చ అధ్యక్షులు నాగమణి..



**ఇల్లందు,మార్చి22(నినాదం న్యూస్):** ప్రజా పాలన మరిచి..రాచరికం మొదలైందని,ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజాధనాన్ని దోచుకుంటుందని బిజెపి జిల్లా మహిళ మోర్చ అధ్యక్షులు గుండెబోయిన నాగమణి మండిపడ్డారు.శుక్రవారం మండల పరిధిలోని గార్లలో అధికార పార్టీకి చెందిన నాయకులు అవలంబిస్తున్న తీరును ఖండిస్తూ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజుల్లోనే ఇసుక మాఫియా చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం లేదని మండిపడ్డారు.గార్ల మండలంలోని పెద్ద చెరువులో నీటిని అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు.రానున్న ఏప్రిల్,మే,జూన్ నెలల్లో చెరువు ఎండిపోయి పశువులకు త్రాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు.అదేవిధంగా సీతంపేట గ్రామ పంచాయతీ అంకన్నగూడెంలో గత 20 రోజుల క్రితం ఇద్దరి పసి పిల్లలను విషం ఇచ్చి దారుణంగా చంపి పారిపోయిన కసాయి తల్లిదండ్రులను పట్టుకోవడంలో పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు.కాంగ్రెస్ అధికారం చేపట్టిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో కరెంటు కోతలు పెరిగాయని కరెంట్ కోతలు లేకుండా చూడాలని అధికారులను హెచ్చరించారు.వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో నీటి ఎద్దడిని లేకుండా చూడాలని అధికారులను కోరారు.

## వీరభద్రస్వామి హుండీ ఆదాయం రూ.9లక్షల 54వేలు



**భీమదేవరపల్లి, మార్చి22 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లోని ప్రముఖ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం హుండీ లు విప్పగా నోట్లు 8,88,835/-మరియు నాణెములు 65,270/- మొత్తము రూపాయలు 9,54,105/- ఆదాయము వచ్చినవి. బంగారం వెండి వస్తువులు ఏమీ రాలేదు. 9 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు ఆలయ ఈవో పి. కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఇన్స్పెక్టర్ డి అనిల్ కుమార్, కొత్తకొండ గ్రామ ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ సిద్ధమల కృష్ణ మాజీ చైర్మన్ పిడిశెట్టి కనకయ్య , సిద్ధమల్ల వెంకటేష్, కొంగొండ సమ్మయ్య, కొక్కరకొండ రాజు, జోడు ముంతల రమేష్, బుర్ర రంజిత్ గౌడ్ మరియు శ్రీ సరస్వతి సేవా సమితి కొత్తకొండ సభ్యులు మరియు గోమాత సేవా సమితి హుస్నాబాద్ సభ్యులు ఆలయ అర్చకులు సిబ్బంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.


# ధర్మారంలో "ఓట్ ఫర్ షూర్ " కార్యక్రమం




**ధర్మారం, మార్చి 22 (నినాదం న్యూస్):** ధర్మారం పట్టణంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ఓట్ ఫర్ షూర్ "కార్యక్రమం విద్యార్థులను భాగస్వామ్యులు చేస్తూ తాసిల్దార్ అంబటి రజిత ధర్మారం ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. రానున్న లోక్సభ సాధారణ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ఓటు విలువ తెలపాలని ఈ సందర్భంగా ఎమ్మార్వో అన్నారు అనంతరం విద్యార్థిని విద్యార్థులతో కలిసి ప్రజల అవగాహన నిమిత్తం ర్యాలీ పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజిత ఎస్సై సత్యనారాయణ మరియు వారి సిబ్బంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్



**పాలేరు మార్చి 22(నినాదం న్యూస్)**
కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఈశ్వరమాదారం, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, రాజుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పెరికసింగారం మండల ప్రాథమిక పాఠశాల, జుజ్జులరావుపేట మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలకు పాఠశాలను చూడగానే, ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి , తహసీల్దార్ సురేష్, మండల విద్యాధికారి, అధికారులు తదితరులు ఉన్నారు.

# చెక్‌పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**పాలేరు మార్చి 22(నినాదం న్యూస్)**
లోక్ సభ సాధారణ ఎన్నికల సందర్భంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం కలెక్టర్ తనిఖీ చేశారు. చెక్ పోస్టు ఏర్పాట్లు, వాహనాల తనిఖీ రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్ లో ఏ వాహనం, నెంబరు, సమయం నమోదు చేయాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి , తహసీల్దార్ సురేష్, తదితరులు ఉన్నారు.

# ఐక్యంగా అభివృద్ధి బాటలో కారేపల్లి సొసైటీ

- రైతుకు అందుబాటులో సేవలు
- సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు



**కారేపల్లి,మార్చి 22 (నినాదం న్యూస్):** కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం ఐక్యంగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సంఘం మహాజన సభ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన సొసైటీ అవరణంలో జరిగింది. సొసైటీ పాలకవర్గం ఐక్యంగా రైతుకు సేవలందించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదేశాలతో జరిగిన ఈ మహాసభలో చైర్మన్ దుగ్గినేని మాట్లాడుతూ.. గడిచిన నాగేండ్లలో సంఘం పరపతి, పరపతేతర వ్యాపారాల్లో వృద్ధి సాధించిందన్నారు. గతేడాది 35.81 లక్షలు లాభాలు గడిరచిందన్నారు. 2020 ఫిబ్రవరి లో అధికారం చేపట్టిన పాలకవర్గం సంఘంలో సభ్యులను 5698 రూ.176.62 లక్షల వాటాధనం నుంచి 6493 మందితో రూ. 196.80 లక్షలకు పెంచుకోవటం జరిగిందన్నారు. ప్రస్తుతం రుణాలు తీసుకున్న రైతులు 3914 మంది ఉన్నారన్నారు. 2020లో రైతులకు రూ.1701.57 లక్షల ఇవ్వగా 2024 వరకు రూ. 1908.27 లక్షలకు పెంచామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచి రైతు సేవకు అంకితమవుతున్నామన్నారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి రుణాలను రెన్యూవల్ చేసుకోవటం ద్వారా వడ్డీ రాయితీ, రుణమాఫీ అర్హత పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోషయ్య, బానోత్ హిరాలాల్ నాయక్, దేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీనివాస్, కార్యదర్శి బొల్లు హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# బంజేరుపల్లి తండాలో ఉచిత వైద్య శిబిరం





**ధర్మారం మార్చి 22 (నినాదం న్యూస్):** నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో బంజేరుపల్లి తండా( బి) లో ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహించారు. తండా బి గ్రామంలో డెంగీ జ్వరం వచ్చిన సందర్భంగా జిల్లా మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజమౌళి సూచనల మేరకు డెంగీ జ్వరం వచ్చిన ఇంట్లో మరియు చుట్టు ప్రక్కల 52ఇళ్లలో పైరిత్రమ్ స్ప్రే చేసి, దోమ ఆవాసలైన ఇళ్లలో ఉన్నటువంటి నీటినిల్వలను తొలగించి, కాలి సీసాలను, కొబ్బరి చిప్పలను, టైర్లు, ట్యూబులు తొలగించి ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనిదోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని డాక్టర్ గౌతమ్ ఆరోగ్య విద్య భోధించి, 82మందికి బీపి, షుగర్ క్యాన్సర్, జ్వరాపిడితులకు పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగినది. మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడరాం లో కుష్ఠ వ్యాధి డాక్టర్ జయప్రకాశ్ గారు 21 మందికి వైద్య పరీక్షలు చేసి కుష్ఠ వ్యాధి లక్షణాలు గల వారికి మందులు ఇచ్చారు. మరియు చర్మంపై ఏ రకమైన మచ్చలు వున్నా దగ్గలోని ఆరోగ్యకార్యకర్తకు గాని, ఆరోగ్యకేంద్రంలోని డాక్టర్ ని గాని సంప్రదించవలెనని, కుష్ఠ వ్యాధి చికిత్స, మందులు అన్ని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రములలో ఉచితముగా లభించునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ విజయలలిత, హెల్త్ సూపెర్వైజర్ జయ, జీవరాని, మలేరియా నోడల్ పర్సన్ హెల్త్ అసిసస్టెంట్ దామోదర్, ఏ ఎన్ ఎమ్ స్వరూప ఆశా కార్యకర్తలు మరియు జీపి స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి మరియు జీపి శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

**విద్యార్థిని విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు..**
మండల లోని సాయి మణికంఠ ప్రైవేటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుష్మిత ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై మరియు నీటి పొదుపు వాడుకునే విధానం పై అవగాహన కల్పించారు ఆదివారం రోజు ప్రపంచ క్షేవ్యాధి దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు అలాగే క్షయ వ్యాధి రావడానికి గల కారణాలను, చేవ్యాధి బ్యాక్టీరియా మానవ శరీరంలోకి ఎలా ప్రవేశిస్తుందో విద్యార్థులకు వివరించారు విద్యార్థులను వారి పరిసరాలు ఏ విధంగా ఉంచుకోవాలి పక్క వీధులను కూడా ఏ విధంగా ఉంచాలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక విద్యార్థిని బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమాలలో డాక్టర్ సుస్మిత తో పాటు పి హెచ్ ఎన్ విజయ లలిత సూపర్వైజర్ జయ మలేరియా నోడల్ పర్సన్ హెల్త్ అసిస్టెంట్ దామోదర్ రెడ్డి, ఏఎన్ఎం జ్యోతి సాయి మణికంఠ కరస్పాండెంట్ జైన రమాదేవి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్, కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# కారులో తరలిస్తున్న రూ.10 లక్షలు సీజ్

**మహేశ్వరం, మార్చి 22 (నినాదం న్యూస్):** ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలీసులు జరుపుతున్న తనిఖీల్లో నోట్ల కట్టలు దొరుకుతున్నాయి. ఓ ఏపీ 11 ఏ ఆర్ 1 6 8 6 గల వాహనంలో తరలిస్తున్న కారు డిక్కి భాగంలో రూ.10 లక్షలను షాఇనాయత్ గంజ్ పోలీసులు సీజ్ చేయగా శుక్రవారం మలక్ పేట్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ముసరంబాగ్ ఆఫీసర్ కాలనీ పార్క్ ఎస్బిఐ వద్ద తనిఖీలు చేపట్టగా పోలీసులు రూ.10 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఓ కారులో రూ.10 లక్షల నగదు గుర్తించారు. పోలీసులు రూ.10 లక్షలకు సంబంధించిన ఇంజాపూర్ కు చెందిన అశోక్ కుమారుడు బొక్క సాయి చరణ్ (33) వృత్తి రియల్ ఎస్టేట్ పత్రాలను సమర్పించిన కారణంగా రూ. 10 లక్షలు సీజ్ చేసి రిటర్నింగ్ ఆఫీసర్ ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు అప్పగించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఏఎస్ఐలు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**పాలేరు మార్చి 22(నినాదం న్యూస్):** కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలోని పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. షుగర్, బి పి. వ్యాధిగ్రస్థులకు ప్రతి నెలా మందులు ఇవ్వాలన్నారు. పాము, కుక్క కాట్లకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఇడిడి చార్ట్ ప్రదర్శించాలన్నారు. గర్భిణులకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి , తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ దర్శన్ స్కూల్ వార్షికోత్సవం



**అల్వాల్, మార్చి 22 (నినాదం న్యూస్):** సర్కిల్లోని వేణుగోపాల్ నగర్ అల్వాల్ డివిజన్ శ్రీ దర్పన్ స్కూల్ ఎనిమిదవ వార్షికోత్సవములకు హాజరై ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి విజయశాంతి ప్రిన్సిపల్ సునీత రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలి బాలికల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు బాసటక నిలవాలని బలవంతపు విద్యను ప్రోత్సహించకూడదని వారికి సరి అయిన అవగాహన కల్పించాలని యాజమాన్యం కోరారు పిల్లలు చేసిన డ్యాన్సులు ప్రేక్షకులను సంతోషపరిచారు ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి మల్లేష్ గౌడ్ కాలనీ ప్రెసిడెంట్ సాహూ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారి పల్లకి



**మహేశ్వరం, మార్చి 22 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ అనంతరం గురువారం రాత్రి స్వామి వారిని సీతారామాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో భజనలతో గ్రామోత్సవం నిర్వహించారు.. ఎంపీటీసీ బొప్పిడి గోపాల్, మాజీ సర్పంచ్ విఠలయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, మాజీ ఎంపిటిసి రంగయ్య, నాయకులు బాలకృష్ణ, లింగం, రమేష్ యాదవ్, రాజు పవన్ కుమార్, రవికుమార్, రమేష్, సాయికుమార్, భజన మండలి సభ్యులు బొప్పిడి సత్తయ్య, నరసింహ, చెన్నయ్య, దైవజనం గౌడ్, రాములు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు ధాన్యానికి గిట్టుబాటు ధర చెల్లించడం లేదు

- రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ, మార్చి 22 (నినాదం న్యూస్)**
రైస్ మిల్లలు సిండికేట్‌గా మారి రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర చెల్లించడం లేదని సిపిఐ అనుబంధ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు వాపోయారు. శుక్రవారం బంటు వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడుతూరైస్ మిల్లులో రైతులు ధాన్యం అమ్మాలంటే రైతులు అనేక ఇబ్బందులకు గురి కావలసిన పరిస్థితి నెలకొందన్నారు. రైతులు ధాన్యం అమ్మ పోతే అడివి కొనబోతే కొరివి అన్న చందనముగా తయారైందరన్నారు. 10 కిలోల వరి విత్తనాలు రూ.1100 నుంచి 1200 రూపాయల వరకు చెల్లించి కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రైతులు.పండించిన వరి ధాన్యం అమ్మబోతే క్వింటాలకు తక్కువగా రూ. 2000, అధికంగా రూ. 2,400 వరకు అమ్మవలసి వస్తుందన్నారు. వ్యవసాయ, పౌర సరఫరా శాఖల అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని వారి పర్యవేక్షణ కరువైందన్నారు. ఈ సీజన్ లో వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటక పోయాయని, అతి కష్టంగా బావులు బోర్ల కింద పండించిన వరి ధాన్యం అమ్మే విషయంలో అనేక అవస్థలు పడుతున్నారని వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తేమ, తాలు, సాకుతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారని, దీంతో రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో మిల్లర్లు అడిగిన ధరలకే ధాన్యము అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు.వారం రోజుల క్రితం మహేంద్ర సెంట్లు 2400 కావేరి సీట్లు 2750 ఇదే మిల్లర్లు కొనుగోలు చేసినారు ఇవాళ ధాన్యం అన్ని ప్రాంతాల నుంచి ఒకేసారి రావడంతో సిండికేటుక ఏర్పడి కొన్ని మిల్లులు ఒకరోజు, మరుసటి రోజు మరొ కొన్ని మిల్లులు యాజమాన్యాలు మాట్లాడుకుని తమ ఇష్టానుసారంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలని కోరారు. వారి వెంట రైతులు సైదులు, బాలు, వెంకన్న, మధుబాబు, గోనియా నాయక్, రమేష్, కొండలు, తదితరులు ఉన్నారు.

## తాగునీటిపై సమీక్ష



**పలిమెల, మార్చి 23 (నినాదం న్యూస్)**
శుక్రవారం పలిమెల మండల పరిషత్ ఆఫీసు నందు మండల ప్రత్యేక అధికారి ఎం. విజయ్ భాస్కర్ అధ్యక్షతన సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా డ్రింకింగ్ వాటర్ సప్లై పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షలో వేసేవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్‌లో మంజూరైన పనులను మరియు గ్రామపంచాయతీ నిధులనుండి అడ్మిట్ స్టేటస్ సాంక్షన్ పొందిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎం శ్రీనివాస్ ఎంపీ ఓ ప్రకాష్ రెడ్డి ఏపీఓ సునీత పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కోదాడ, మార్చి 22 (నినాదం న్యూస్)**
కోదాడ మండల పరిధిలోని దొరకుంటా ఇండస్ట్రియల్ ఏరియా, తమ్మర గ్రామాలకు నేడు శనివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూరల్ ఏఈ ఆర్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏరియా ఫీడర్లలో మరమత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయా గ్రామాల వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## జలం ప్రాణకోటికి జీవనాధారం



**నూతనకల్, మార్చి 22 (నినాదం న్యూస్)**
జలం జీవకోటికి ప్రాణఆధారమని ప్రతి నీటిబొట్టు ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమం శుక్రవారం మండల పరిషత్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండ్లలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని ప్రతి నీటి బొట్టు రక్షించుకోవాలని నీటిని పొదుపుగా వాడుకొని నీటి సమస్య రాకుండా భూగర్భ జలాలు పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీరాములు, హెల్త్ డిపార్ట్మెంట్, పంచాయతీ కార్యదర్శులు,టిఏ,ఎఫ్ఎ, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణ తాగునీటి సరఫరా బాధ్యత కాంగ్రెస్‌దే..

- బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 22 (నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లాలో రోడ్ల విస్తరణ పనులు తాగునీటి సమస్య ప్రజలకు నిరంతర విద్యుత్ అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ లు అన్నారు శుక్రవారం వనపర్తి పట్టణ అభివృద్ధిపై లక్ష్మి కృష్ణ గార్డెన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ వనపర్తి పట్టణ అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీకి లేదని టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన రోడ్ల విస్తరణ పనులు తప్ప కాంగ్రెస్ గెలిచిన మూడు నెలల కాలంలో ఒక తట్ట మట్టి కూడా ఎత్తలేదని తీవ్రంగా విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న డా. చిన్నారెడ్డి వనపర్తి రోడ్ల విస్తరణ తీర్మానం జరిగినప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నారని ఆనాటి 210 జీవో ప్రకారం రోడ్ల విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు పునరావాసం నష్టపరిహారం చెల్లించాలని, రోడ్ల విస్తరణపై ఆర్ అండ్ బిఈఈ దానయ్యను సంప్రదించగా ఎలాంటి బడ్జెట్ అలోకేషన్ చేయలేదని తామేమి చేయలేమని చెప్పాడని, ఆయన పేర్కొన్నారు కనీసం పట్టణంలో మూడు రోజులకు ఒకసారి కూడా తాగునీరు రావడంలేదని రానున్న ఎండాకాలం దుష్ట మంచినీటి సరఫరాపై తగిన ప్రణాళికల రూపొందించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా మున్సిపల్ అధికారులు చూడాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రోజు ఎన్ని గంటల కరెంటు కోతలు విధిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని ఇచ్చే కరెంటు కూడా నాణ్యమైన కరెంటు లేక పోవడం వల్ల రైతుల మోటార్లు కాలిపోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు.వనపర్తి పట్టణ అభివృద్ధి పై దృష్టి సారించాల్సిన మున్సిపల్ పాలకవర్గం, ఎమ్మెల్యే మెగా రెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జి. చిన్నారెడ్డి మున్సిపల్ చైర్మన్ లక్ష్యంగా పాలన గాలికొదిలేసి పాలకవర్గాన్ని గోవా కేరళకు శిబిరాలకు తరలిస్తూ వనపర్తి పట్టణ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ పై ఉన్న ధ్యాస పట్టణ ప్రజలపై లేదని వారు ఈ సందర్భంగా విమర్శించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేసే గుణాన్ని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలి

- నేషనల్ హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపకులు మంగళపల్లి హుస్సేన్
- పేషంట్లకు పారిశుద్ధ కార్మికులకు అరటి పండ్లు, మజ్జిగ, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ
- నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో దాత అర్. రాకేష్‌కు సన్మానం



**తొర్రూరు, మార్చి 22 (నినాదం న్యూస్)**
ప్రతి ఒక్కరూ అవసరార్థులను ఆదుకునే సేవా గుణాన్ని అలవర్చుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ అన్నారు. శుక్రవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హ్యూమన్ రైట్స్ కమిటీ మెంబర్ దాత ఆర్. రాకేష్ సహకారంతో తొర్రూరు డివిజన్ కమిటీ సభ్యులు, వైద్యులతో కలిసి పేషెంట్లకు పారిశుద్ధ కార్మికులకు బ్రెడ్ ప్యాకెట్లు, మజ్జిగ, అరటి పండ్లు పంపిణీ చేశారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్ మాట్లాడుతూ కరోనా సమయంలో వైద్య బృందం, పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకొని అవసరార్థులను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్, పల్లెర్ల రమేష్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా నాయకులు నర్కుటి రామారాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య, సోషల్ సర్వీస్ గార వీరస్వామి, డివిజన్ కమిటీ మెంబర్ నాగేష్, డివిజన్ కమిటీ సభ్యులు నరేష్, మంగళపల్లి యాకయ్య, మహిళా మండలి సభ్యులు ఆశా వర్కర్లు ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో నారాయణ



**పరకాల, మార్చి 22 (నినాదం న్యూస్)**
నడికూడ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం పరకాల రెవిన్యూ డివిజనల్ అధికారి డా. కె. నారాయణ సందర్శించారు. పోలింగ్ స్టేషన్ లోని మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. మండలంలోని పులిగిల్ల, చర్లపల్లి, నార్లాపూర్, వెంకటేశ్వర్ల పల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల తహసీల్దార్ జి. నాగరాజు, పరకాల తహసీల్దార్ ఏవి భాస్కర్ ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లావుడియా హేమా నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లే అవుట్ వెంచర్లు చేస్తే కఠిన చర్యలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 22 (నినాదం న్యూస్)**
అక్రమ లేఔట్ వెంచర్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని బల్దియా బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న అన్నారు. శుక్రవారం నగర పరిధి లోని 31 డివిజన్ శాయంపేట్ రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 350, 351 లలో అనుమతులు పొందకుండా అక్రమంగా చేసిన లే ఔట్ ను పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్, సిటీ ప్లానర్ ఖాళీల్ ఆద్వర్యం లో డిఆర్ ఎఫ్ సిబ్బంది, జె సి బి డోజర్ సహాయం తో వెంచర్లలో ఏర్పాటు చేసిన మట్టి రోడ్లు, హద్దురాళ్లను తొలగించారు. వారికి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగర పరిధి లో వెంచర్లు చేయాలనుకుంటే ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం టి ఎస్ బి-పాస్ ద్వారా దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందిన తరువాత మాత్రమే నిబంధనకు లోబడి వెంచర్లు చేయడం, హద్దు రాళ్లు ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని, నిబంధనలు బేఖాతరు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే వారు నిబంధనల ప్రకారం లే ఔట్ల కు అనుమతులు ఉన్న సమగ్ర సమాచారం తెలుసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని, అక్రమ లే ఔట్ లలో ప్లాట్లు కొని ఇబ్బందులు పడి, ఆర్థికం గా నష్టపోవద్దని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ, మార్చి 22 (నినాదం న్యూస్)**
రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, ఆ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో శు క్రవారం పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజార్టీ సాధించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరింత మెజార్టీ సాధించేందుకు మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందూరు వెంకటేశ్వరరావు, జడ్పిటిసి ఉమా శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుగుల గోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు బాబు నాయక్, గుర్రం వెంకటరెడ్డి, మండల నాయకులు దేగ కొండయ్య, ముత్తినేని కోటేశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ నర్సిరెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగుల్ మీరా మరియు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 28న కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు

**కోదాడ, మార్చి 22 (నినాదం న్యూస్)**
కోదాడ బార్ అసోసియేషన్‌లో పలు పదవుల కోసం ఈనెల 28వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రధాన ఎన్నికల అధికారి వెజెళ్ల రంగారావు, ఉప ఎన్నికల అధికారి షేక్ జానీపాష, సహాయ ఎన్నికల అధికారి ఆవుల మల్లికార్జున రావు లు తెలిపారు. శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తరువాత ఏకగ్రీవంగా ఎన్నికైన వారి వివరాలు, పోటీలో వున్న వారి వివరాలను వారు ప్రకటించారు. అసోసియేషన్ అధ్యక్ష పదవికి ఎస్‌ఆర్‌కే మూర్తి, నాళం రాజయ్య పోటీ పడుతుండగా, లైబ్రరీ కార్యదర్శిగా మందా వెంకటేశ్వర్లు, షేక్ కరీముల్లా, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా వేల్పుల మోష, పోలూరి హేమలత, 1వ కార్యవర్గ సభ్యుడుగా దొడ్డ శ్రీధర్, మహ్మద్ హుస్సేన్‌లు పోటీలో వున్నట్లు వారు తెలిపారు. కాగా ఉపాధ్యక్షులుగా గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా చింతకుంట్ల రామిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సరికొండ హనుమంత రాజు, కోశాధికారిగా కోడూరు వెంకటేశ్వర రావు, మహిళా ప్రతినిధిగా ఓరుగంటి ధనలక్ష్మి, 2వ కార్యవర్గ సభ్యుడుగా సామా నవీన్ కుమార్, 3వ కార్యవర్గ సభ్యుడిగా షేక్ నాగుల్ పాషాలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు. కాగా పోటీలో వున్న పదవుల ఎన్నిక కోసం ఈ నెల 28న ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ నిర్వహించిన అనంతరం 3 గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెళ్ళడించనున్నట్లు వారు తెలిపారు.

## పేద ముస్లీం కుటుంబాలకు ఇఫ్తార్ విందు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 22 (నినాదం న్యూస్)**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని పేద ముస్లీంలకు ఇండోర్ రోజ్ నర్సరీ నిర్వాహకుడు సయిద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. నగరంలోని ఇబ్రహీంనగర్ కాలనీ, అసద్ బాబానగర్ లోని పేద ముస్లీంల కు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి యేడాది పేద ముస్లీంల కోసం ఇఫ్తార్ ఏర్పాట చేసి అన్నదానం నిర్వహిస్తారు. రంజాన్ సమయంలో పేద ముస్లీంలకు బట్టలు, నిత్యావసర సరుకులతోపాటు పండ్లు పంపిణీ చేస్తారు.

## పదవ తరగతి మూల్యాంకనంలో భాషా పండితులకు స్థానం కల్పించాలి



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 22 (నినాదం న్యూస్)**
పదవ తరగతి మూల్యాంకనంలో తెలుగు, హిందీ, ఉర్దూ లకు భాషా పండితులకు స్థానం కల్పించాలని రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ అధ్యక్షులు జమీలుల్లా, ప్రధాన కార్యదర్శి రమణాచారిలు శుక్రవారం డిఈవోకు వినతి పత్రం అందజేశారు. స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ, ఉర్దూలకు పదోన్నతులు పొందిన నుండి కాకుండా సబ్జెక్ట్ బోధించినప్పటి నుండి సీనియారిటీని లెక్కించాలని రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ సంఘ పక్షాన కోరుతున్నామన్నారు.

## మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 22 (నినాదం న్యూస్)**
మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలలో పురుష ఉద్యోగులకు ఏమాత్రం తక్కువ కాకుండా మహిళా ఉద్యోగులు సైతం సమర్ధవంతంగా విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్నారని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని టీఎన్జీవోఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించి, ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సన్మానానికి మహిళా ఉద్యోగులు నూటికి నూరు శాతం అర్హులని, మహిళా ఉద్యోగులు విధులను నిర్వర్తిస్తూనే, మరోపక్క ఇంటి పనులు, కుటుంబ బాధ్యతలను కూడా చక్కబెడుతున్నారని, మొత్తంగా చూస్తే 360 డిగ్రీల కోణంలో నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్, కార్యదర్శి ఎం.నాగరాజు, జిల్లా సంఘం అధ్యక్షుడు అలుక కిషన్, కార్యదర్శి శేఖర్, ఉపాధ్యక్షులు పెద్దోళ్ళ నాగరాజు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, డీడబ్ల్యుఓ రసూల్ బీ, జిల్లా సాంఘీక సంక్షేమ అభివృద్ధి అధికారిణి శశికళ, మహిళా ఉద్యోగులు, టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 22 (నినాదం న్యూస్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో వేసవిలో మంచి నీళ్లు సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చేపట్టాల్సిన చర్యలపై శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి రెవిన్యూ, పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యు ఎస్, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని అన్నారు. వేసవిలో నీటి సమస్య ఉన్న గ్రామాలను ముందే గుర్తించి యుద్ధ ప్రాతిపదికన గ్రామాలలో ఉన్న జనాభాకు అనుగుణంగా నీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న బోర్లు, చేతి పంపులను మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. త్రాగునీరు వృధా కాకుండా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలను ముందే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఉన్న నీటి సమస్యలపై పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓలు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని పైప్ లైన్ లీకేజీలు అరికట్టి, నీరు వృధా కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. నూతనంగా నిర్మించిన గృహాలకు నూతన పైపులైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు గ్రామాలలోని ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకులను నెలలో మూడుసార్లు క్లీనింగ్ ప్రక్రియ చేపట్టి క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీటిని అందివ్వాలని ఆయన తెలిపారు. గ్రామాలలో నీటి సమస్య ఏర్పడితే స్థానిక గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శి ఎంపిఓ ఎంపీడీవోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరిగేటప్పుడు మంచినీటి సరఫరా పైప్ లైన్లు దెబ్బతినకుండా ముందస్తు సమాచారం ఆర్ డబ్ల్యు ఎస్ ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ అస్తులను కాపాడుకోవాలని, ఎక్కడైనా మంచినీటి పైపు లైను పగిలిపోతే సంబంధిత శాఖ ద్వారానే మరమ్మత్తులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. నూతన డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణం జరిగేటప్పుడు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలన్నారు. ప్రతి రోజు గ్రామాలలో నీటి సరఫరాలో ఏమైనా సమస్యలు వస్తే తక్షణమే అట్టి వివరాలను ఎంపీడీవోలకు తెలియ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే మూడు నెలలు ప్రజలు మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని నీరు వృధా చేయకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. భూగర్భ జలాలు అడుగంటి పోకుండా కాపాడుకోవాలని అన్నారు. బోర్ వెల్స్, ఇంట్రా పైపు లైను మరమ్మత్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బోర్ వెల్స్ నిర్వహణ ఎవరు పర్యవేక్షణలో జరుగుతుంది, విద్యుత్ వినియోగం తదితర అంశాలపై నివేదికలు అందచేయాలని పంచాయతి, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులకు సూచించారు. వృధాను అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, దుర్వినియోగం జరిగితే చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని అన్నది మండలాల్లో ఉన్న బోర్ వెల్స్, చేతి పంపులు మ్యాపింగ్



చేయాలని, మ్యాపింగ్ చేయడం ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తద్వారా నీరు వృధా చేయు ప్రాంతాల్లో నీరు ఆదా చేయుటకు అవకాశం ఉంటుందన్నారు. మంచినీటి సమస్య వచ్చిన ప్రాంతాల్లో ఎంపిడిఓ, ఆర్ డ బ్ల్యు ఎస్, మండల ప్రత్యేక అధికారులు పర్యటించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ నిర్మల, జిల్లా ఉద్యాన అధికారి సంజీవ రావు, మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఆర్ డబ్ల్యు ఎస్, గ్రిడ్ అధికారులు, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ పంపండి.. ప్రజలకు సేవ చేస్తా..



**నూతనకల్, మార్చి 22 (నినాదం న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరిస్తే ఐదేళ్లుగా మీ సేవ చేసుకుంటారని ప్రొటెక్షన్ పార్టీ వ్యవస్థాపకుడు సదానంద రెడ్డి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శుక్రవారం నూతనకల్ మండల కేంద్రం విలేకరుల సమావేశంలో అన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో భారీలో ఉంటానని భువనగిరి పార్లమెంట్ లో గెలిపిస్తే గల్లీ నుంచి పేద ప్రజల సమస్యను ఢిల్లీలో వినిపిస్తానని ఉచిత విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. జాతీయ,రాష్ట్ర అధికార పార్టీకి ప్రోలోబాలకు గురికాకుండా నీతి, నిజాయితీగా నిర్భయంగా ప్రజల సేవకుడికి ఎన్నుకోవాలన్నారు.

## ఘనంగా ప్రపంచ జల దినోత్సవం



**డోర్నకల్, మార్చి 22 (నినాదం న్యూస్)** ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నీటి ఉపయోగం, లభ్యత,భావితరాల అవసరాల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంబాలపల్లి లో పోస్టర్ మేకింగ్,వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు మాట్లాడుతూ ఈ రోజు నీటి ప్రాముఖ్యత గురించి తెలుపుతుందన్నారు.విద్యార్థులకు నీటి వినియోగం,నీటి పొదుపు గురించి తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయలు విష్ణు వర్ధన్, జి.ఉప్పలయ్య, సోమేశ్వర్,ఝాన్సీ,సోహెన్,శ్రీనువాస రావు,తిరుపతి,శిబా రాణి,జి శ్రీనివాస్,సతీష్, మల్లారెడ్డి, వనజ,శ్రీధర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ మరియు కవిత పాల్గొన్నారు.

## పొనుగోటి అమృత రావు మృతి ఎర్రబెల్లిగూడెం ప్రజలకు తీరని లోటు




**తొర్రూరు, మార్చి 22 (నినాదం న్యూస్)** ఎర్రబెల్లి గూడెం వాస్తవ్యులు పొనుగోటి అమృత రావు మృతి ఎర్రబెల్లి గూడెం గ్రామ ప్రజలకు తీరని లోటు అని గ్రామ యువకుడు గుండెబోయిన బాలకృష్ణ అన్నారు. అనారోగ్యంతో కొన్ని రోజుల నుండి హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం పొనుగోటి అమృత రావు తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలిసిన గ్రామ యువకుడు బాలకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి గ్రామ ప్రజలకు విశిష్ట సేవలందించిన మహర్దత వ్యక్తి పొడుగోటి అమృత రావు మృతితో గ్రామ ప్రజలందరూ శోకంలో మునిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మీకు మీ కుటుంబానికి ఎర్రబెల్లి గూడెం గ్రామ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు.

## నూతన ఆర్టీవోను కలిసిన లారీ అసోసియేషన్ నాయకులు



**కోదాడ టౌన్, మార్చి 22 (నినాదం న్యూస్)** సూర్యాపేట జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ రెడ్డిని కోదాడ లారీ అసోసియేషన్ అధ్యక్షులు కనగాల. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తునం. కృష్ణ, ఆధ్వర్యంలో శుక్రవారం వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు లారీ యజమానులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి సహకరించాలన్నారు.ఈ సందర్భంగా ఆర్టీవో సురేష్ రెడ్డి మాట్లాడుతూ లారీ యజమానులకు ధాన్యం కొనుగోలు సీజన్ ప్రారంభమైన సందర్భంగా సరిపడ లారీలు సరఫరా చేసే విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎటువంటిసమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు ప్రభుత్వానికి తప్పనిసరిగా సహకరిస్తామని ఆర్టీవో కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, గౌరవ సలహాదారులు ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు. గుండపునేని నాగేశ్వరరావు,మాజీ కార్యదర్శి. విలాసకవినరసరాజు,దొంగరి.శ్రీనివాస్, సీనియర్ నాయకులు పెద్ది. అంజయ్య,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ పట్టివేత...



**కాటారం, మార్చి 22 (నినాదం న్యూస్)** కాటారం మండలంలోని మద్దులపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా గంగారం మూలమలుపు నుండి కాటారం మీదుగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ఇసుక టిప్పర్ ను పట్టుకున్నట్టు కాటారం ఎస్సై అభినవ్ తెలిపారు. టిప్పర్ డ్రైవర్, టిప్పర్ యజమాని గాజుల విక్రమ్ పై కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం ఎస్సై అభినవ్ హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ పరిపాలనపై నమ్మకంతోనే భారీ సంఖ్యలో చేరికలు

- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి



**చింతపల్లి, మార్చి 22 (నినాదం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన ప్రజా రంజకంగా ఉంటుందన్న నమ్మకంతోనే , బిఆర్ఎస్ పార్టీతో విసిగి వేసారి పోయిన కార్యకర్తలు ,నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి భారీ సంఖ్యలో వస్తున్నారని మాజీ మంత్రి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి అన్నారు. మండలంలోని వీటి నగర్ లోని ఒక ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల స్థాయి నాయకులు, కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. సొరంగ మార్గం ద్వారా నక్కల గండి నుంచి శ్రీశైలం నీటిని జిల్లాకు తరలించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం తన కుమారుడు కుందూరు రఘువీర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ నూతనంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్త ,నాయకులు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. నల్గొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని సుమారు 5 లక్షల మెజార్టీతో గెలిపించడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. ఇందుకోసం పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, నాయకులు దంతం సంజీవరెడ్డి, కొండూరు పవన్ కుమార్ ,మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ,వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్ల పల్లి నరసింహారెడ్డి, శ్రీ వెంకటేశ్వర ఆలయ చైర్మన్ ఊరే లక్ష్మణ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు యాచారం యాదయ్య గౌడ్, ముచ్చర్ల యాదగిరి, జంగిటి నరసింహ యాదవ్ , ఎరుకల వెంకటయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మెడలో పుస్తెల తాడు చోరీ

**కోదాడ, మార్చి 22 (నినాదం న్యూస్)** మహిళా మెడలో పుస్తెలతాడు చోరీ అయిన సంఘటన కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. కోదాడ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ద్వారకుంట గ్రామానికి చెందిన శిరంశెట్టి సరస్వతి అనే మహిళ గేదెల కాసుకొని తిరిగి తన గ్రామం వైపు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలోని అశోక్ లేలాండ్ షోరూం వద్ద ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వచ్చి మహిళా మెడలో ఉన్న నాలుగు తులాల పుస్తెలతాడు లాక్కున్నారు. దీంతో బాధితురాలు కేకలు వేయడంతో పుస్తెలతాడుతో అక్కడి నుంచి పరారు అయ్యారు. దీంతో ఆమె రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

## రాష్ట్ర సరిహద్దుల్లో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి

- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, ఎన్టీఆర్ జిల్లా డిసిపి శ్రీనివాసరావు



**కోదాడ, మార్చి 22 (నినాదం న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర సరిహద్దుల్లో పోలీస్ సిబ్బంది పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి అని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, ఎన్టీఆర్ జిల్లా డీసీపీ శ్రీనివాసరావులు అన్నారు. శుక్రవారం తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న రామాపురం క్రాస్ రోడ్, గరికపాడు చెక్పోస్టులను తనిఖీలు చేసి వారు మాట్లాడారు. నగదు ,మద్యం తరలింపు అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ వంటి వాటిపై రాష్ట్రాల సరిహద్దు అధికారులు నిఘా ఉంచి అప్రమత్తంగా పనిచేసి ఎన్నికల నియామాలిని పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. సామాన్య ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని జాతీయ రహదారి కలుపుకొని ఉన్న అన్ని గ్రామీణ రహదారులపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచాలన్నారు. ప్రయాణికులు దయచేసి 50వేల రూపాయలకన్నా ఎక్కువ తీసుకువెళ్తే సంబంధిత డాక్యుమెంట్లను చూపించాలని ,ఎక్కువ మొత్తంలో ఆభరణాలు, దుస్తులు ,ఎలక్ట్రానిక్ పరికరాలను రవాణా చేస్తున్న సరైన ఆధారాలను చూపించాలని ఆయన పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఏసీపి రవి కిరణ్, రూరల్ సీఐ రజిత రెడ్డి, జగ్గయ్యపేట సీఐ జానకిరామ్, కోదాడ రూరల్ ఎస్సై లు అనిల్ రెడ్డి, చిలకల్లు ఎస్సై సతీష్ చిలుకూరు ఎస్సై సురభి రాంబాబు గౌడ్, రెండు రాష్ట్రాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో ప్రేరణ సదస్సు




**కోదాడ, మార్చి 22 (నినాదం న్యూస్)** కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం విద్యార్థినిలకు ప్రేరణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ వికాస నిపుణులు, జేఎన్టీయూ కాకినాడ ప్రొఫెసర్ డాక్టర్ కెవిజిబి మురళీకృష్ణ హాజరై మాట్లాడుతూ ...విద్యార్థినిలు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించుటకు, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుటకు తోడ్పడే అంశాలపై క్లుప్తంగా వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ ,అకాడమీ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగేశ్వరరావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలు ప్రారంభం



**కోదాడ, మార్చి 22 (నినాదం న్యూస్)** కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల కబడ్డీ పోటీలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు శుక్రవారం ప్రారంభించారు.ఈనెల 22 నుండి 24 వరకు కబడ్డీ పోటీలు గ్రామంలో జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో అమర్నాయిని వెంకటేశ్వరరావు దేవాలయ కమిటీ చైర్మన్, పగిడిమర్రి మదనమోహన్ లిక్కి వెంకటయ్య, ఎంపీటీసీ పూసపాటి రామారావు, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ ,మాజీ సర్పంచ్ పులి సులోచన రావు, బాల బోయిన చిన్న వేలాద్రి, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు...



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 22 (నినాదం న్యూస్)** మహాముత్తారం మండలంలోని గాజరంపల్లి లంబాడి తండాలో మహా ముత్తారం (అడవి ముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గుడుంబా స్తావరాలపై దాడులు నిర్వహించారు. దాడుల్లో 62 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని 1500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దాడుల్లో సివిల్ పోలీసులు, సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

# శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య

**తొర్రూరు, మార్చి 22 (నినాదం న్యూస్)** పార్లమెంట్ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య కోరారు. శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా తొర్రూరు పట్టణానికి కేంద్ర బలగాలు రాగా తొర్రూరు పట్టణ కేంద్రంలో ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలనే సదుద్దేశంతో అవగాహన కొరకు కేంద్ర పోలీసు బలగాలతో కలిసి అదనపు ఎస్పి చెన్నయ్య తొర్రూరు డిఎస్పి సురేష్ తో కలిసి తొర్రూరు పాలకేంద్రం నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాబోయే ఎన్నికలకు సంబంధించి జిల్లాకు కేంద్ర బలగాలు వచ్చాయని త్వరలో మరిన్ని బలగాల వస్తాయని అన్నారు. రాబోయే ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. జిల్లాలో మొత్తం 1783 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో కొన్నింటిని సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామము, జిల్లా అభివృద్ధి చెందుతుందని కావున ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని ఒకరికి ఒకరు కలిసి మెలిసి సామరస్యంగా ఉండాలని తెలిపారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని అదనపు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కవాతు అనంతరం పారామిలిటరీ సిబ్బంది మరియు పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ.. ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్లైన్స్ ప్రకారం విధులు నిర్వహించాలని, పారామిలిటరి



దళాల అధికారులకు ఎన్నికలకు సంబంధించి తగు సూచనలు చేశారు. ఈ కవాతులో తొర్రూరు డిఎస్పీ సురేష్, తొర్రూరు, మరిపెడ సిఐలు సంజీవ్, హతీరామ్ నాయక్, తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు జగదీష్, సతీష్, పిల్లల రాజు, తాహెర్ బాబా, కరుణాకర్, క్రాంతి కుమార్, ఝాన్సీ, మహేష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- వైద్యుల అంజన్ కుమార్, పిసిసి కార్యదర్శి



**కరీంనగర్, మార్చి 22 (నినాదం న్యూస్)**
బండి సంజయ్ చేసిన అభివృద్ధిపై టవర్ సర్కిల్ వద్ద బహిరంగ చర్చకు సిద్ధమా,గంగులను గెలిపించాలనే గట్టి పోటీ ఇవ్వకుండా నియోజకవర్గాన్ని వదిలి ప్రజాహిత యాత్ర చేపట్టిన బండి సంజయ్ కార్పొరేటర్ స్థాయి నుండి ఎంపీగా ఎదిగిన బండి సంజయ్ కు వేల కోట్లు ఎలా వచ్చాయో శ్వేతపత్రం విడుదల చేయాలి అని పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ డిమాండ్ చేశారు.నేడు నగరంలోని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో అంజన్ కుమార్ మాట్లాడుతూ రేపు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ మరోసారి గెలుపొందనున్నారని బిజెపి శ్రేణులు భ్రమ పడుతున్నారని, ఐదు సంవత్సరాలలో మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం తప్ప కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని బండి సంజయ్ కి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా లేరనే విషయాన్ని బిజెపి శ్రేణులు గుర్తించాలి.గుట్కా మట్కా లాంటి చిల్లర వ్యాపారాలు చేసుకునే బిజెపి నేతలకు పొన్నం ప్రభాకర్ ని విమర్శించే స్థాయి లేదు.గతంలో కరీంనగర్ ఎంపీగా ఉన్నటువంటి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ టు తిరుపతి రైలు, మాతా శిశు సంరక్షణ కేంద్రం, పాస్పోర్ట్ కేంద్రం, నియోజకవర్గ స్థాయిలో కేంద్రీయ విద్యాలయాలు, బీడీ కార్మికుల ఆసుపత్రి, ఎఫ్ఎం రేడియో స్టేషన్, మోడల్ స్కూల్, సైనిక్ స్కూల్, స్పోర్ట్స్ స్కూల్ లాంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని, పదవి కంటే పార్టీ ముఖ్యమనే సిద్ధాంతాన్ని నమ్మిన పొన్నం ప్రభాకర్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ నుండి పోటీ చేయాలని నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు కోరినప్పటికీ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకే వారు హుస్నాబాద్ నుండి పోటీ చేసి గెలవడం జరిగిందని, హుస్నాబాద్ నియోజకవర్గంలో గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలపై ఉద్యమం, నియోజకవర్గస్థాయిలో ప్రజల సమస్యలు రైతాంగ సమస్యలు తదితర అంశాలపై వారు చేసిన పోరాటపటిమను, ప్రజా సమస్యలను పరిష్కరించాలనే వారి పట్టుదలను విద్యార్థి దశ నుండి ఎంపీగా దిగిన వారి నాయకత్వ లక్షణాలను గుర్తించిన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు వారిని గెలిపించడం జరిగిందని అది వారి గొప్పదనం అని అన్నారు.కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఎన్నికల సమయంలో ఈ నియోజకవర్గంలో నుండి బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యేగా బరిలో నిలిచినప్పటికీ గంగుల కమలాకర్ ను గెలిపించాలనే వ్యూహంలో భాగంగానే ఎన్నికల సమయంలో ప్రజాహిత యాత్ర పేరుతో నియోజకవర్గంలో ప్రచారం చేయకుండా పరోక్షంగా గంగుల ఎన్నికకు సహకరించింది వాస్తవం కాదా అని ప్రశ్నిస్తున్నాం.బండి సంజయ్ సమర్థుడైన నాయకుడు అయితే బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి ఎందుకు తొలగించినారో వాస్తవాలు తెలియజేయాలి. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన బండి సంజయ్ రాష్ట్రానికి గాని హిందూ సమాజానికి కానీ ఒరగబెట్టింది ఏమిటి, 30 రోజుల్లో ఆరు నియోజకవర్గాల్లో ప్రజా హిత యాత్ర చేపట్టిన బండి సంజయ్ తమ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కంటే తనకు తాను సొంత డబ్బా కొట్టుకునే ప్రయత్నమే చేశారు బండి పాదయాత్ర చేపట్టిన నియోజకవర్గాల్లో ఒక్క సీటు గెలవక పోవడమే ఇందుకు నిదర్శనం. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్ ఎందుకు కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయలేదు, కరీంనగర్ జైల్లో కెసిఆర్ కు గదులు సిద్ధం చేశామని త్వరలోనే అరెస్టు చేసి జైలుకు తరలిస్తామని నాడు ప్రగల్భాలు పలికిన బండి సంజయ్ ఎందుకు మౌనంగా ఉండిపోయారు అలాగే మాజీ మంత్రి గంగుల కమలాకర్ మైనింగ్ మాఫియాలో ఈడీ విచారణను ఎదుర్కొన్నప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యునిగా మైనింగ్ మాఫియాలో జరిగిన అవక తవకలపై నిజా నిజాలు ప్రజలకు ఎందుకు తెలియజేయలేదు, ఈ వ్యవహారంలో మంత్రి గంగుల నుండి పెద్ద మొత్తంలో బండి సంజయ్ కు ముడుపులు అందినాయని వస్తున్న ఆరోపణలను బండి సంజయ్ ఎందుకు ఖండించలేదు.ఈ సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రోళ్ళ సతీష్, మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అమీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణంలో వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి రథోత్సవం

- స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మార్మోగిన పట్టణం
- కన్నె స్వాముల నాట్య ప్రదర్శనకు మంత్ర ముగ్ధులైన భక్తులు
- మహిళల బోనాల నృత్యాలతో స్వామి వారికి రథోత్సవం



**జమ్మికుంట, మార్చి 22 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల అపర శబరిమలై గా పేరుగాంచిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 25వ వార్షికోత్సవ ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేకాలు శుక్రవారం ఆట్టహాసంగా ప్రారంభమయ్యాయి.. గురుస్వామి బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ, దేవాలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.. శుక్రవారం జమ్మికుంట పట్టణంలో వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి రథోత్సవం స్థానిక బొమ్మలగుడి శివాలయం నుండి ప్రారంభించి కన్నె స్వాముల నాట్య ప్రదర్శన,మహిళల బోనాల నృత్యాలతో స్వామి వారికి స్వాగతం పలుకుతూ రథోత్సవం నిర్వహించారు. కన్నె స్వాముల నాట్య ప్రదర్శనకు పట్టణ వాసులు మంత్ర ముగ్ధులైనారు..25వ వార్షికోత్సవ ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేకాలు శుక్రవారం 22 నుండి తేది 25 సోమవారం వరకు నిర్వహిస్తారు. తేది 23 శనివారం యాగప్రవేశం, తేది 24 ఆదివారం నవ చండీ హెూమములు,తేది 25 సోమవారం మహా కుంభాభిషేకములు నిర్వహిస్తామని దేవాలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి మంగళహారతులతో స్వాగతం పలికారు..

## టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**జమ్మికుంట, మార్చి 22 (నినాదం న్యూస్)**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హుజురాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ముస్లీం పాత్రికేయులు, అధికారులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. పాత్రికేయులు అంటే కేవలం సమాజంలోని సమస్యల పట్ల జవాబుదారిగా ఉండటమే కాకుండా అన్నీ మతాలను గౌరవిస్తూ ఉంటామని జమ్మికుంట జర్నలిస్టులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఇఫ్తార్ విందుకు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్, మహమ్మద్ అయాజ్ జమ్మికుంట టౌన్ సీఐ వి.రవి, ఎస్ బీ అలీం పాష హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా జమ్మికుంట పట్టణ విలేకరులు ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. పవిత్ర మాసంలో ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హుజురాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల.యోహాన్, కార్యదర్శి రాధాకృష్ణ, కమిటీ సభ్యులు పాత్రికేయులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థులకు అత్యుత్తమ ర్యాంకులు



**కరీంనగర్, మార్చి 22 (నినాదం న్యూస్)**
భారతదేశంలో విద్యార్థులందరికి గణిత శాస్త్రంలోని పలు సంస్కరణలను తెలపాలని గొప్ప వ్యక్తి శ్రీ శ్రీనివాస రామానుజన్‌ని వారు తెలుపుబడిన సూత్రాలు నేటికి ఎంతో మందికి మార్గదర్శకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా .వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులు జాతీయ స్థాయిలో బహుమతులు సాధించిన సందర్భంగా నిర్వహింపంబడినటువంటి ప్రత్యేక అభినందన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గణిత శాస్త్రంలో అనేక విషయాలు ఉన్నాయని ఆ విషయాల ద్వారా గణిత శాస్త్రాన్ని సులభంగా నేర్చుగోగల్గు తున్నారని అభిప్రాయపడుతూ ప్రతి ఒక్కరు వారు తెలుపబడిన నిబంధనలను పాటించి గణిత శాస్త్రంలో ముందంజలో ఉండాలని చెప్పారు. విద్యార్థులకు వివిధ దశల్లో ప్రోత్సహం అందిస్తూ ముందంజలో నిలుపుతు న్నామని తెలుపూతూ విద్యార్థులందరూ క్రమం తప్పకుండా వివిధ విషయాలలో పట్టు సాధించి వారికి ప్రత్యేక పరీక్షను నిర్వహించి అర్హత సాధించిన వారిని వివిధ పోటీపరీక్షలకు ఎంపిక చేస్తూన్నామని చెప్పారు.ఈ క్రమంలో ప్రముఖ పోటి పరీక్షల సంస్థ అయిన ఒఎంఎన్ అకాడమి వారు నిర్వహించిన టువంటి జాతీయ స్థాయి మ్యాథ్స్ ఒలంపియాడ్ లో పాఠశాలకు చెందిన పి. మయాంక్ రెడ్డి. ఎ. విహాన్ కృష్ణ. 3వ తరగతి, రహమాన్, ఆరాధ్య, క్రిషిక్ ప్రిన్స్, 4 వతరగతి తదితర విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడమే కాకుండా బహుమతులను గెల్చుకున్నారని తెలిపారు.విజేతలందరికి పుష్పగుచ్చాలను అందచేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిర్వహణ బృందం పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకనవుతా..

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, మార్చి 22 (నినాదం న్యూస్)**
ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆపదలో అండగా ఉంటా ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతునవుతా ప్రజలు ఒక్క సారి ఆలోచన చేసి తనను గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నగర మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, స్థానిక కార్పొరేటర్ సతీష్,నగర కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ తాను 2019లో ఎంపీగా ఓటమి చెందిన కూడా కరీంనగర్ లోనే నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్నానని కానీ బండి సంజయ్ ఎంపీ అయ్యాక ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో లేదని పేర్కొన్నారు.కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే దమ్ము తనకు ఉందని కానీ బండి సంజయ్ ఎంపీ అయ్యాక అభివృద్ధి కోసం నయాపైసా నిధులు తేలేదని పేర్కొన్నారు.పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై ప్రశ్నించే నేను ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.నేను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చాను కొత్తపల్లి నుంచి మనోహర బాద్ వరకు రైల్వే లైన్ తెచ్చాను అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే ట్రిబుల్ ఐటీ తో పాటు పరిశ్రమలను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనీల్, జక్కుల నాగరాజు యాదవ్, సాయి, వెంకట్, శేఖర్ రావు, ఏనుగు తిరుపతి రెడ్డి, ఆనంద్, దూలం సంపత్, సూరి, అనీల్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు అందరి బాధ్యత

- స్వీప్ జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి మదన్ మోహన్



**జగిత్యాల, మార్చి 22 (నినాదం న్యూస్)**
ఓటు హక్కు అందరి బాధ్యతగా గుర్తించాలని స్వీప్ జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి మదన్ మోహన్ అన్నారు.శుక్రవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సమావేశ హాలులో సీనియర్ సిటిజెన్లకు లోక సభ ఎన్నికల సందర్భంగా ఓటింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో వయోధికులకు ఓటు హక్కు అవగాహన కల్పించిన,వృద్ధుల సంరక్షణ కేసుల పరిష్కారం కోసం కృషి చేసిన 36 మంది సీనియర్ సిటిజేన్స్ ప్రతినిధులను,స్వీప్ ఎన్నికల అధికారి మదన్ మోహన్,జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ అధికారులు సన్మానించారు. అనంతరం స్వీప్ అసిస్టెంట్ జిల్లా అధికారి మాట్లాడుతూ సమాజంలో ఓటు ప్రాధాన్యత తెలుపాల్సిన బాధ్యత సీనియర్ సిటిజెన్లపై ఉందన్నారు.రానున్న ఎన్నికల్లో 85 ఏళ్లు నిండిన వయోధికులకు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం ఎన్నికల కమిషన్ కల్పించిందని, వారు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ కు కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆదేశాల మేరకు జిల్లా,డివిజన్, మండల, గ్రామ కేంద్రాల్లో ఓటింగ్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అసోసియేషన్ ప్రతినిధులు గత అసెంబ్లీ ఎన్నికల్లో 80ఏళ్ల వృద్ధులు100 శాతం ఇంటి నుంచే ఓటుకు కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బి వాణిశ్రీ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివా నందం, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఓజ్జల బుచ్చిరెడ్డి, జగిత్యాల అధ్యక్షుడు పి.సతీశ్ రాజ్, ఫీల్డ్ అధికారి కొండయ్య, సుపరెండేంట్ చంద్రమోహన్,వివిద మండలాల,గ్రామాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 31 వరకు పూర్తి స్థాయిలో పన్నులు వసూలు చేయాలి



**జమ్మికుంట, మార్చి 22 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్, నల్ల పన్నుల వసూళ్లు ఈ మార్చి 31వ తేదీ వరకు 100% వసూలు చేయాలని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మొహమ్మద్ అయాజ్ మంగళవారం అధికారులను మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఆర్ఐ భాస్కర్ ఆధ్వర్యంలో హెల్త్ అసిస్టెంట్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అత్యవసర సమావేశం నిర్వహించారు.ఇప్పటి వరకు 84% వసూళ్లు పూర్తి చేసారని, మిగిలిన మొత్తం త్వరగా పూర్తి చేయాలని కమీషనర్ అయాజ్ అధికారులను ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలతో పోలిస్తే జమ్మికుంట మున్సిపాలిటీ ముందుండాలని ఆలా ముందుండాలంటే దానికి పూర్తిగా మీరు వసూలు చేసే పన్నుల ద్వారానే సాధ్యపడుతుందని అయన అన్నారు. ఈ నెల 31 వరకు ఉన్న 90% రిబేట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఇంటిపన్నులు, నల్ల పన్నులు, ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలని కమీషనర్ అయాజ్ గారు ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో ఎన్విరాల్మెంట్ అధికారి మహేష్ తో పాటు వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

## పెగడపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



**జగిత్యాల, మార్చి 22 (నినాదం న్యూస్)**
జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పోలీస్ స్టేషన్ను శుక్రవారం నాడు జగిత్యాల జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ తనిఖీ చేశారు. ఎస్పీ సంప్రీత్ సింగ్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో, రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్, 5 ఎస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని, వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని,అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ రవి , ఎస్.ఐ రామకృష్ణా, సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహం ఎత్తుకెళ్లిన దుండగులను శిక్షించాలి

- పూసాల సంపత్ రజక తెలంగాణ రజక సంఘాల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు

**కరీంనగర్, మార్చి 22 (నినాదం న్యూస్)**



హైదరాబాదులోని మల్కాజ్గిరి జ్యోతి నగర్ దోబిఘాట్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి బహుజన వర్గాల వీరవనిత విగ్రహాన్ని ధ్వంసం చేసి ఎత్తుకెళ్లిన గుండాలను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని రాష్ట్రంలో ఉన్న రజక సంఘాలన్నీ సమన్వయ కమిటీతో ఈనెల 27న హైదరాబాదును దిగ్బంధం చేసి అన్ని రాజకీయ పార్టీలకు కనువింపు కలిగేలా మన సంఘాల సత్తయింది తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి రజకుల సత్తా ఏంటిదో చూపించాలని చెప్పి ఆరోజు హైదరాబాద్ దబ్బందం చేయాలని చెప్పి తెలంగాణ రజక సంఘం రాష్ట్ర కమిటీ అన్ని సంఘాలకు పిలుపునిస్తా ఉన్నది అదే విధంగా అక్కడ ఎవరైతే ధ్వంసం చేసింర్రో ఆ పరిధిలో ఉన్నటువంటి అనుమానిత వ్యక్తులపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిజిపి కి అక్కడినటువంటి స్థానిక పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేసి వెంటనే వారిని శిక్షించాలని మనం డిమాండ్ చేయాలని చెప్పి కోరుతా ఉన్నాం రేపు ఆ విగ్రహ పరిషత్ ప్రాంతాల్లో తెలంగాణ రజక సంఘం రాష్ట్ర కమిటీ వెళ్లి మరి పరిశీలించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తుందని చెప్పి రాష్ట్రంలో రజక సంఘాలకు తెలియజేస్తున్నామన్నారు. పూసాల సంపత్ రజక తెలంగాణ రజక సంఘాల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు.

# ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకోవాలి

- బాలవికాస ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం

**జమ్మికుంట, మార్చి 22 (నినాదం న్యూస్)**
ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవాలని బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ జమ్మికుంట మండల కోఆర్డినేటర్లు సరోజన,స్వాతి అన్నారు. బాల వికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మార్చి 22న "ప్రపంచ నీటి దినోత్సవం"ను పురస్కరించుకొని జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాలవికాస కోఆర్డినేటర్లు సరోజన, స్వాతి మాట్లాడుతూ. "బాల వికాస సంస్థకు మాతృసంస్థయైన సోపార్ సంస్థ తరపున కెనడాదేశంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రతి సంవత్సరం ప్రపంచనీటి దినోత్సవం రోజున, భారతదేశంలోని నీటిసమస్య పరిష్కారానికి సంఘీభావంగా, ర్యాలీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారనీ అన్నారు. దీనికి మనవంతు బాధ్యతగా, నీటి సంరక్షణే ధ్యేయంగా ర్యాలీని నిర్వహించుకుంటున్నామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మాట్లాడుతూ, "ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకొని, భావితరాల కోసం నీటిని ఆదాచేయడమే వారికి మనం యిచ్చే కానుకగా గుర్తుంచుకోవాలనీ తెలిపారు. మన ఇంటి ఆవరణలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకొని ప్రతీ నీటి బొట్టును బందించాలనీ అన్నారు. అంతేగాక వర్షపు నీటిని భూమిలోకి యింకేలా ఏర్పాట్లు చేసుకొని భూగర్భజలాలను పెంచి జలసంరక్షణ గావించాలనీ పేర్కొన్నారు. అందుకోసం అందరం చేయి చేయి కలిపి, జలసంరక్షణ గావిద్దామని" అని కోరారు. సమావేశానికి హాజరైన వారందరూ కలిసి, నీటిని పొదుపుగా వాడుకుంటామనీ, వర్షపునీటిని తమ ప్రాంతాలలోనే ఇంకేవిధంగా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.



అవని

# కొబ్బరినీళ్లు తాగడం లేదా..


ఎప్పుడైనా జ్వరం వచ్చినా.. నీరసంగా ఉన్నా కొబ్బరి నీళ్లు తాగితే మంచి రిలీఫ్ ఉంటుంది. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు చేసే మేలు అంతా ఇంతా కాదు. కోకోనట్ వాటర్‌లో చాలా ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయి.

అవి శరీరాన్ని చల్లబరుస్తాయి. వేసవి తాపం నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా వేసవిలో కొబ్బరి నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్య నుంచి బయటపడవచ్చు. నిత్యం కొబ్బరినీళ్లు తాగితే ఎన్నో సమస్యలకు గుడ్ బై చెప్పొచ్చు. అదనంగా, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎనర్జీ లెవల్స్ కూడా తక్షణమే పెరుగుతాయి.

లేత కొబ్బరి నీరు – అధిక రక్తపోటును తగ్గిస్తుంది: అధిక బీపీ ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగితే బీపీ త్వరగా అదుపులోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి.

లేత కొబ్బరి నీరు మధుమేహాన్ని నియంత్రించగలదు: మధుమేహం ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగకూడదని భావిస్తారు. కొబ్బరి నీళ్లలో నేచురల్ షుగర్ ఉంటుంది కాబట్టి మీరు ఎలాంటి సందేహం లేకుండా కొబ్బరి నీళ్లను తాగవచ్చు. మితంగా తాగితే.. షుగర్ అదుపులో ఉంటుంది.

లేత కొబ్బరి నీరు ఒత్తిడిని తగ్గిస్తుంది: ఈ రోజుల్లో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక సమస్యలు, ఇంటి సమస్యలు, ఉద్యోగ సమస్యలు మొదలైన అనేక రకాల సమస్యలతో ఒత్తిడికి గురవుతున్నారు. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు.



## అవిసె గింజలు నానబెట్టిన
# నీరు తాగుతున్నారా..?



ఒక గ్లాసు నానబెట్టిన అవిసె గింజల నీటితో మీ రోజును ప్రారంభించడం వల్ల మీ శరీరంపై గొప్ప ప్రభావాలు ఉంటాయని మీకు తెలుసా ? ఇది ఉదయం టీ, కాఫీకి ప్రత్యామ్నాయం. అవిసె గింజలు కేలరీలు, పిండి పదార్థాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్, థయామిన్, రాగి, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, సెలీనియం, జింక్, విటమిన్ బీ6, ఐరన్, ఫోలేట్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి పోషకాలకు గొప్ప మూలం. అవిసె గింజలు అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. కీళ్లనొప్పులు, ఉబ్బసం, క్యాన్సర్, రక్తనాళాల వ్యాధులు, అధిక రక్తపోటు, హార్మోన్ల అసమతుల్యత, హృదయ సంబంధ వ్యాధులు, డైవర్టిక్యులర్ వ్యాధి, మరెన్నో అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఖాళీ కడుపుతో నానబెట్టిన అవిసె గింజల నీరు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ..

.పీచుతో కూడిన అవిసె గింజలు నానబెట్టిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంతోపాటు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మీ జీర్ణక్రియలో మీకు సమస్యలు ఉంటే ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం ప్రారంభించండి. ఇది పేగు సమస్యలను అధిగమించడంలో మీ శరీరానికి సహాయపడుతుంది. అవిసె గింజలు భేదిమందుగా పనిచేస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి ఎందుకంటే వాటిలో ఫైబర్, లిగ్నాన్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. అదనంగా, ఇది అతిసారం, మలబద్ధకంతో సహా తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో సహాయపడుతుంది. నానబెట్టిన ఫ్లాక్స్ సీడ్ వాటర్ ఆరోగ్యకరమైన జుట్టును ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ , బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ఏర్పడటాన్ని తగ్గించడం ద్వారా కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది.

అవిసె గింజలు చర్మాన్ని అవసరమైన పోషకాలతో నింపుతాయి. మీకు ప్రకాశవంతమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. వాటిలో మంచి కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రోటీన్, లిగ్నన్స్, అవసరమైన కొవ్వు ఆమ్లం ఉంటాయి. అదనంగా ఇది చర్మం చికాకును తగ్గించడంలో, మొటిమలు కలిగించే ఆండ్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది.

హై బ్లడ్ షుగర్ లెవెల్స్ నిర్వహించడంలో సహాయపడుతుంది. డైటరీ ఫైబర్ అధికంగా ఉండే ఫ్లాక్స్ సీడ్స్ ఇన్సులిన్, బ్లడ్ షుగర్ లెవెల్స్ ను బ్యాలెన్స్ చేయడం ద్వారా మధుమేహాన్ని నివారించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఫ్లాక్స్ సీడ్స్ నీటిలో డైటరీ ఫైబర్‌లు సాధారణ ప్రేగు కదలికలు, మల విసర్జన, ప్లాస్మా టోటల్, %ాణూ% కొలెస్ట్రాల్ తగ్గడం, మెరుగైన కొవ్వు విసర్జనను ప్రోత్సహిస్తుంది. ఇది కొలెస్ట్రాల్, అన్ని కొవ్వుల శోషణను తగ్గిస్తుంది. చివరికి తక్కువ కొలెస్ట్రాల్ ఏర్పడుతుంది. ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం వల్ల మీ కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే తగ్గుతాయి.

క్యాన్సర్ రాకుండా సహాయపడుతుంది. అవిసె గింజలు శరీరంలోని ఈస్ట్రోజెన్‌ల జీవక్రియను మార్చడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో సహాయపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. మీరు కొన్ని అదనపు పౌండ్లను కోల్పోవాలని ప్రయత్నిస్తున్నట్లయితే అవిసె గింజల నీరు మీ కోసం అద్భుతాలు చేస్తుంది. రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉంచితే కాస్త ఉబ్బి, ఉదయం తింటే కడుపు నిండుతుంది. మీరు వాటిని తిన్నప్పుడు మీరు మరింత సంతృప్తి చెందుతారు. ఫైబర్ అధికంగా కలిగి ఉన్న అవిసెగింజల నీటిని తాగటం వల్ల ఆకలిని తగ్గించడంలో, బరువు తగ్గించడంలో సహాయపడతాయి.



# సోలార్ సిస్టమ్స్...

## సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేయాలనునే ఆ బ్యాంకుల్లో ప్రత్యేక లోన్లు

**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 బడ్జెట్‌లో రూఫ్‌టాప్ సోలార్ స్కీమ్ లేదా పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను ప్రవేశపెట్టారు. అనంతరం ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.**

ఈ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా కోటి ఇళ్లలో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. పౌరులపై ఎలాంటి ఆర్థిక ఒత్తిడి లేదని హామీ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం నేరుగా బ్యాంకు ఖాతాలకు, అత్యంత ప్రయోజనకరమైన బ్యాంకు రుణాలకు గణనీయమైన రాయితీలను అందిస్తుంది. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన లక్ష్యం రూ 78,000 సబ్సిడీలు. నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ వినియోగించే గృహాలకు 3 కేడబ్ల్యూ కంటే పెద్ద పెద్ద సిస్టమ్‌లకు ఇది వర్తిస్తుంది. 2 కిలోవాట్ల వరకు సోలార్ ప్యానెళ్లకు కిలోవాట్‌కు రూ.30,000, 3 కిలోవాట్ల వరకు ప్యానెళ్లకు రూ.18,000 సబ్సిడీని పొందేందుకు అర్హత ఉంటుంది. అయితే గృహాలు 3 కేడబ్ల్యూ సామర్థ్యం వరకు రెసిడెన్షియల్ ఆర్‌టీఎస్ సిస్టమ్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి 7 శాతం కంటే తక్కువ రేట్లతో, ఎటువంటి అనుషంగిక అవసరాలు లేకుండా తక్కువ-వడ్డీ రుణ ఉత్పత్తులను ఇప్పటికే పొందవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
3 కేడబ్ల్యూ సౌర పైకప్పు వ్యవస్థను స్థాపించడానికి లోన్ అందిస్తుంది. ఎంఎన్‌ఆర్‌ఈ ద్వారా అవసరమైన సాధ్యాసాధ్యాల అంచనాలను పూర్తి చేసిన తర్వాత చెల్లింపు నేరుగా విక్రేత లేదా ఈపీసీ కాంట్రాక్టర్‌కు జారీ చేస్తారు. రుణం మొత్తాన్ని, రుణగ్రహీత మార్జిన్‌ను చెల్లించడానికి రుణగ్రహీత తప్పనిసరిగా లోన్ ఖాతా నంబర్‌ను సూచించడం ద్వారా సబ్సిడీని క్లెయిమ్ చేయాలి. గరిష్ట రుణ మొత్తం రూ. 2 లక్షలుగా ఉంటుంది.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
3 కేడబ్ల్యూ వరకు సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్‌కు లోన్ అందిస్తుంది. చెల్లింపు నేరుగా విక్రేతకు లేదా ఈపీసీ కాంట్రాక్ట్ యజమానికి చేస్తారు. బ్రాంచ్ విక్రేత/ఈపీసీ కాంట్రాక్టర్‌కు సరఫరా ఆర్డర్‌ను ఇస్తుంది. ఇన్‌స్టాలేషన్, రుణగ్రహీత నుంచి సంతృప్తి పత్రాన్ని స్వీకరించిన తర్వాత మాత్రమే చెల్లింపు చేయాలి. ఎంఎన్‌ఆర్‌ఈ రెగ్యులేషన్ ప్రకారం అవసరమైన సాధ్యత అంచనాలను ఇన్‌స్టాల్ చేసి సమర్పించిన తర్వాత నేరుగా విక్రేత లేదా ఈపీసీ కాంట్రాక్టర్‌కు చెల్లింపు ఇవ్వాలి. గరిష్ట రుణ మొత్తం రూ. 6 లక్షల వరకూ లోన్లు ఇస్తుంది.



పంజాబ్ నేషనల్ బ్యాంక్
10 కేడబ్ల్యూ వరకు సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ కోసం లోన్ ఇస్తుంది. ఎంఎన్‌ఆర్‌ఈ ద్వారా అవసరమైన సాధ్యాసాధ్యాల మూల్యాంకనాలను దాఖలు చేసిన వెంటనే రుణగ్రహీతకు సంబంధించిన సహకారంతో సహా రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ కోసం రుణ మొత్తం విక్రేత లేదా ఈపీసీ కాంట్రాక్టర్‌కు చెల్లిస్తారు. రుణగ్రహీత లేదా విక్రేత తప్పనిసరిగా లోన్ ఖాతా నంబర్‌ను పేర్కొనడం ద్వారా సబ్సిడీని క్లెయిమ్ చేయాలి. గరిష్ట రుణ మొత్తం రూ. 6 లక్షలుగా ఉంటుంది.

కెనరా బ్యాంక్ 3
కేడబ్ల్యూ వరకు సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ కోసం లోన్ ఇస్తుంది. అవసరమైన అన్ని లోన్ డాక్యుమెంట్‌లు పూర్తయిన తర్వాత విక్రేత/ఈపీసీ కాంట్రాక్టర్ రుణ మొత్తాన్ని, ఏదైనా సంబంధిత మార్జిన్‌ను నేరుగా అందుకుంటారు. గరిష్ట రుణ మొత్తం రూ. 2 లక్షల వరకు లోన్ ఇస్తుంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
3 కేడబ్ల్యూ వరకు సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ కోసం లోన్ ఇస్తుంది. అవసరమైన అన్ని లోన్ డాక్యుమెంట్‌లు పూర్తయిన తర్వాత విక్రేత/ఈపీసీ కాంట్రాక్టర్ రుణ మొత్తాన్ని , ఏదైనా సంబంధిత మార్జిన్‌ను నేరుగా అందుకుంటారు. గరిష్ట రుణ మొత్తం రూ. 2 లక్షల వరకు అందిస్తుంది.

పన్ను చెల్లింపుదారులకు

# అలెర్ట్..

## ఈ నెలాఖరులోపు ఆ పన్ను చెల్లించకపోతే జరిమానా బాదుడు

చెల్లింపుదారులకు ఇటీవల ఆదాయపు పన్ను శాఖ హెచ్చరికలు జారీ చేసింది. 2021 ఆర్థిక సంవత్సరానికి (అసెస్‌మెంట్ ఇయర్ 2021-22) మార్చి 2024 చివరి నాటికి అప్‌డేట్ చేయబడిన ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్-యూ)ని సమర్పించడం తప్పనిసరి. ఐటీఆర్-యూ అనేది మునుపు సమర్పించిన ఐటీఆర్‌లలోని లోపాలను సరిదిద్దడానికి ఒక మార్గం. అంటే కింద ఆదాయం లేదా తప్పుగా నివేదించారు. వర్తించే అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన తర్వాత ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 139(8ఏ) ప్రకారం మీ ఐటీఆర్ సవరించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఒక వ్యక్తి తప్పులను సరిదిద్దడంలో విఫలమైతే, పన్ను విధించే అధికారం గుర్తిస్తే అతను చెల్లించాల్సిన పన్నులో 200 శాతం వరకు జరిమానా విధించవచ్చు. ఈ కొత్త సెక్షన్ 270 ఏ 2017-18లో అమలు చేశఆరు. ఈ సెక్షన్ ప్రకారం జరిమానా విధిస్తే 50 శాతం నుంచి 200 శాతం వరకూ కట్టాల్సి ఉంటుంది.అయితే ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 271 ప్రకారం గరిష్ట జరిమానా 2016-17 వరకు చెల్లించాల్సిన మొత్తంలో 300 శాతం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

సంబంధిత అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన తర్వాత పన్ను చెల్లింపుదారులు సవరించిన రిటర్న్‌ను (నిర్దిష్ట మార్గదర్శకాలకు లోబడి) ఫైల్ చేయడానికి 24 నెలల సమయం ఉంటుంది. పన్ను చెల్లింపుదారులు ఎఫ్‌వై 20-21 గడువును కోల్పోతే వారు దాఖలు చేయడానికి మార్చి 31 వరకు గడువు ఉంటుంది. పన్ను చెల్లింపుదారులు తమ ఐటీఆర్ (సమయానికి, ఆలస్యంగా లేదా సవరించిన రిటర్న్‌ను కూడా) దాఖలు చేసిన లేదా ఆ అసెస్‌మెంట్ సంవత్సరానికి తమ ఐటీఆర్‌ను ఫైల్ చేయని వారు తమ రిటర్న్ డాక్యుమెంట్‌ను అప్‌డేట్ చేసిన రిటర్న్‌తో కలిసి ఫైల్ చేయవచ్చు. చెల్లించిన పన్ను వాపసు పొందడానికి ఐటీఆర్-యూ ఉపయోగించరని గమనించాలి. అయితే షరతులపై ఆధారపడి అదనపు పన్ను చెల్లించకుండా ఐటీఆర్-యూ సమర్పించకూడదు. సవరించిన రిటర్న్‌ను దాఖలు చేసిన తర్వాత ఒక వ్యక్తి చెల్లించాల్సిన మొత్తం పన్ను, వడ్డీలో అదనపు పన్ను 50 శాతానికి సమానంగా ఉంటుంది. అయితే సవరించిన లేదా ఆలస్యంగా రిటర్న్‌ను దాఖలు చేయడానికి గడువు ముగిసిన తర్వాత అప్‌డేట్ చేయబడిన ఐటీఆర్-యూ సమర్పిస్తే కానీ సంబంధిత ఏవై ముగింపుతో ముగిసే 12 నెలల వ్యవధి దాటితే మొత్తం పన్ను మొత్తంలో 25 శాతం చెల్లించాల్సి ఉంటుంది.

నినాదం మార్కెట్




### ఐటీఆర్-యూకు అనర్హులు వీరే

ఒకవేళ అప్‌డేట్ చేసిన రిటర్న్ ఇప్పటికే సమర్పించబడి ఉంటే ఐటీఆర్-యూ సమర్పించకూడదు.నష్టం లేదా నిల్ రిటర్న్‌ను సమర్పించినందుకు, రాబడి మొత్తాన్ని పొందడానికి లేదా పెంచడానికి ఐటీఆర్-యూ అర్హత ఉండదు. సెక్షన్ 132ఏ కింద ఆదాయపు పన్ను అధికారులు ఆస్తులు, రికార్డులు లేదా పుస్తకాలను స్వాధీనం చేసుకున్నా లేదా డిమాండ్ చేసినా అనర్హులుగా ఉంటారు. అసెస్‌మెంట్, రీఅసెస్‌మెంట్, రివిజన్ లేదా రీ-కంప్యూటేషన్ పెండింగ్‌లో ఉంటే లేదా పూర్తి చేస్తే అనర్హత ఉండదు. కొత్త పన్ను ఔట్‌గో లేనట్లయితే (అంటే పన్ను బాధ్యత టీడీఎస్ క్రెడిట్ లేదా నష్టాలతో సర్దుబాటు చేసినా, మీకు తదుపరి పన్ను బాధ్యత లేకపోతే) మీరు అప్‌డేట్ చేయబడిన ఐటీఆర్‌ని ఫైల్ చేయలేరు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు షాకిచ్చిన ఆర్బీఐ..
## ఈ పని చేయడానికి నిరాకరణ

దేశంలోనే అతిపెద్ద బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు ఆర్‌బీఐ నుంచి ఎదురుదెబ్బ తగిలింది. లక్ష కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన సెక్యూరిటీలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్ హోదా ఇవ్వడానికి రిజర్వ్ బ్యాంక్ నిరాకరించింది.ఇందుకోసం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆర్బీఐని అభ్యర్థించింది. ఈటీ నివేదిక ప్రకారం.. ఇటీవల హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌ల విలీనాన్ని ఉటంకిస్తూ బాండ్ల వర్గీకరణ అభ్యర్థనను ఆర్‌బిఐ తిరస్కరించింది. ఈ బాండ్లను హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ జారీ చేసిందని, ఇప్పుడు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో విలీనమైందని ఆర్‌బిఐ చెబుతోంది. ఈ కారణంగా బాండ్ల వర్గీకరణకు సంబంధించి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ చేసిన అభ్యర్థనను నెరవేర్చడం సాధ్యం కాదు.



## ఘనంగా శాలివాహన జయంతి వేడుకలు




**సుల్తానాబాద్, మార్చి 22 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలో శాలివాహన జ యంతి కార్యక్రమాన్ని పట్టణ కుమ్మర శాలివా హన సంఘంఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శాలివాహన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రా ష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్య క్షులు టి.కె. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగువా డు,కుమ్మర కులస్తుడు శాలివాహనుడు భారత దేశాన్ని పరిపాలించాడని అన్నారు,శాలివాహ నుడు శకం భారత దేశంలో కొనసాగుతున్నదని అన్నారు. ప్రస్తుతం తెలుగు క్యాలెండర్ ప్రకారం శాలివాహన శకం కొనసాగుతున్నదని టీ. కే శ్రీని వాస్ అన్నారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్య క్షులు నల్లవెల్లి ప్రభాకర్ పట్టణ ప్రధాన కార్యద ర్శి టి.కె. రమేష్,పట్టణ కుమ్మర సంఘం నాయ కులు టి.కె సత్యనారాయణ,నాంపల్లి రవీంద ర్,విజ్జగిరి తిరుపతి,టీ.కే సతీష్,విజ్జగిరి సంజీ వ్,టి.కే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం

### -అందజేసిన పదవ తరగతి మిత్రులు



**గోదావరిఖని మార్చి 22 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం ఎన్టిపిసి పీకే రామయ్య కాలనీకి చెందిన సుద్దాల గోపాల్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. దీనిని తెలుసుకున్న సెయింట్ మేరీ స్కూల్ 1995- 96 బ్యాచ్ పదవ తరగతి మిత్ర బృందం కలిసి 51,000 రూపాయలు అనారోగ్యంతో మృతి చెందిన తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని అతని మిత్ర బృందం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మాతో పాటు సెయింట్ మేరీ స్కూల్లో పదవ తరగతి వరకు చదువుకున్న మా మిత్రుడు సుద్దాల గోపాల్ మరణ వార్త వినడంతో మాకు ఎంతో బాధ కలిగించింది. కానీ అతను మరణించిన మా మనసులో మా మిత్రుడు చిరకాలం నిలిచి ఉంటాడని. అలాగే అతని ఆత్మకు శాంతి చేకూరాలని, అతని కుటుంబం నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండేలా ఆ దేవుళ్ళు ఆ కుటుంబం పై దయ చూపాలని మనసారా కోరుకుంటున్నామని 1995-96 బ్యాచ్ పదవ తరగతి మిత్ర బృందం కోరారు.

## బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి



**గోదావరిఖని మార్చి 22 (నినాదం న్యూస్):**
పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని అత్యధిక అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్గాం మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సునీల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాబోవు పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా గోమాస శ్రీనివాసును మండల బిజెపి కార్యకర్తలు స్థానికులు దగ్గరుండి భారీ మెజార్టీతో గెలిపించాలని సునీల్ రెడ్డి కోరారు. అనంతరం భారతీయ జనతా పార్టీ రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో మద్దిరాల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి లగిశెట్టి తిరుపతి, గోలివాడ గ్రామానికి చెందిన గాదం రాజశేఖర్ పార్టీలో చేరగా వారిని జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి- పోచం, బరపటి నారాయణ, ఎస్సీ సెల్ మోర్చా నాయకులు బాణాల స్వామి, తమ్మన వేణి వేణి మల్లేష్, బాలసాని సత్తయ్య గౌడ్, మాడ ప్రభాకర్ రెడ్డి, పురుషోత్తం, సుమన్, భరత్, కంచు మూర్తి దాస్, రవి చరణ్ ,మురుగేషన్ మణి శ్రీనివాస్, రాము, రఘు, గాదం రాజశేఖర్ బిజెపి కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా వ్యాపారం చేసుకోవాలి

### -మున్సిపల్ చైర్మన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి

**మంథని మార్చి 22 (నినాదం న్యూస్):**



సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా వ్యాపారం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్లి రమా సురేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంథని పట్టణంలో కూరగాయల మార్కెట్ ను ఆమె సందర్శించారు. వ్యాపారస్తులు కూరగాయలు అమ్మే నిర్వాహకులు వారి సమస్యలను మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఉదయం హోల్ సేల్ నిర్వహిస్తున్న కొంతమంది పెద్ద వ్యాపారులు తిరిగి సాయంత్రం వరకు కూరగాయలను దుకాణాలు నిర్వహించడంతో చిన్న వ్యాపారస్తులకు ఇబ్బంది కలుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాన్ వెజ్ మార్కెట్లో సైతం వీధి దీపాలను ఏర్పాటు చేయాలని దుకాణాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు చైర్మన్ దృష్టికి తీసుకురాగ అమే సానుకూలంగా స్పందించి హోల్ సేల్ నిర్వాహకులను పిలిచి మాట్లాడుతానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నాన్ వెజ్ మార్కెట్లో లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తానని తెలిపారు. మార్కెట్ రోడ్లపై సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా వ్యాపారస్తులు వారి దుకాణా లోపలనే సామాన్లు ఉంచుకొని వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాలయ్య కౌన్సిలర్లు వీకే రవి, లింగయ్య, వేముల లక్ష్మి, గుండా విజయలక్ష్మి పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతి నిధి ఇనుముల సతీష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

- పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలు చేపట్టాలి
- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటించాలి
- పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏ.ఆర్.ఓ లతో సమీక్షించిన పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,22(నినాదం న్యూస్):**
పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రిటర్నింగ్ అధికారి ముజామిల్ ఖాన్ స్పష్టం చేశారు. పోలింగ్ శాతం పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి, జగిత్యాల, మంచిర్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు దివాకర్, బి. రాహుల్, అరుణశ్రీ లతో కలిసి లోక్ సభ ఎన్నికల నిర్వహణపై ఏ.ఆర్.ఓ లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ శాతం పెరిగేలా ఓటరు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల, రామగుండం వంటి అర్బన్ ప్రాంతాలలో ఓటరు నమోదు పెరిగేలా ప్రత్యేక కార్యక్రమలు అమలు చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి ఓటరుకు ముందస్తుగా ఓటర్ స్లిప్పులు అందేలా చూడాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రచార సభలకు విద్యా సంస్థల మైదానాలను కేటాయించవద్దని అన్నారు. ఎన్నికల సమయంలో నగదు, ఆభరణాలు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు తప్పని సరిగా పాటించాలని, సామాన్యులను అనవసరంగా ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. పార్లమెంట్ పరిధిలో విధులు నిర్వహించే ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఇతర బృందాలకు అవసర మైన శిక్షణ అందించాలన్నారు. 24 గంటల పాటు 3 షిఫ్టులలో ఎన్నికల విధులు జరగాలన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి లో పని తీరు లైవ్ కెమేరాల ద్వారా ఎప్పటికప్పుడు ఎన్నికల పరిశీలకులు గమనిస్తారని, అందుకే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు. బ్యాంకర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి అనుమానస్పద లావాదేవీల వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జరగాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను పక్కాగా ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్టార్ అధికారులు క్షేత్రస్థాయిలో అధికారులతో సమన్వయం చేసుకొని విధులు పక్కగా నిర్వహించేలా చూడాలని సూచించారు. పార్లమెంటు స్థాయి వాహన అనుమతులు రిటర్నింగ్ అధికారి కార్యాలయం అందిస్తుందన్నారు. సి-విజల్ యాప్ విస్తృతంగా వినియోగించేలా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న బెల్టు షాపులను అరికట్టాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల, చెన్నూర్, మంథని, పెద్దపల్లి, ఆర్డీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గర్భిణుల ఆరోగ్యమే శిశువులకు శ్రీరామరక్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మార్చి,22(నినాదం న్యూస్):**
గర్భిణీల ఆరోగ్యమే శిశువులకు శ్రీరామరక్ష అని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరెట్‌లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతం, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డ ఆరోగ్య%శీ% తల్లులపై ఆధారపడి ఉంటుందన్నారు గర్భిణీలు ఎప్పుడూ ఆనందంగా ఉండాలని ఉండాలన్నారు. ని, పౌష్టికాహారంలో భాగంగా పాలు, పండ్లు, పప్పు ధాన్యాలు, గుడ్డు తీసుకోవాలని అన్నారు. గర్భిణీలు డాక్టర్లు ఆశా కార్యకర్తలు సూచించే వ్యాయామాలు తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ కోరారు. బిడ్డల ఆరోగ్యానికి సాధారణ ప్రసవాలు మేలు చేస్తాయని, సిజేరియన్ ఆపరేషన్ల జోలికి వెళ్ళవద్దని కలెక్టర్ తెలిపారు. పిల్లలను మగ, ఆడ భేదం లేకుండా సమానంగా చూస్తూ పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ చేతుల మీదుగా శ్రీమంతం, చిన్నారులకు, అన్నప్రాసనం నిర్వహించారు. అనంతరం



పోషణ్ పక్వాడ పక్షం సందర్భంగా అంగన్వాడీ సిబ్బందిచే చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాల స్టాల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ పి.కృపా బాయి, సి.డి.పి.ఓ. కవిత, అంగన్వాడీ సూపర్వైజర్ లు, టీచర్ లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ద్వారా మరింత సేవ చేస్తాం

**మంథని మార్చి 22 (నినాదం న్యూస్)**
మంథని పట్టణంలోని లయన్స్ క్లబ్ ద్వారా మరింత సేవ చేస్తామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపెల్లి జిల్లా వైస్ చైర్మన్ మంథని లయన్స్ క్లబ్ వైస్ చైర్మన్ తూము రవీందర్ పటేల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు గ్రామాల నుంచి ఉచిత కంటి శుక్ల%శీ% శస్త్ర చికిత్సల కోసం శుక్రవారం లయన్స్ రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ కు పంపడము అభినందనీయం అని వారు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవలు మరింత అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు. అదేవిధంగా ఇండియన్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి విజన్ కేర్ ఛార్టర్డ్ అధ్యక్షులు,లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ పుదరి దత్తా గౌడ్,క్లబ్ మెంబర్షిప్ చైర్మన్ బుద్ధర్తి సతీష్ కుమార్ కోశాధికారి అబ్దుల్ వాసే మూల ప్రాంతాల బీద ప్రజలకు కంటి కి వెలుగు ప్రసాదించడం లో లయన్స్ క్లబ్ వారి సేవలు అసాధారణంగా పేర్కొన్నారు. వీరికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పించారు. ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహకరిస్తున్న లయన్స్ క్లబ్




ఇంటర్నేషనల్ 320%+% ఛార్టర్డ్ గవర్నర్ రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ చిదుర సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శాకీర్ పాల్గొని అభినందించారు

## ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

**గోదావరిఖని మార్చి 22 (నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ శుక్రవారం గోదావరిఖని పట్టణం కేంద్రంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా గోదావరిఖనికి వచ్చిన సీఆర్పీఎఫ్ బలగాలతో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి గాంధీ చౌక్ మీదుగా లక్ష్మి నగర్ రమేష్ నగర్, తిలక్ నగర్, పరరామ్ నగర్ నుండి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, మరియు సిఆర్పిఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి



సారించి కమీషనరేట్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీపీ తెలిపారు. జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్ట్ దగ్గర, జిల్లా పరిధిలో ఆకస్మికంగా పకడ్బందీగా నాఖబంది, వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సీపీ తెలిపారు. పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., అసిస్టెంట్ కమాండెంట్ పరమానంద్, గోదావరిఖని ఏసీపీ పాల్గొన్నారు.

### ప్రజలు స్వేచ్ఛగా

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

### మంచిర్యాల ఏసీపీ ప్రకాష్

**ఆదిలాబాద్ బ్యూరో నినాదం న్యూస్ :** రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., (ఐజీ )లి గారి ఆదేశాల మేరకు మంచిర్యాల డి సి పి శ్రీ అశోక్ కుమార్, ఐ.పి.ఎస్ పర్యవేక్షణ లో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మంచిర్యాల జోన్ పరిధిలోని సిసిసి నస్పూర్ పి ఎస్ పరిధి లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనల జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం,భరోసా, భద్రత కలిగేలా సిసిసి నస్పూర్ లో జిటి హాస్టల్ నుండి షిర్కే, రాయల్ టాకీస్ చౌరస్తా, సిసి కార్నర్ మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ ప్రకాష్ మాట్లాడుతూ...ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏసీపీ తెలిపారు. ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా



ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏసీపీ తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో మంచిర్యాల ఏ సి పి ప్రకాష్, సి ఆర్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఏ కే పాండే, మంచిర్యాల రూరల్ సి. ఐ అశోక్, నస్పూర్ ఎస్. ఐ లు రవికుమార్, జితేందర్, హాజీపూర్ ఎస్.ఐ సురేష్, మొత్తం 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్య



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 22 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈఐ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని భీముని వైష్ణవి(20)2రోజులు క్రితం పురుగుల మందు తాగి గురువారం ఆసుపత్రిలో చికిత్స పొందుతు తుదిశ్వాస విడిచింది. కాగా ఆ విధ్యార్థిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో ఆత్మహత్యకు పాల్పడింది. పాలిటెక్నిక్ కళాశాల క్లాస్ టీచర్లు నాగరాజు,మాలతి లు ఆమె ను తిడుతు,మందలించి హెచ్ ఓ డి సాంబయ్య వద్దకు తీసుకెళ్లగా హెచ్ ఓ డి సైతం ఆమెను చెప్పలేని విధంగా బూతులు తిట్టి,తల్లిదండ్రులను కూడా తిట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి,వారితో పంపించడంతోనే ఈ దారుణం జరిగిందని తోటి విద్యార్థులు ఆరోపించారు. వారి వేధింపుల కారణంగానే ఆమే ఆత్మహత్యకు పాల్పడిందని తండ్రి నరసింహులు సైతం చిట్యాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తోటి విద్యార్థి మరణ వార్త తెలుసుకున్న కళాశాల విద్యార్థులు కళాశాల ఎదుట బైటాయించి పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆమె మరణానికి కారణమైన హెచ్ఓడి సాంబయ్యను వెంటనే సస్పెండ్ చేసి కఠిన శిక్ష విధించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. తరగతి గదిలో పుట్టినరోజు సందర్భంగా కేవలం కేక్ కట్ చేసినందుకే ఆమెను నానా దూర్భాషలాడి ఆమె మరణానికి హెచ్ఓడి,ఇద్దరు ఉపాధ్యాయులు కారణమయ్యారని వారు ఆరోపించారు. అంతేకాకుండా ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులను ఆయన వేధింపులకు గురిచేస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని,ఈ విషయమై ఎవరైనా బయట ప్రస్తావిస్తే వారి పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా కళాశాల నుండి తొలగిస్తానని బెదిరింపులకు పాల్పడేవాడని అన్నారు. గతంలో కళాశాలలోకి గంజాయి లాంటి మత్తు పదార్థాలు ప్రవేశించినప్పుడు ఆయన ఏం చేశాడని వారు ప్రశ్నించారు. క్రమశిక్షణ పేరుతో విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్న ఆయనపై ఉన్నతాధికారులు కఠినచర్యలు తీసుకొని విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎసిపి రవికుమార్,సిఐ లు దేవయ్య,అఫ్జలుద్దీన్,ఎస్సైలు రమేష్,డి రమేష్ లు ఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పడానికి ప్రయత్నించారు. విద్యార్థులు ససేమిరా అంటు సుమారు నాలుగు గంటలపాటు నిరసన తెలిపారు. కళాశాలలో భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటానని ఎసిపి హామీ ఇవ్వడంతో విద్యార్థులు నిరసన విరమించారు. విద్యార్థుల ఆందోళనకు విద్యార్థి సంఘాల నాయకులు అల్లి సాగర్ యాదవ్,సబ్బని రాజేంద్రప్రసాద్,చరణ్,శ్రీకాంత్,ఆదర్శ వర్ధన్ రాజు లు మద్దతు తెలిపారు.



## అక్రమ ఇసుక రవాణాపై విజిలెన్స్ తనిఖీలు!

### భారీగా ఇసుక డంపులు స్వాధీనం!

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( నినాదం న్యూస్)
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో శుక్రవారం రోజున విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెబ్బేన మండలంలోని వివిధ ప్రాంతాలలో అక్రమంగా నిలువ చేసి, రవాణాకు సిద్ధంగా ఉన్నటువంటి 300 ట్రాక్టర్ల ఇసుక డంపుల ను స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి సీజ్ చేశారు. గత కొంతకాలంగా పెద్ద ఎత్తున మండలంలో భారీ స్థాయిలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు పలు పత్రికలలో రావడం జరిగింది. నినాదం దిన పత్రికలో సైతం అక్రమ ఇసుక రవాణా గురించి కథనం రావడం జరిగింది. అక్రమ ఇసుక రవాణా భారీ స్థాయిలో జరుగుతుండడంతో ఉన్నతాధికారు లకు పలు ఫిర్యాదులు వెళ్లడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణా పై దృష్టి సారించిన విజిలెన్స్ అండ్ సెల్ఫోర్స్మెంట్ అధికారులు గురువారం మండలంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు లారీలను ఒక జెసిబిని పట్టుకున్నారు. జిల్లాలో ఇసుక రవాణాపై స్థానిక అధికారులు స్పందించకపోవడంతో, పలు వురు విజిలెన్స్అండ్ ఫోర్స్ మెంట్ అధికారులను ఆశ్రయించారు. కోట్ల రూపాయల అక్రమ ఇసుక వ్యాపారం జరుగుతున్న స్థానిక అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో, తప్పనిసరి పరిస్థితులలో రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## దేవాలయాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా

### కోలన్ హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 22 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత రెడ్డి తెలిపారు. జీడిమెట్ల 132 డివిజన్ రాఘ వేంద్రకాలనీలో శ్రీ పంచలోహ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలకు కైలాష్ హిల్స్ వాసులు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు గంగుల అంజలి యాదవ్ తో కలిసి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ అభివృద్ధికి కావలసిన విరాళాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి స్టార్ డమ్..బెస్టు సెలక్షన్ ఫ్రీడమ్

- రైస్ బ్రాన్ ఆయిల్ ప్రయోజనాలు అద్వితీయం
- 'కొలెస్ట్రాల్ సఫాయిూ కా స్పెషలిస్ట్' పేరుతో వినూత్న ప్రచారం
- మార్కెటింగ్ వైస్ విపి పి చంద్రశేఖర్ రెడ్డి

Freedom Rice Bran Oil

**హైదరాబాద్ మార్చి 22 ( నినాదం న్యూస్) :** 'రైస్ బ్రాన్ ఆయిల్ ఆరోగ్యంపై అవగాహన కలిగిన వినియోగదారులకు విశ్వసనీయమైన ఎంపికని జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్‌లో సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్ర శేఖరరెడ్డి అన్నారు. ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ 10000,పిపిఎమ్ కంటే ఎక్కువ ఒరైజనాల్‌తో , చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం ద్వారా గుండె ఆరోగ్యానికి చురుగ్గా మద్దతునిస్తుందని తెలిపారు. ప్రముఖ ఆయిల్ సంస్థ ఫ్రీడమ్ 'కొలెస్ట్రాల్ సఫాయ్ కా స్పెషలిస్ట్ ' పేరుతో పెద్ద ఎత్తున ప్రచారా నికి శ్రీకారం చుట్టిందని చంద్రశేఖర్ తెలిపారు. చెడు కొలెస్ట్రాల్‌ను శుభ్రం చేయడంలో సహాయపడే రైస్ బ్రాన్ ఆయిల్‌తో రోజువారీ ఆహారాన్ని వంటకానికి గల ప్రాముఖ్యతను వినియోగదారులకు అర్థం చేయించేం దుకు ఈ ప్రచారం ఉపకరిస్తుందని తెలిపారు. రైస్ బ్రాయిన్ ఆయిల్ వల్ల కలిగే ఇతర ప్రయోజనాలను విపి ఈ క్రింది విధంగా వివరించారు. లోపల నుండి కొలెస్ట్రాల్‌ను తొలగించటంలో సహాయ పడే రైస్ బ్రాన్ ఆయిల్‌ను స్వీకరించేలా వ్యక్తులకు అవగాహన కల్పించడానికి ఇది వారి కొనసాగుతున్న ప్రచార సిరీస్ 'రైస్ బ్రాన్ ఆయిల్ కరే అందర్ సే సఫాయ్' (రైస్ బ్రాన్ ఆయిల్ లోపల నుండి శు భ్రపరుస్తుంది) లో రెండవ ప్రకటన. ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్‌లో 10,000 పార్ట్స్ పర్ మిలియన్ ఒరైజనాల్‌తో పాటు సహజ యాంటీ ఆక్సిడెంట్లు అయిన టోకోఫెరోల్ మరియు టోకోట్రినాల్స్ వంటి పదార్థాలు ఉన్నందున ప్రతిరోజూ వంట కోసం ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్‌ని ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేయడం ఈ ప్రచారం లక్ష్యం. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర చడంలో సహాయపడంతో పాటు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా తగ్గించడంతోపాటు మంచి కొలెస్ట్రాల్ పెరుగుదలను చురుకుగా ప్రోత్సహిస్తాయి. వినియోగదారులకు వారి శ్రేయస్సును పెంచడానికి ఒక మార్గాన్ని అందిస్తాయి. ఈ ప్రచారం 'జమీ హుయి చిక్నయి కో సాఫ్ కర్నే కే లియే హమ్ స్పెషలిస్ట్ కో బులాతే హై' (వంటగది చిమ్నీ నుండి మొండి మరకలను శుభ్రం చేయడానికి మేము నిపుణులను పిలుస్తాము) యొక్క ప్రధాన సందేశం చుట్టూ తిరుగుతుంది, అంతర్నిర్మిత కొలెస్ట్రాల్‌ను తొలగించడంపై ఇది కేంద్రీకృతమై ఉంది. ఈ కొలెస్ట్రాల్ నిశ్శబ్దంగా మనలో పేరుకుపోతుంది, ధమనులను అడ్డుకుంటుంది మరియు గుండెపోటుకు దారితీస్తుంది. కొలెస్ట్రాల్ సమతుల్యతను కాపాడుకోవడంలో నైపుణ్యం కలిగిన రైస్ బ్రాన్ ఆయిల్ తీసుకోవడం, వల్ల ప్రతిరోజూ కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా నిరోధించడం, హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుందని చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

# గృహజ్యోతిపై ఆందోళన అవసరం లేదు

### హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ సామ్యా నాయక్



**భీమదేవరపల్లి మార్చి 22(నినాదం న్యూస్):** గృహ జ్యోతి పథకంలో నమోదు కాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ సామ్యా నాయక్ అన్నారు. భీమదేవరపల్లి మండల సబ్ డివిజన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి పథకానికి అర్హత ఉండి జీరో బిల్లు రాలేదని వినియోగదారులు ఆందో ళన చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలో గృహజ్యోతి పథకం అందరికీ వర్తించేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఎలక్షన్ కోడ్ కారణంగా గృహజ్యోతి పథకం వివరాలు నమోదులో జాప్యం జరుగుతుందన్నారు. త్వరలో అర్హుల వివరాలు నమోదు చేస్తామన్నారు. మండలంలోని రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా, ఆటంకం లేకుండా అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. అనంతరం ముల్కనూర్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులకు విద్యుత్ సరఫరా పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి ఏ డి ఈ రాజు, ముల్కనూర్ ఏఈ లక్ష్మణ్ నాయక్, కొత్తకొండ ఏఈ శిరీష్, వేలేరు ఏఈ కుమారస్వామి తోపాటు 60 మంది విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి






### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కుత్బుల్లాపూర్, మార్చి 22 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అంతా సమన్వయంతో సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని గన్ రాక్ ఏరియాలోని జయలక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే అతిభారీమెజారిటీతో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని భరోసా ఇచ్చారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసుకునే దిశలో కుత్బుల్లాపూర్ నియోజవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేసేలా ముందుండి నడిపిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, రంగారెడ్డి, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంత రావు, మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి,పున్నారెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, ఏబ్లాక్ నాయకులు, బి బ్లాక్ నాయకులు మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

# శరవేగంగా దేవర చిత్రం



**టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'దేవర ఈ సినిమాలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి దేవర టీమ్ కొత్త ఫొటోను పంచుకుంది.**



## సినిమా నినాదం

# నూతన దంపతుల ఒత్తిడి సమస్యలపై చిత్రం

కొత్తగా వివాహమైన దంపతులు ఎదుర్కొంటున్న సంతానోత్పత్తి, మానసిక ఒత్తిడి సమస్యలకు పరిష్కార మార్గం చూపే చిత్రంగా 'వెప్పం కులిర్ మళై' తెరకెక్కింది. 'కుట్రం కడిదల్' చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టరుగా జాతీయ అవార్డును అందుకున్న పాస్కల్ వేదముత్తు ఈ చిత్రం ద్వారా దర్శకు డిగా మారారు. నిర్మాత ధీరవ్ ఇందులో హీరోగా నటించడమే కాకుండా, నిర్మాతగా వ్యవహరిం చారు. ఇస్మత్ బాను హీరోయిన్. సీనియర్ నటుడు ఎం.ఎస్. భాస్కర్ముఖ్య పాత్రను పోషించారు. ఈ సినిమా వివరాలను దర్శకుడు వెల్లడించారు. పాస్కల్ వేదముత్తుమాట్లాడుతూ... బాహ్య, సామాజిక అంశాలు మానసిక, శారీరక అస్థిరతకు దారి తీస్తాయనే అంశాన్ని ప్రధానంగా ఇందులో చూపిం చాం. ఈ మూవీ సింహభాగం మానవ సంబంధాలు, భావోద్వేగాలను అన్వేషించేలా సాగుతుంది. 'అసురన్' చిత్రంలో ఇస్మత్ బాను ఒక పాటలో కనిపించినప్పటికీ ఆమె నటన ద్వారా ప్రేక్షకుల్లో గుర్తింపు పొందారు. సీనియర్ నటుడు ఎంఎస్ భాస్కర్ పాత్ర చాలా బాగా వచ్చింది. అత్తగారి పాత్రను నటి రమ పోషించారు. అతి త్వరలో చిత్రాన్ని ప్రేక్షకులముందుకు తీసుకురానున్నామని తెలిపారు.



# ఒక్కరోజు మీ ఆయన్ను పంపరూ...

### నెటిజన్ పోస్ట్‌కు కుదరదన్న జ్యోతిక

18 ఏళ్ల క్రితం విడుదలైన 'నువ్వు నేను ప్రేమ'లో జంటగా నటించి ప్రేక్షకులను అలరించారు సూర్య, జ్యోతిక. ఫీల్‌గుడ్ ప్రేమకథా చిత్రంగా తెరకెక్కిన ఈ చిత్రంలో వారు భార్యాభర్తలుగా కనిపించారు. ఇందులోని ఓ సన్నివేశంలో జ్యోతిక తన భర్తను.. ఒక్కరోజుపాటు ఆయన మాజీ ప్రియురాలు వద్దకు పంపిస్తుంది. ఈ సన్నివేశాన్ని గుర్తు చేస్తూ తాజాగా ఓ యువతి జ్యోతికకు పోస్ట్ పెట్టింది. 'సైతాన్' సక్సెస్ ఎంజాయ్ చేస్తున్నారు నటి జ్యోతిక. చిత్రబృందాన్ని మెచ్చుకుంటూ గురువారం ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. మేడమ్.. 'నువ్వు నేను ప్రేమ'లో మాదిరిగా సూర్యను ఒక్కరోజు నాకు అప్పుగా ఇస్తారా? ఎందుకంటే 15 ఏళ్ల నుంచి ఆయనకు నేను వీరాభిమానిని అని కామెంట్ పెట్టింది. అది కుదరదు అంటూ జ్యోతిక రిప్లై ఇచ్చారు. ఆమె నుంచి రిప్లై వచ్చేసరికి ఆ యువతి సంబరపడింది. ఓ మై గాడ్.. ఆయన ఎప్పటికీ మీవారే అని పేర్కొంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741